




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 65 | వెల : 4 | సోమవారం 17 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


## స్థానిక పోరులో మారనున్న రిజర్వేషన

/హైదరాబాద్,ఫిబ్రవరి 16: స్థానిక సంస్థల రిజర్వేషన్లు మారనుండటంతో ఆశావహుల్లో సమీకరణాలు మారనున్నాయి. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లకు గత ప్రభుత్వం రెండు దఫాలకు వర్తించేలా పంచాయతీరాజ్ చట్టం (2018) తీసుకొచ్చినా డిసెంబరులో నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు-2024కు ఆమోదం లభించడంతో ఒకే దఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉంది. అయితే డెడికేటెడ్ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, త్వరలోనే ఎన్నికలకు షెడ్యూల్ వెలువడుతుందని ఆశావహులు భావించారు. కానీ వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యర్థనలకు పరిగణలోకి తీసుకుని రెండో విడత కులగణన సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఎన్నికలు కొంత కాలం పాటు వాయిదా పడ్డాయి.




## కులగణనపై ప్రజల్లో అవగాహన కల్పించిన బిసి కమిషన్

/హైదరాబాద్,ఫిబ్రవరి 16:గతంలో కులగణనలో పాల్గొనని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిన దరిమిలా బిసి కమిషన్ పలు ప్రాంతాల్లో కులగణనలో పాల్గొనేలా ప్రోత్సమించేందుకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. కులగణనలో పాల్గొనని వారికోసం ఆదివారం ప్రారంభమైన కులగణన ఈ నెల 28 వరకు కొనసాగనుంది. దీంతో తొలిరోజు బిసి కమిషన్ జంట నగరాల్లో వివిధ బస్తీల్లో పర్యటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు పాత బస్తీ లోని చాంద్రాయణగుట్ట కుమ్మరిబస్తీలో ఇంటింటికీ వెళ్ళి కులగణన జరిగిందా? లేదా అనే సమాచారాన్ని సేకరించారు.ఇంతవరకు కులగణనలో పాల్గొనని వారు ఏ విధంగా నమోదు చేసుకోవాలో వివరించి చెప్పారు. సుమారు రెండు వందల కుటుంబాల వద్దకు వెళ్లి సమాచారం సేకరించగా అందులో 72 కుటుంబాల వారు తమ కులగణన వివరాలు సేకరించ లేదని చెప్పారు.

## భారత్‌కు అమెరికా భారీ షాక్

/వాషింగ్టన్,ఫిబ్రవరి 16: అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లా దేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో వోటరు శాతం పెంపుద లకు ఇప్పటి వరకు అందజేస్తున్న 21 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యం లోని 'ప్రభుత్వ సామర్థ విభాగం' (డిఓజిఇ డోజ్) తాజాగా ఈ ప్రకటన చేసింది. ట్రంప్ క్రితం నెల డోజ్‌కు సారథిగా మస్క్‌ను ఎంపిక చేశారు. పాలన మెరుగుదల, వృథా ఖర్చుల కట్టడి బాధ్యత చేపట్టిన డోజ్ శనివారం 'ఎక్స్' పోస్ట్‌లో ఈ కోతలు ప్రకటించింది. అదే విధం గా బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్షంతో అమెరికా కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా డోజ్ నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే డోజ్ ఈ నిర్ణయం తీసుకున్నది. భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయస్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో అమెరికా ఇప్పటి వరకు ఈ గ్రాంట్



అందజేస్తోంది. డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. స్పేస్ ఎక్స్ సిఇఒ మస్క్ కూడా ఇటీవల తన ముగ్గురు పిల్లలతో సహా తన కుటుంబంతో కలిసి మోడీతో భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ, ఇంధన శక్తి రంగాల్లో అవకాశాలపై ఉభయులూ చర్చించుకున్నారు.



## భానుడి ప్రతాపం

/హైదరాబాద్,ఫిబ్రవరి 16: ప్రచండ భానుడి ప్రతాపానికి రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరిగిపోతు న్నాయి. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 37 డిగ్రీలకు చేరుకుంది. మరికొన్ని చోట్ల 35 డిగ్రీలకు పైగానే నమోదవుతుంది. అయితే ఇంకా ప్రజలను హడలెత్తించే బులిటెన్‌ను వాతావరణ శాఖ ప్రకటిం చింది. వచ్చే వారం నుంచి చాలా ప్రాంతాల్లో 38 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని పేర్కొంది. దీంతో ఫిబ్రవరిలోనే మే నెలలో వచ్చే ఎండలను ప్రజలు తట్టుకోవాల్సిన పరిస్థితిఏర్ప డింది. పగటి ఉష్ణోగ్రతలు క్రమేణా తారాస్థాయికి చేరుకుంటుంటే రాత్రి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతూ ప్రజలను ఉక్కపోతకు గురిచేస్తున్నాయి. ఆదివారం వాతావరణ శాఖ నమోదు చేసిన ఉష్ణోగ్రతల వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాచల ంలో 37 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 37 డిగ్రీలు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైతే, ఆదిలాబాద్‌లో 36.3 డిగ్రీలు, నిజామాబాద్‌లో 36.1, రామగు ండంలో 36 డిగ్రీలు నమోదైంది. హన్మకొండలో 35 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35.4, ఖమ్మంలో 35.4, హయాత్‌నగర్, రాజేంద్రనగర్‌లో 34, మెద క్ 33.8, నల్గొండ 33.5, పటాన్‌చెరులో 32.7 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ నెల 22 వరకు 38 డిగ్రీలకు చేరే అవకాశం... వాతావరణ శాఖ అందించిన వివరాల ప్రకారం ఈ నెల 22 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 38 డిగ్రీలకు చేరుకుంటుందని తెలిపింది. హైద రాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీలకు, రామగు ండంలో 36 నుంచి 38 డిగ్రీలకు, ఆదిలాబాద్‌లో 36 నుంచి 37 మధ్య, నిజామాబాద్‌లో 36 నుంచి 38 మధ్య, ఖమ్మంలో 37, హన్మకొండలో 32 నుంచి 34 వరకు, మెదక్‌లో 34 నుంచి 37 వరకు ఉష్ణోగ్రతలు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.




### ఆరు దశాబ్దాల తన అనుభవాన్ని నిక్షిప్తం చేయడం

## పెద్ద టాస్క్

● పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

/హైదరాబాద్,ఫిబ్రవరి 16:ఆరు దశాబ్దాల తన అనుభవాన్ని నిక్షిప్తం చేయడం పెద్ద టాస్క్ అన్నారు. ఏదైనా కొనవచ్చు కానీ ఎక్స్పీరియన్స్ ను కొనలేం అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని భావిస్తున్నా నని పేర్కొన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు ఆయన ప్రత్యక్ష సాక్షి వివరించారు. ఈసందర్భంగా ముగ్గురు వ్యక్తులను మనం గుర్తు చేసుకోవాలి శంకరన్, శేషన్, మన్మోహన్ సింగ్ ,నిబద్ధతతో పనిచేసిన గొప్ప అధికారి శంకరన్ ,పారదర్శక ఎన్నికల నిర్వహణకు ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి శేషన్ .దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని కొని యాడారు. వారి అనుభవాల నుంచి సివిల్ సర్వెంట్స్ ఎంతో నేర్చుకోవాల్సి ఉంది సూచించారు. గతంలో అధికారులు రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే అందులోని లోతుపాతులు, లాభ నష్టాలను వివరించేవారు తెలిపారు. కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయింది. రాజకీయ నిర్ణయాలపై నాయకు లకు అధికారులు విశ్లేషణ చేసి చెప్పాలి కానీ చెప్పలేక పోతున్నారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిప్రా యం వ్యక్తం చేశారు. గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారు రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులను ఎక్కువ గుర్తుంచుకునేవారు. కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదు మండిపడ్డారు

## పేదల బతుకులు ప్రభుత్వానికి పట్టవా....!?



/హైదరాబాద్,ఫిబ్రవరి 16:పేద ప్రజల నిత్యవ సర సరుకుల తయారీదారులు రోజురోజు కు అడ్డగోలుగా రేట్లు పెంచడంతో సామాన్యుల నడ్డి విరుగుతుంది. అటు కొనలేక ఇటు తినలేక ఖాళీ కడుపులతో జీవనం కొనసాగించే స్థితికి మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై నియంత్రణ లేకపోవ డంతో సామాన్య ప్రజలపై విపరీతమైన భారం పడుతు ంది. వంట నూనె మొదలుగా ప్రతి నిత్యావసర వస్తువు ధర గంటకో రకంగా రోజు కో రేటు పెరుగుతుండడం వలన సగటు విని యోగ దారుల ఆర్థికఅవస్థలు తీవ్రతరమవుతు న్నాయని సాక్షాత్తు పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. గత నాలుగు నెలల నుండి నూనెతో బాటుగా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు తీవ్రంగా పెరిగా యన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపాయి మారకం విలువ తగ్గిపోవడం వలన ద్రవ్యోల్బణ ంతో రేట్లు మరింత పెరుగు తున్నాయన్నారు. దిగుమతి సుంకం అధికం కావడం వలన సామా న్యులకు ధరలు అందుబాటు లోకి రావడం లేద న్నారు. చమురు పెట్రో ల్ డీజిల్ వంట గ్యాస్ వాటిపై జి ఎస్‌టి తగ్గించక పోవడం విద్యుత్ భారాలు రోడ్డు రవాణా రైల్వే ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఎక్కువవ్వడం వలన నిత్యావసరాల రోజువారీ ఆహార వస్తువుల ధరలు ప్రతి నెల పెరుగుతూనే ఉన్నాయన్నారు. పెరిగిన ధరలతో ఆహార వస్తు వుల రేట్లు పెంచుతుండడం వలన విక్రయం తగ్గి పోతున్న కారణంగా కల్తీ సరుకులు వినియోగిస్తున్న దుస్థితి ఎక్కువయ్యిందన్నారు.



### లండన్‌లో వృక్షార్చనతో కెసిఆర్‌కు

## జన్మదిన శుభాకాంక్షలు

/హైదరాబాద్,ఫిబ్రవరి 16:తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం శుభసందర్భాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ జనరల్ సెక్రటరీ, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేపట్టిన వృక్షార్చనలో ఎఫ్డీసి మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం కుటుంబసమేతంగా ఆదివారం పాల్గొని లండన్‌లో మొక్కలు నాటారు. కెసిఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భగవంతుని ఆశీస్సులతో వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్టు అనిల్ కూర్మాచలం తెలిపారు. అందరూ వృక్షార్చనలో పాల్గొని 'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి' విజయవంతం చేయాలని కోరారు. పచ్చదనం కోసం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ చేసున్న కృషి చాలా గొప్పదని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని అనిల్ పిలుపునిచ్చారు. రాబోయే తరాలు సంతోష్‌ని ఖచ్చితంగా గుర్తుపెట్టుకుంటాయని, 'గ్రీన్ ఇండియా ఛాలెంజ్' ఒక చారిత్రాత్మక కార్యక్రమంగా చరిత్రలో నిలిచిపోతుందని అనిల్ కూర్మాచలం పేర్కొన్నారు.



## రాహుల్ గాంధీ ముస్లిం

● కాంగ్రెస్ నేతలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్

/హైదరాబాద్,ఫిబ్రవరి 16:రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా" ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బండి సంజయ్ దాదా పు రెండు గంటలకుపైగా అక్కడే గడిపారు. ప్రతి స్టాల్ ను సందర్శిస్తూ స్వదేశీ ఉత్పత్తులను తిలకించారు. స్వదేశీ జాగరణ మంచ్ చేస్తున్న క్రుషిని అభినందించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...ఇయాళ కాంగ్రెస్ నేతల మాట్లాడిన మాటలు టీవీల్లో చూసిన. తండ్రి కులమే కొడుకుకు వర్తిస్తుందని, రాజీవ్ గాంధీ హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్ గాంధీ కూడా హిందువేనని ఇయాళ కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరం. అసలు రాజీవ్ గాంధీ హిందువు ఎట్లా అవుతాడు. రాజీవ్ గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్ ఖాన్ పార్శీ మతస్థుడు. పర్సియాలోని ముస్లిం సంతతికి చెందిన వాళ్ల పూర్వీకులు ఇండియాకు వచ్చి పార్శీలుగా మారారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణలో కొత్తగా డబుల్ రోడ్లు

**మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్లు. ఈ ప్రాంతాల్లోనే,ఇక దూసుకెళ్లిపోవచ్చు..! ప్రణాళికలు సిద్ధం చేస్తున్న రాష్ట్ర సర్కార్.కేంద్రం సహకారంతో జాతీయ రహదారుల విస్తరణకు చర్యలు.**

రంగారెడ్డి, స్పెషల్ బ్యూరో,ఫిబ్రవరి 16 (న్యూస్ 9): తెలంగాణలో కొత్త రహదారుల నిర్మాణానికి రాష్ట్ర సర్కార్ సిద్ధమైంది.మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు పలు చోట్ల సింగల్ రోడ్ల మాత్రమే అందుబాటులో ఉన్నాయి.ఈ నేపథ్యంలో ప్రజా రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.దీంతో ఆయా మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రోడ్లు నిర్మించాలని డిసైడ్ అయ్యారు.ఈ రోడ్లు అందుబాటులోకి వస్తే ఆ ప్రాంతాల రూపు రేఖలు మారిపోనున్నాయి. తెలంగాణ డబుల్ రోడ్లు. తెలంగాణలో రోడ్లు అభివృద్ధికి సర్కార్ పెద్దపీట వేస్తోన్న సంగతి తెలిసిందే. కేంద్రం సహకారంతో పలు జాతీయ రహదారుల విస్తరణకు చర్యలు తీసుకుంటుంది.తాజాగా రాష్ట్ర రహదారులపై కూడా ఫోకస్ పెట్టింది.ప్రస్తుతం రాష్ట్రంలో 4 లైన్ హైవేలు 1,151 కి.మీ., రెండు వరుసల (డబుల్ రోడ్లు) రహదారులు 12,836 కి.మీ., ఒక వరుస రహదారులు 16,013 కి.మీ. మేర అందుబాటులో ఉన్నాయి. అయితే ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్తగా రెండు వరుసల రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది...ప్రస్తుతం కొన్ని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు 898 కిలోమీటర్ల మేర సింగిల్ రోడ్లు ఉండగా.. వాటిని డబుల్ రోడ్లుగా మార్చాలని రోడ్లు,భవనాల శాఖ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ఆవిర్భావం,కొత్త జిల్లాలు ఏర్పాటు తర్వాత జిల్లా,మండల కేంద్రాలకు మధ్య దూరం చాలా వరకు తగ్గింది.ఈ నేపథ్యంలో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ రకాల పనులు,వ్యాపారాలు,విద్యార్థుల చదువుల నిమిత్తం జిల్లా కేంద్రాలకు మండల కేంద్రాలతో పాటు వాటి పరిధిలోని గ్రామాల నుంచి రాకపోకలు ఎక్కువయ్యాయి.ప్రధానంగా 10 వేల నుంచి 25 వేల వరకు జనాభా ఉన్న మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయి.అయితే చాలా మండలాల్లో సింగిల్ రోడ్లు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది.ఈ నేపథ్యంలో మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు నిర్మించాలని సర్కార్ భావిస్తోంది.వచ్చే నాలుగేళ్లలో వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రచిస్తోంది.ఈ ప్రాంతాల్లోనే ఎక్కువ.ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దేవరకొండ నియోజకవర్గంలో 21.40 కి.మీ.,ఆలేరులో 22.20 కి.మీ., భువనగిరిలో 20.90 కి.మీ. మేర నిర్మించనున్నారు.ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని నారాయణఖేడ్‌లో 35.80 కి.మీ.,దుబ్బాకలో 50.86 కి.మీ.,నర్సాపూర్‌లో 39.00 కి.మీ.నిర్మించనున్నారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని అచ్చంపేటలో 54.40 కి.మీ.,గద్వాలలో 27.30 కి.మీ.,అలంపూర్‌లో 36.80 కి.మీ.నిర్మించనున్నారు.ఈ జిల్లాలో ఎక్కువ..!ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని వికారాబాద్‌లో 38 కి.మీ.,పరిగిలో 22 కి.మీ మేర నిర్మించనున్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఎల్లారెడ్డిలో13.81 కి.మీ.,కామారెడ్డిలో



6.76 కి.మీ.మేర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 88 కి.మీ.,ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లిలో 52.73 కి.మీ.,వేములవాడలో 44.80 కి.మీ.,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో 37.75 కి.మీ.మేర డబుల్ రోడ్లు నిర్మించనున్నారు కాగా,డబుల్ రోడ్ల నిర్మాణం పూర్తయితే..ఆ ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.దీంతో మరోసారి తెలంగాణ లో భూముల ధరలకు కూడా రెక్కలు రానున్నాయి...

# ఏపీలో న్యాయవాదుల గుమస్తాలకు మరణానంతర ఆర్థిక ప్రయోజనం పెంపు



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- ఏపీలో న్యాయవాదుల గుమస్తాల (క్లర్కులు) మరణానంతరం వారి కుటుంబాలకు ఇచ్చే ఆర్థిక ప్రయోజనాన్ని రూ.3.5 లక్షల నుంచి రూ.4 లక్షలకు పెంచుతూ ఏపీ అడ్వొకేట్స్ క్లర్క్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. హైకోర్టు ప్రాంగణంలో ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నల్లారి ద్వారకానాథరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. క్లర్కుల వైద్య ప్రయోజనాలను రూ.80 వేలకు పెంచారు..

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యం: మంత్రి



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజల ఆరోగ్యం ఎంతో ముఖ్యం అని.. ప్రజల ఆరోగ్యం బాగుంటే వ్యక్తిగత ఆదాయం పెరుగుతుందని మంత్రి నారాయణ అన్నారు.రాష్ట్రంలో చెత్తను సద్వినియోగం చేసుకునేందుకు వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు పెడుతున్నాం అని.. నెల్లూరు, కాకినాడ, రాజమహేంద్రవరంలతో పాటు రాయలసీమలో రెండు ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రాన్ని చెత్తరహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలనేది తమలక్ష్యం అని చెప్పారు.

# గుంటూరు...జి జి హెచ్ లో జి బి ఎస్ సింద్రోమ్ వల్ల చికిత్స పొందుతూ మహిళా మృతి

**ప్రకాశం జిల్లా చెందిన మహిళా గా గుర్తింపు**



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- జి జి హెచ్ లో 7 గురు చికిత్స పొందుతున్న వైనంరెండు రోజుల క్రితం జి జి హెచ్ చికిత్స పొందుతున్న వారిని పరామర్శ చేసిన వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి కృష్ణ బాబు మృతి చెందిన మహిళా ప్రకాశం జిల్లా అలసందపల్లి గ్రామ కమలమ్మ

# గణేష్ ఆలయంలో మాఘమాసం సంకష్టహర చతుర్థి వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన షాద్నగర్ పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, అగ్గనూరు బసవేశ్వర్ అన్న ప్రసాద వితరణ దాత సుదీప్ జాదవ్ దంపతులు**

(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 16

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 20వ వార్డు వినాయక గంజ్ లోని గణేష్ దేవాలయం లో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం మాఘ మాస సంకష్ట హర చతుర్థి పూజలు చేసినారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్, అగ్గనూరు బసవేశ్వర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అగ్గనూర్ బసవేశ్వర్,అన్నదాన ప్రసాద వితరణ సుదీప్ జాదవ్ దంపతులకు,అధ్యక్షులు మలగారి సత్యనారాయణ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మొగలిగిద్ద యుగంధర్,నందకిషోర్,28 వ వార్డ్ గాంధీ నగర్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు అభిలాష్, అమరలింగేశ్వర ప్రమీ



ణ్, తడిశెట్టి ప్రకాష్, ఆగిరు కృష్ణయ్య దంపతులు, గజవాడ నర సింహులు,శ్రీధర్, పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా షాద్ నగర్ బిక్కుమల్ల శ్రీకాంత్ దంపతులు, మల్కాయ గారి వెంకట్ రెడ్డి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్,ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహోటి, మహావీర్, భరత్ ఆలయ పూజారి పండిట్ విష్ణుశర్మ, మహిళలు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మహొత్సవం

న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:- కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠమహా క్షేత్రంలో ఈ నెల 17, 18న తిరునాళ్ల మహొత్సవ వేడుకలను గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించనున్నారు. ఈ నెల 17నా.. అనగా సోమవారం తెల్లవారుజామున అంకురార్పణ, 11 గంటలకు స్వామి వారి కళ్యాణ మహొత్సవం, సాయంత్రం 6 గంటలకు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. 18న అనగా మంగళవారం.. శివపార్వతుల కళ్యాణ మహొత్సవం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. కాబట్టి మండలంలోని ప్రజలందరూ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి



తిరుణాల మహొత్సవం వేడుకల్లో పాల్గొని ... స్వామి వారి అనుగ్రహాలు పొంది.. తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని గ్రామ కమిటీ, గ్రామ ప్రజలు కోరారు.

# అంజుమన్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడు షేక్. బుడేసా, ఉపాధ్యక్షుడు షేక్. మోదిన్ సా (ఇయ్యా)**

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- కారంపూడి మండల పరిధిలో అంజుమన్ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం సాయంత్రం అబూబబర్ మసీదు నందు జరిగింది. ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులుగా తండ మస్తాన్ జానీ, షేక్ అక్బర్ జానీ భాష, నూతన అధ్యక్షుడుగా షేక్ బుడేసా (టెంట్ హౌస్), ఉపాధ్యక్షుడిగా షేక్ మోదిన్స (ఇయ్యా) ,ట్రెజరర్ షేక్ దావూద్, సెక్రటరీ షేక్ ఖాసిం సైదా, జాయింట్ సెక్రటరీ షేక్ జానీ, కమిటీ మెంబర్లుగా మహబూబ్ బాషా, తండా అబ్బాస్, షేక్ జానీ భాష (బుజ్జి), సయ్యద్ సుభాని, కాపర్తి ఖాసీం వలి, షేక్ మొహమ్మద్, షేక్ రసూల్ జానీ, తండా జానీ భాష ను ఎన్నుకోవడం జరిగింది. గతంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇప్పుడు ఇద్దరూ ఆశావాదులు పోటీపడ్డారు. వారిని మత పెద్దలు లాటరీ పద్ధతి ద్వారా ఎన్నుకోవడం జరిగింది. వారిలో అధ్యక్షుడిగా షేక్ బుడేసా, ఉపాధ్యక్షుడిగా షేక్ మోదిన్స ను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడి కాల పరిధి మొదటి 18 నెలలు షేక్ బుడేసా



అధ్యక్షుడిగా, షేక్ మోదిన్ సా ఉపాధ్యక్షులుగా, ఉంటారు. తరువాత 18 నెలలు అధ్యక్షుడిగా షేక్ మోదిన్స, ఉపాధ్యక్షుడిగా షేక్ బుడేసాను మత పెద్దలు నిర్ణయించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బుడేసా మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు. మసీదులు, ఈద్గా అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యక్షుడు షేక్ మోదిన్ సా మాట్లాడుతూ షాది ఖానా, ఖబ్రస్తాన్, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, యువకులు అందరూ పాల్గొన్నారు.

# ఈ కోడ్ల ఫోన్ కాల్స్ తో జాగ్రత్త

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మిస్డ్ కాల్ వచ్చిందని కొన్ని రకాల కోడ్లతో ఉండే నంబర్ల కు తిరిగి కాల్ చేయడంతో చిక్కుల్లో పడతారని గుర్తుంచుకోండి. అలా చేస్తే కేవలం మూడు సెకెన్లలో మీ ఫోన్ హ్యాక్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, కాంటాక్ట్స్, పాస్వర్డ్స్, వ్యక్తిగత సమా చారాన్ని సైబర్ నేరగాళ్లు తస్కరిస్తారు.ఇవి డేం జర్ గురూ...371 (5), 381 (2), 563 (2), 370 (225), 255 (2).ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ చేసి 90 లేదా 09 నం బర్లను డయల్ చేయమంటే చేయకండి.. అలా చేస్తే మీ సిమ్ ను అవతలి వ్యక్తులు యాక్టివేట్ చేసుకుని మీ నంబర్ తో నేరాలు చేసి మిమ్మల్ని ఇరికిస్తారు

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు



న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:- కారంపూడి మండల పరిధిలోని వేపకంపల్లి గ్రామంలో శనివారం కంచేటి వేణు నిశ్చితార్థ వేడుక లో పాల్గొని వదు వరులను ఆశీర్వదించిన నరసారావు పెట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంగులూరు అంజయ్య, గాడి పత్రి పూర్ణయ్య, నర్శింగ్ నాగేశ్వరావు, ఉన్నం లక్ష్మి నారాయణ , బోల్నేటి వెంకటేశ్వర్లు, బొల్నేడి మల్లీ, చిరుమామిళ్ళ బుచ్చయ్య, అశం నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుది దశకు గ్రామ, వార్డు సచివాలయాల రేషనలైజేషన్

**రేపే యూనియన్లతో ప్రభుత్వం కీలక భేటీ. ఛానెల్ పై స్పష్టత కోరనున్న ఉద్యోగ సంఘాలు**

న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల రేషనలైజేషన్ ప్రక్రియలో రానున్న అసెంబ్లీ సమావేశాల్లో సచివాలయాల శాఖకు సంబంధించిన నూటికి నూరు శాతం ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరపున ఆ శాఖ మంత్రి డోలాబాలవీరాంజనేయ స్వామి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ఉన్నతాధి కారులు, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నేతృత్వంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలతో కీలక భేటీ నిర్వహించనున్నారు. ఉద్యోగ సంఘాలతో కీలక సమావేశం కావడంతో ఆయా సంఘాల సభ్యుల నుంచి, క్షేత్రస్థాయిలో రేషనలైజేషన్ ప్రక్రియలో ఎలా ముందుకు వెళ్తే బాగుంటుంది? అనే అంశాలపై ఉద్యోగ సంఘాలు దృష్టి సారించాయి. రేషనలైజేషన్ గురించి ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శుల సేవలు, ఇంజినీరింగ్ శాఖల్లో, వెల్ఫేర్ అసిస్టెంట్ల సేవలను సాంఘిక సంక్షేమం, వెనుకబడిన, గిరిజన సంక్షేమ శాఖల్లో వినియోగించుకోవాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. అలాగే వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీల యూనియన్ కూడా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందుకు తీసుకురానున్నట్లు తెలిసింది. ఇందులో ప్రధానంగా

ఆంధ్రప్రదేశ్
గ్రామ సచివాలయాలు

హేతుబద్ధీకరణ కన్నా ముందుగానే జిల్లాల వారీ సీనియారిటీ జాబితాలను రూపొందించి ప్రమోషన్ కల్పించాలని, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లో ఇంతవరకు ప్రమోషన్ కల్పించిన విఎఓ, ఎహెచ్ఎ, విఎస్ఎ, ఎఎన్ఎమ్ లాగా తమకు కూడా సీనియర్ అసిస్టెంట్ పేస్కేలు సమానమైన హోదాలో ప్రమోషన్ ఛానెల్ కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించనున్నట్లు తెలిసింది.

# పుట్రేల గ్రామ పంచాయితీ మామిడి తోటలో కోడిపందాలపై మెరుపుదాడి



## ఎస్సై జి.రామకృష్ణ

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**

ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలంలోని పుట్రేల గ్రామ శివారు మామిడి తోటలో కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారంతో స్థానిక ఎస్సై జి.రామకృష్ణ వ్యూహాత్మికంగా వ్యవహరించి తన సిబ్బందితో కలిసి మెరుపుదాడి చేసి 11 మంది పందెపు రాయుడుళ్ళను పట్టుకొని 9(2)ప్రకారం కేసు నమోదు చేయటం జరిగిందాని వారి వద్ద నుండి 8 ద్విచక్ర వాహనాలు,రెండు కోడిపుంజులను, 6510 రూపాయలను స్వాదీనం చేసుకొని ముద్దాయిలంపై బైండోవర్ చేయటం జరిగింది,ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగిన చట్ట పరంగా ఉక్కుపాదం మోపడం జరుగుతుందనీ మండలంలో ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని ఆయన అన్నారు

# అన్నమయ్య, గుంటూరు, పల్నాడు జిల్లాల ఘటనలపై సీరియస్

**కృత్రిమ మేధ సాయంతో ఎక్కడికక్కడ నిఘా.**
**సైకో రోమియోల కట్టడికి స్పష్టమైన ఆదేశాలు.**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**

రాష్ట్రంలో మహిళల జోలికి ఎవరొచ్చినా, అబలలపై అఘాయిత్యాలకు పాల్పడినా మరణశిక్ష నుంచి తప్పించుకోలేరని డీజీపీ హరీషకుమార్ గుప్తా హెచ్చరించారు. ఇటీవల అన్నమయ్య, గుంటూరు, పల్నాడు సహా పలు జిల్లాల్లో మహిళలపై జరిగిన దాడులను రాష్ట్ర పోలీసుశాఖ సీరియస్‌గా తీసుకుంది. ఈ దాడులకు పాల్పడినవారిని అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా వీలైనంత త్వరగా మరణశిక్ష పడేలా పకడ్బంధీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, న్యాయనిపుణులతో చర్చించిన డీజీపీ మహిళలపై నేరాలకు పాల్పడేవారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు.కృత్రిమ మేధ(ఏఐ) సాయంతో ఎక్కడికక్కడ నిఘా పెంచాలని, సైకో రోమియోలపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలని క్షేత్రస్థాయి పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, జైళ్లు,



ఎన్‌జీవోలు, మహిళా సంఘాలు, సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి వ్యక్తితో సమన్వయం చేసుకుంటూ దేశంలోనే మహిళలకు అత్యంత రక్షణ ఉన్న రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతామన్నారు. హిందూపురం నుంచి ఇచ్ఛాపురం వరకు ఏ ఒక్క మహిళ భయపడాల్సిన అవసరం లేదని, ఏ చిన్న ఆపద ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదిస్తే పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆడబిడ్డల విషయంలో తమ బిడ్డలు అదుపు తప్పకుండా యువకుల తల్లిదండ్రులు కూడా జాగ్రత్త పడాలని, వారి వల్ల కాకపోతే పోలీసులతో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు కూడా సంకోచించవద్దని వీలైనంతవీలైనంత త్వరగా మరణశిక్ష పడేల సూచించారు. మైనర్లు, వృద్ధులపై యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులకు పాల్పడేవారి వయసు 20 నుంచి 75 సంవత్సరాల వరకు ఉంటోందని, వీరి వల్ల బాధిత కుటుంబాలతోపాటు సమాజంలోనూ శాంతి, సామరస్యాలకు విఘాతం కలుగుతోందని, ప్రజల్లో భయం, అభద్రతా వాతావరణం నెలకొంటోందని చెప్పారు.ఇలాంటి ఘోరమైన నేరాలను సీరియస్‌గా తీసుకోవడంతోపాటు నిందితులపై కఠిన చర్యలు తీసుకోడానికి రాష్ట్ర పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. కేసుల్లో చట్ట ప్రకారం జీవితకాలం జైలు, మరణశిక్ష కూడా పడేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# దామరచర్ల మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు




**ప్రత్యేక ఆహ్వానితులుగా సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డిని ఆహ్వానించనున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు.**

**దామరచర్ల 16 ఫిబ్రవరి,( న్యూస్ - 9 )**

తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17 న,ఉదయం 11 గంటలకు దామరచర్ల మండల కేంద్రంలో భారీ కేకును కటింగ్ కార్యక్రమం కలదని ఈ జన్మదినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యుత్ శాఖ మంత్రివర్యులు ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి హాజరవుతున్నారని కావున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కాగలరని పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణాన్ని అశ్రద్ధ చేసి ప్రజల ప్రాణాలు బలితీసుకుంది : పుల్లారావు

**కూటమిప్రభుత్వం రూ.1180కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణ, మరమ్మతుపనులు చేపట్టింది.**
**త్వరలోనే పీపీపీ మోడల్ లో ప్రధాన రహదారులను అభివృద్ధి చేయనుంది : పుల్లారావు.**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**

చిలకలూరిపేట నియోజకవర్గంలో ఎక్కడా రోడ్లపై గుంతలు ఉండటానికి వీల్లేదని, ప్రధాన రహదారులకు ధీటుగా వాటిని అనుసంధానించే అన్ని గ్రామాల, మండల కేంద్రాల రోడ్లు ఉండాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన నాదెండ్ల మండలంలోని కనపర్రు-సాతులూరు ఆర్%బీ రోడ్డు మరమ్మతు పనులు పరిశీలించారు. గత ప్రభుత్వం ప్రధాన రహదారులు సహా, అన్నిరకాల రోడ్లపై కనీసం గుంతలు కూడా పూడ్చకుండా గాలికి వదిలేసిందని, గోతులమయమైన రోడ్లపై ప్రయాణించి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని పుల్లారావు తెలిపారు. కూటమిప్రభుత్వం వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, సంక్రాంతి నాటికే రాష్ట్ర వ్యాప్తంగా చాలా చోట్ల రోడ్లసమస్యను పరిష్కరించిందన్నారు. ఫిబ్రవరి నాటికి రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా సౌక ర్యవంతమైన ప్రయాణానికి వీలుగా ఉండేలా ప్రభుత్వం వేగంగా పనులు చేయిస్తోందని పుల్లారావు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా రూ.1,180 కోట్లతో గుంతల రహిత రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనులు చేపట్టిందన్న మాజీమంత్రి, పలు ప్రధాన రహదారులను పీపీపీ మోడల్ లో అభివృద్ధి చేయనుందని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే రోడ్ల నిర్మాణం, మరమ్మతుల పనులు 80శాతం వరకు పూర్తయ్యాయని, మిగిలిన పనులన్నీ కూడా త్వరగా పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేనా ఇంచార్జి తోట రాజా రమేష్, టిడిపి నాయకులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయి బాబు తదితరులున్నారు.

# ఆధార్ లేదని వైద్యం చేయని డాక్టర్లు నడిరోడ్డుపై తల్లితో చిన్నారి అగచాట్లు



**హైదరాబాద్:** అసలు వారు ఎక్కడి నుంచి హైదరాబాద్ వచ్చారు? ఇంతటి దీనస్థితికి గల కారణాలు ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేస్తే..ఐతుకు దెరువుకోసం సిటీకి వస్తే..మహబూబ్‌నగర్ జిల్లా మారేడుపల్లికి చెందిన ప్రమీళ భర్త సురేశ్ ఆరు నెలల కిందట అనారోగ్యంతో చనిపోయాడు. భర్త మృతి చెందిన నెల రోజులకు ఆమె కుమారుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దిక్కుతోచని ఆ తల్లి ఆరేళ్ల కుమార్తెను వెంటబెట్టుకుని హైదరాబాద్కు వలస వచ్చేసింది. దొరికితే చిన్నపాటి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించడం. లేదంటే భిక్షాటనతో ప్రాణాలను నిలుపుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది.కానీ, విధి మాత్రం ఆమెను పరీక్షిస్తూనే ఉంది. సరైన తిండి, కంటి నిండా నిద్ర లేకపోవడంతో ఆరోగ్యం దెబ్బతింది. దీంతో కదలలేని స్థితికి చేరింది.తల్లికోసం చిన్నారి తాను..ఎక్కడైనా చూపించి చుకుందా మంటేదబ్బులు ఖర్చు అవుతాయి.. అదే ప్రభుత్వ ఆస్పత్రి అయితే ఉచితంగా వైద్యం చేయకోవచ్చనే భావనతో హైదరాబాద్లోనే ఉస్మానియా ఆస్పత్రికి వెళ్లారు.అక్కడున్న వైద్య సిబ్బంది కేవలం ఆధార్ కార్డు లేదన్న కారణంతో వారిని చేర్చుకోలేదు. ఇక ఎక్కడికి వెళ్లాలో తెలియక, తన వాళ్లు అనే వారు లేక, పది రోజులుగా ఉస్మానియా ఆసుపత్రి బయటే ఆ మహిళ కటికనేలపై ఇలా దీనావస్థలో పడి ఉంది.ఆమెకు చిన్నపాటి కూలి పనులు ఆ చిన్నారినే సపర్యలు చేస్తోంది. చిన్నారి దీన స్థితి చూసి..ఆసుపత్రి వద్ద దాతలు అందించే నాలుగు ముద్దలు పెట్టి తల్లి ప్రాణాలను నిలిపేందుకు ఆ చిన్నారి అల్లాడుతోంది. అమ్మ లేవో తెలియక, బిక్కుబిక్కుమంటూ ఆస్పత్రికి వచ్చిపోయే వారిని చేయిచాచి సాయం కోసం అర్థిస్తోంది. ఆ చిన్నారి దీన స్థితిని చూసి చలించిన ఓ వ్యక్తి తనను తీసుకెళ్లి స్నానం చేయించి, ఉతికిన గౌను తొడిగి మళ్లీ తల్లి దగ్గరే వదిలేశారని స్థానికులు తెలిపారు.

# డిజిటల్ యువతను వేధిస్తున్న ప్రధాన సమస్యలు

భరతమాత ముద్దు బిడ్డ ఆధ్యాత్మిక సాధువు, యువతకు మార్గదర్శి, తత్వవేత్త, అపరజ్ఞాని, పాశ్చాత్య ప్రపంచం ముందు భారతీయ హృదయాన్ని ఆసాంతం ఆవిష్కరించిన ప్రఖ్యాత ప్రవచన వేత్త, రచయిత స్వామి వివేకానంద వారి జీవితం నుంచి ప్రేరణలను పొందుతూ దేశాభివృద్ధి దిశగా మరో అడుగు ముందుకు వేయడానికి పునరంకితం కావడమే నేటి భారత యువత ప్రధాన కర్తవ్యం అని గుర్తించాలి.

**వికసిత్ భారత్-2047 లక్ష్య సాధనకు ప్రతిబంధకాలు:**

ప్రపంచానికే యువ కేంద్రంగా నిలిచి భాసిల్లుతున్న భారతేకే సొంతమైన అపార యువశక్తి రెక్కలు విప్పుకొని ఆకాశమే హద్దుగా ముందుకు సాగితే 2047 వందేళ్ల స్వతంత్ర దినోత్సవ వేడుక నాటికి 'వికసిత్ భారత్-2047'గా ఎదిగి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి సగర్వంగా చేరుతుందని ఆశ పడుతున్న వేళ నేటి డిజిటల్ యువభారతాన్ని కొన్ని సమస్యలు వెంటాడుతున్నాయి. భారత్‌లో 35 ఏండ్ల లోపు వయస్సు కలిగిన జనాభా 65 శాతం (దాదాపు 80 కోట్లు) ఉండడం ఒక విశేషంగా చెప్పవచ్చు. ఏ దేశమైనా ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, సామాజిక రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధించడానికి ఆ దేశ యువత చొరవ అనివార్యం. యువత ఆలోచనలు, శక్తియుక్తులతో పాటు సృజన, విలక్షణ భావనలు పురుడు పోసుకోవడానికి యువత ప్రధాన పాత్రను నిర్వహించాలి. నేటి అత్యాధునిక భారత యువతకు అల్లంతో దూరాన అనేక అవకాశాలు కనిపిస్తున్నప్పటికీ వారిని ముందుకు సాగనివ్వకుండా కొన్ని ప్రధాన సమస్యలు వెనక్కి లాగుతున్నాయని నిపుణులు గుర్తించారు.

**యువతను వెంటాడుతున్న నిరుద్యోగ భూతం:**

యువభారతాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత ప్రధాన సమస్య నిరుద్యోగం అని మనకు తెలుసు. భారతదేశ జనాభాలో 15 - 34 ఏండ్ల లోపు వయస్సు కలిగిన యువత 36% ఉన్నారని, ఇది దేశానికి ఒక అమూల్య వనరు అని గుర్తించబడింది. నేడు ఐఐటీ ముంబాయిలో చదివిన 36 శాతం యువతకు అర్హతకు తగిన ఉద్యోగాలు రాలేదని, ఉద్యోగాలకు ఎంపికైన కొందరు యువతకు రూ 10 లక్షల వార్షిక వేతనం మాత్రమే లభించిందనే విషయం తెలిస్తే మన దేశంలో ఎంత వరకు నిరుద్యోగ సమస్య ఉందో అర్థం అవుతున్నది. భారత్‌లో ఉన్న శ్రామిక శక్తిలో 80 శాతం వరకు యువత మాత్రమే నిరుద్యోగులుగా లేదా అర్హతకు తగిన ఉద్యోగం దొరక్క సమస్యలకు ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. గత రెండు దశాబ్దాల్లో భారత్‌లో యువత నిరుద్యోగ రేటు 5.7 శాతం నుంచి 17.5 శాతానికి పెరిగినట్లు గమనించారు. దేశ యువతలో 90 శాతం వరకు అసంఘటిత రంగాల్లోనే మగ్గుతున్నారని వివరించబడుతున్నది. అధిక శాతం శ్రామిక శక్తి వ్యవసాయ/వ్యవసాయ అనుబంధ రంగాల్లో పని చేస్తున్నారని తెలుస్తున్నది.

**విద్య ప్రమాణాల లోటు, నైపుణ్యాల కొరత:**

కాలానుగుణంగా మన విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేయడం మరిచి పోయాం. మూస పద్ధతిలో పాత పాఠాలే బోధిస్తున్నాం. ప్రయోగశాల సమయం సన్నగిల్లుతున్న అవుతున్నది. పరిశోధన స్ఫూర్తిని నింపలేదు పోతున్నాం. విద్యకు తగిన నైపుణ్యాలను అందించలేక పోతున్నాం. నేడు అంత ర్జాతీయ విద్య ప్రమాణాలు కలిగిన యువతకు ఆకర్షణీయమైన ఉద్యోగాలు ఆహ్వానిస్తున్నాయి. పరిశ్రమల అవసరాలకు విశ్వవిద్యాలయాల బోధనలకు పొంతన కుదరడం లేదు. డిగ్రీలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి. విద్యకు నైపుణ్యం తోడు అవడం లేదు. నైపుణ్య విద్య కలిగిన యువతకు గిరాకీ పెరుగుతోంది. పరిశ్రమల్లో ఉద్యోగాలు ఉన్నాయి. మార్కెట్లో నైపుణ్య యువత కనిపించడం లేదు. మన "యువభారతాన్ని" "నైపుణ్య భారతం"గా తయారు చేయగల నూతన విద్యా విధానం కావాలి. విద్యకు నైపుణ్యం తోడవ్వాలి. విద్య, నైపుణ్యం అనబడే రెక్కలు తొడిగిన యువతకు ప్రపంచమే ఆహ్వానం పలుకుతోంది. నేటి డిజిటల్ ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో యువత నిలబడడానికి మన విద్యా వ్యవస్థను సత్వరమే శస్త్రచికిత్స చేసి ప్రమాణాలతో కూడిన విద్య, విద్యార్హతలకు తగిన నైపుణ్యాల ఔషధాలను అందించాలి.

**మోయలేనంతగా ద్రవ్యోల్బణ భారం:**

గోరు చుట్టుపై రోకలి పోటు వలె నిరుద్యోగ సమస్య పెరుగుతున్న వేళ నిత్యావసరాల ధరలు పెరగడంతో బడుగుల బతుకులు భారం కావడం, యువతలో నిరాశ సెగలు ఎగిసి పడడం చూస్తున్నాం. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరగడంతో పాటుగా వస్తువులు, వస్తు సేవల డిమాండ్ తగ్గడం వల్ల వ్యాపారాలు, ఉద్యోగ ఉపాధులు తగ్గుతున్నాయని తెలుసుకోవాలి. ధరలు పెరగడంతో యువతలో పునర్నిర్మాణోత్సాహం ఆదాయం తగ్గడం చూస్తున్నాం. ఆహారం నుంచి ఇంధనం వరకు, పండ్ల నుంచి దినసరి సరుకుల వరకు, గుండు సూది నుంచి పిండి గిరిని వరకు అన్ని ధరలు పెరగడంతో నిరుద్యోగ యువత నిస్సైరాశ్యపోతూ, అశాంతికి లోనవుతున్నారు.

**యువతలో పెరిగిన మాదక ద్రవ్యాల దుర్వినియోగం:**

దేశవ్యాప్తంగా 1.58 కోట్ల 10 - 17 ఏండ్ల పిల్లలు మాదక ద్రవ్యాల దురలవాటు కోరల్లో చిక్కారని ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. దాదాపు 16 కోట్ల యువత ఆల్కహాల్ సేవనానికి అలవాటు పడ్డారని, 5.7 కోట్ల మంది ఆల్కహాల్ సేవనంతో తీవ్ర అనారోగ్యాలపాలు అవుతూ చావుకు దగ్గరయ్యారని తెలుస్తున్నది. మాదక ద్రవ్యాల దురలవాటు చికిత్స పొందిన వారిలో 63.6 శాతం మందికి 15 ఏండ్ల లోపే ఈ దురలవాటు బారిన పడ్డారు. ఆల్కహాల్, కన్నాబిస్, ఓపియం దురలవాటు ఉన్న వారిలో 18 ఏండ్ల లోపు వారే అధికంగా ఉండడం బాధాకరం.

**సామాజిక మాధ్యమాల తెరల దురలవాటు:**

నేటి డిజిటల్ పిల్లలు, యువత నుండి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజలు స్మార్ట్‌ఫోన్/ఐప్యాడ్/ల్యాప్‌టాప్/టీవీ తెరలకు అతుక్కుపోతూ మరో అనారోగ్య విపత్తుకు 'స్క్రీన్ అడిక్షన్'కు ఆజ్యం పోస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నీలి తెరలపై దృష్టిని కేంద్రీకరించి రోజుకు 10 గంటల వరకు కూర్చుంటున్న యువత మన ముందే కనిపిస్తున్నారు. వాట్స్యాప్, ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి సామాజిక మాధ్యమాల్లో దూరకుండా గంటైనా గడవని దుస్థితిలో యువత ఉండడం విచారకరం. ఈ దురలవాటుతో పలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో పాటు ఏకాగ్రత లోపించడం, ఒంటరితనపు భావనలు, మానసిక స్థిరత్వం తగ్గడం, ఆందోళనలు, ఒత్తిడులు పెరగడంతో చదువులు కుంటుపడడం జరుగుతున్నది.

**యువతలో మానసిక సమస్యలు - ఆత్మహత్యలు:**

18 - 24 ఏండ్ల భారత యువతలో 50 శాతం మంది మానసిక ఆరోగ్య సమస్యల విషవలయంలో చిక్కారని, అంతర్జాల వేదికలు కూడా మానసిక సమస్యలకు ఆజ్యం పోస్తున్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కరోనా తర్వాత కాలంలో యువత మానసిక సమస్యలు పెరిగినట్లు కూడా తెలుస్తున్నది. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 41 శాతం ఆత్మహత్యలు 30 ఏండ్ల లోపు యువత చేసుకుంటున్నారని తేలింది. భారతీయ యువతుల్లో అధిక మరణాలకు కారణం ఆత్మహత్యలే అని తెలుస్తున్నది. ఆత్మహత్యలు దేశంలో అతి ప్రమాదకర ప్రజారోగ్య సమస్యగా పెరుగుతున్నది. ప్రతి రోజు దేశవ్యాప్తంగా 35 మంది విద్యార్థినివిద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నట్లు సర్వే ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. 2019 నుండి 2022 వరకు ఆత్మహత్యల రేటు 9.9 శాతం నుంచి 12.4 శాతానికి పెరగడం గమనించారు. నేటి పోటీ ప్రపంచంలో కోటా కోచింగ్ కారాగారాల్లో పలువురు యువత ఆత్మహత్యలు చేసుకోవడం చూస్తున్నాం.

**యువతలో స్థూలకాయ సమస్య:** ప్రపంచ ఒబేసిటీ ఇండెక్స్ - 2022 ఆధారంగా తయారు చేసిన 197 దేశాల జాబితాలో భారత్ 180 ర్యాంకులో ఉండగా, భారత మహిళలకు 182వ స్థానం, పురుషులకు 180వ స్థానం లభించడం గమనించాలి. 2022 వివరాల ప్రకారం దేశంలో అధిక బరువు కలిగిన 5 - 19 ఏండ్ల లోపు పిల్లలు 12.5 మిలియన్లు ఉన్నారని, 20 ఏండ్లు దాటిన మహిళల్లో 44 మిలియన్లు, పురుషులు 26 మిలియన్లు స్థూలకాయ సమస్యలతో బాధపడుతున్నారని తెలుస్తున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే - 2022 వివరాల ప్రకారం 33.33 శాతం యువతీయువకుల జనాభా అధిక బరువు సమస్యతో సతమతం అవుతున్నారని తేలింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గెలుపోటములకు అలవాటుపడితేనే ఉన్నత శిఖరాలకు...

- క్రీడలతో ఉన్నతస్థాయికి..
- ఎమ్మెల్సీ అభ్యర్థి పట్టభద్రుల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్




**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 16 :** గెలుపు ఓటములు అన్నిరంగాల్లో ఉంటాయని, ఓటమికి కుంగిపోవద్దని, గెలుపుకు పొంగిపోవద్దని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్?భద్రుల నియోజకవర్గ అభ్యర్థి రవీందర్‌సింగ్ అన్నారు. ఓటమి నుంచి పాఠం నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నేంపల్లి గ్రామంలో పొన్నం చంద్రయ్య గౌడ్ స్మారకార్థం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి రవీందర్‌సింగ్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అంటే చాలా క్రేజీ ఉన్న ఆట అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మన ఆలోచన విధానాన్ని మన శారీరక దృఢత్వాన్ని మెరుగు పరుచుకున్న క్రీడల ద్వారా మనం ఏదైనా సాధించవచ్చని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఆడిన క్రీడాకారుల్లో ప్రతిభ ఉన్న వారు జిల్లా స్థాయిలో రంజిస్థాయిలో జాతీయస్థాయిలో ఆడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలను స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రభుత్వాలు, క్రీడా క్లబ్బులు ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులు దొరికే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం టోర్నీకి సహకరించిన నిర్వాహకులు, గ్రామస్తులు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన టీం సభ్యులకు పొన్నం అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.విజేత జట్టుకు రూ.20 వేలన నగదు, ట్రోఫీ అందించామన్నారు. టోర్నీలో 40 జట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్ననూరు గోవిందరావు, గుంజపడుగు హరిప్రసాద్, భారత్ కుమార్ శర్మ,, నార్ల అశోక్, గుంటి కిష్టయ్య, బీనపల్లి శ్రీనివాస్,గుర్రం జగదీష్, కొలిపాక కిరణ్, గుంటి వెంకటేష్, కామెర సంపత్, సూదగోని శ్రావణ్, పార్మంది సంపత్, సుదగొని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, ఆర్గనైజర్లు పైడిపాల సంజయ్, గుంటీ రాజు, బోయినీ శ్రీకాంత్, ఆశోద సాగర్, కొలిపాక చింటు, బీనపల్లి అజయ్, అక్కపల్లి అనీల్,శ్యామ్ సుందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ప్రసన్న హరికృష్ణ గౌడ్ కే బీఎస్పీ బిసి సంఘాల మద్దతు



**కరీంనగర్/ సైదాపూర్, ఫిబ్రవరి16 :** మండల కేంద్రంలో ఆదివారం కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ పోటీ చేస్తున్నారని, ఆయన పక్షాన బీఎస్పీ పార్టీ,బీసీ సంఘాల పక్షాన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బీసీ బిడ్డను గెలిపించుకోవాలనీ తమ మద్దతు పులి ప్రసన్న హరికిష్ణ గౌడ్ కే నని తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,బీసీ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్ లు కల్పిస్తామని గొప్పగా చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి,ఈ నియోజకవర్గం లో మూడులక్షల యాభై ఒక్క వేల ఓట్లలో బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయనీ,ఎస్సీ ఎస్టీ మైనార్టీల ఓట్లు లక్ష వరకు ఉన్నాయనీ,ఓసీల ఓట్లు కేవలం యాభై వేలు మాత్రమే ఉన్నాయనీ,అయినా ఏ సామాజిక న్యాయం ప్రకారం ఓసీలకు సీటు ఇచ్చారో చెప్పాలనీ అన్నారు.రాష్ట్రంలో బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి మమ్మల్ని గెలిపిస్తే బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి తో పోటీపడి మరో రెడ్డికి టికెట్ ఇవ్వడం జరిగిందనీ,నిజానికి బీసీలకు బీసీలే శత్రువులుగా మారడం వల్ల ఓసి వర్గాలు ఆధిపత్యం వహిస్తున్నాయనీ,వెంటనే ఇట్టి విషయంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఐక్యమత్యంగా పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, సైదాపూర్ మండల అధ్యక్షులు పొడిశెట్టి అశోక్,బీసీ నాయకులు పంజాల కొమరయ్య జనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక కాంగ్రెస్ మరింత బలోపేతం

- మీనాక్షి నటరాజన్ నియామకంపై కవ్వంపల్లి హర్షం



**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 16 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన ఇంచార్జీ గా మీనాక్షి నటరాజన్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్ నియామకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆమె అనుభవం, నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# జన జాతరను తలపించిన స్వదేశీ మేళా...

- ముగింపు రోజున భారీ ఎత్తున ప్రజల రాకతో కిటకిటలాడిన స్వదేశీ మేళా స్టాళ్లు....
- స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఆరు రోజులు కొనసాగిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్....
- ఆకట్టుకున్న సెమినార్లు, సంగీత విభావరి, సాంప్రదాయ వస్త్ర ప్రదర్శన







**కరీంనగర్, ఫిబ్రవరి 16** స్వదేశీ సంస్థలు, వస్తు ఉత్పత్తులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో గత ఆరు రోజులుగా నిర్వహించిన స్వదేశీ మేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ నెల 11 వ తేదిన ఉద్యోగ మహోత్సవ్ జాబ్ మేళాతో, దాదాపు 210 స్వదేశీ వస్తు ప్రదర్శన స్టాల్స్ తో స్వదేశీ మేళా వైభవంగా ప్రారంభమైంది. ప్రతి రోజు ప్రముఖులతో వివిధ అంశాలతో సెమినార్ ప్రోగ్రాం లు, సాయంత్రం వేళ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించి అందర్నీ అకట్టుకున్నాయి. ఆదివారం ముగింపు రోజున జరిగిన సెమినార్ ప్రోగ్రాం కు కాలమ్నిస్ట్, ప్రోమినెంట్ అథార్ భాస్కర్ యోగి, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కసిరెడ్డి వేంకట్ రెడ్డి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు. 1991 లో నాగపూర్ కేంద్రంగా ప్రారంభమై స్వదేశీ జాగ రన్ మంచ్ దేశ సామాజిక, సాంస్కృతిక , ఆర్థిక రంగాల వికాసం కోసం స్వదేశీ పరిజ్ఞానంతో, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సహం కోసం పనిచేస్తున్న ఏకైక స్వచ్ఛంద సంస్థ అని కొనియాడారు. స్వదేశీ బావజా లవ్యాప్తి కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా స్వదేశీ జగరన్ మంచ్ ఎనలేని కృషి చేస్తుందన్నారు. మన సాంస్కృతిక, సామాజిక , ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం స్వదేశీ జాగరణ మంచ్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

# CITU భవన నిర్మాణ కార్మికుల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్, ఫిబ్రవరి 16 :** ముకుంద లాల్ మిశ్రా భవన్ లో కరీంనగర్ జిల్లా బిల్డింగ్ అండ్ ఆథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో 2025 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. CITU జిల్లా కార్యదర్శి,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆదివారం భవన నిర్మాణ కార్మికుల సంఘం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయటం జరిగిందన్నారు. ఈ 2025లో కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలు చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ లేబర్ కోడ్స్ వల్ల భవన నిర్మాణ కార్మికుల 3 చట్టాలు రద్దు అయ్యే అవకాశం ఉంది.కేంద్ర కార్మిక చట్టం 1996,వెల్ఫేర్ బోర్డు అమలు చట్టం 1998, అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం వల్ల భవన నిర్మాణ కార్మికులు అనేక సంక్షేమ పథకాలను, రక్షణ సౌకర్యాలు పొందుతున్నారు. వెల్ఫేర్ బోర్డు చట్టం వల్ల భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదం జరిగిన సమయంలో, కుటుంబ సభ్యులకు అనేక సంక్షేమ పథకాలు ఉన్నాయి. ఈ సంక్షేమ పథకాలు పూర్తిగా రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి కేంద్ర బిజెపి ప్రభుత్వంపై 2020 సంవత్సరంలో లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఏర్పడినప్పుడు నుంచి భవన నిర్మాణ కార్మికులకు ఇసుక కొరత వల్ల పనులు సరిగా దొరకడం లేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వము కేవలం ఇందిరమ్మ ఇండ్లకే ఉచిత ఇసుక అని మిగతా వాటికి ఇసుక ఫ్రీగా ఇవ్వడం లేదు. కాబట్టి అన్ని నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గత ఆరు నెలల నుండి భవన నిర్మాణ కార్మికుల కార్డు నమోదు, రెన్యువల్సు, పెండింగ్ క్లైములు పరిష్కారం కావడం లేదు. సాఫ్ట్వేర్ సమస్యను పరిష్కారం చేయడం లేదు. పెండింగ్ క్లైమ్లను పరిష్కారమైన వాటిని కూడా సెంట్ బ్యాక్ చేసి గత ఆరు నెలల నుండి ఏ ఒక్క పెండింగ్ కేసులు పరిష్కారం చేయలేదు. దీన్ని సాకుగా చూసుకొని లేబర్ ఆఫీసర్లు కూడా అనేక కుంటి సాకులు చెప్పడం జరుగుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా లబ్ధి పొందే క్లెయిమ్ వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మోటార్ సైకిల్ ఇస్తామని ఇచ్చిన హామీని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ సమావేశాల్లో రూపొందించి ప్రతి భవన నిర్మాణ కార్మికుని మోటార్ సైకిల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా కోశాధికారి వట్టి జగదీష్, జిల్లా ఉపాధ్యక్షులు రేణుకుంట సారయ్య, రావుల ఎల్లయ్య, జంబుకం వెంకన్న, అనుముల మల్లారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు శనగరపు రాజు, చక్రపాణి, లింగారెడ్డి,శ్రీధర్, ఇళ్ళందుల రవి,రాజేశం పాల్గొన్నారు.

# శివ అభయాంజనేయ స్వామి దేవాలయానికి వాటర్ ట్యాంక్ వితరణ

- బుధవరపు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ



**కరీంనగర్/తిమ్మాపూర్, ఫిబ్రవరి 16 :** తిమ్మాపూర్ మండలం పొలం పల్లి గ్రామంలోని శివ అభయాంజనేయ స్వామి దేవాలయానికి నుస్తులపూర్ గ్రామ వాస్తవ్యుడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుదారపు శ్రీనివాస్ 1500 సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ మరియు ప్లంబర్ మెటీరియల్ దాదాపు (30000) రూపాయల విలువ చేసే సామాగ్రి దేవాలయానికి ఇవ్వడం జరిగినది. పెద్ద మొత్తంలో పొలంపల్లి దేవాలయానికి సహాయం చేసిన బుధారపు శీనన్న కి గ్రామస్తులు ఆలయ కమిటీ పక్షాన వారికి మరియు వారి కుటుంబ సభ్యులందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, పొలంపల్లి మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బుడిగే కొండయ్య, బండారి రమేష్, గట్టుదుద్దేనపల్లి సొసైటీ చైర్మన్ అనభేరి రాధాకిషన్ రావు, సిపిఐ మండల కార్యదర్శి బోయిన తిరుపతి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు చేన్నబోయిన రవి, మండల కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశిక్ పాషా, గ్రామశాఖ అధ్యక్షుడు గుంటి మల్లేష్, కొండల్ రావు, కొత్త రాజిరెడ్డి, తజోద్దీన్ షఫీ, ఆలయ కమిటీ చైర్మన్ గుంటి బీరయ్య, సభ్యులు గుంటి బక్కయ్య, పడాల సారయ్య, అబ్బోజు బ్రహ్మయ్య,కనకం మొండయ్య, చిప్పబత్తుల గణపతి, గ్రామ పెద్దలు మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి రజతోత్సవంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్నారు..అనంతరం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ...శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరూ పై ఉండాలని కోరారు..అమ్మవారి రజతోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు..
ఈ కార్యక్రమంలో ముత్యపాక సహదేవ్, పెరిమాల రవి, ముత్యపాక నర్సింగ్ రావు, బైగన్ నర్సింగ్ రావు, తుపాకుల నర్సింగరావు, తుపాకుల సురేష్, పెరిమాల రాకేష్, మరియు చిత్తారమ్మ ఆలయ చైర్మన్ అంతయ్య గౌడ్ గారు, ఇంద్రసేనారెడ్డి, ఆర్ బాలరాజ్, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులు,ప్రజలు, భక్తులతో పాటు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సత్ సేవాలాల్ మహారాజ్ 286జేయంతి



**మహేశ్వరం :** సత్ సేవాలాల్ మహారాజ్ గారి 286జేయంతి సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని లేనిన్ నగర్ లో ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు ఈకార్యక్రమ లో దీప భాస్కర్ రెడ్డి సభ్యులులి మరియు వారితోపాటు ముద్ద పవన్ కార్పొరేటర్. పందుల వెంకటేష్ గౌడ్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ధరవత్ స్వామినాయక్,జెటవత్ శ్రీను నాయక్ , జెటవత్ రవినాయక్ కో ఆప్షన్ ఇంద్రవత్ రవి నాయక్ లీలా రవి నాయక్ కేతావత్ శివ కేతావత్ శ్రీను నాయక్, భజనలాల్ పాల్గొన్నారు...

# పొన్నాల చెరువులో ఇద్దరు గల్లంతు..





**శామీర్ పేట :** శామీర్ పేట మండలం పొన్నాల చెరువులో ఇద్దరు యువకులు ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. స్థానిక పోలుసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. (ఆదివారం) ఆరుగురు యువకులు పొన్నాల చిత్తరమ్మని దర్శించుకున్నారు. అనంతరం.. ముగ్గురు యువకులు చెరువులోకి ఈతకు వెళ్ళారు. అయితే అందులో మరో ఇద్దరు (పాలసంతుల బాలు, అలలికంటి సందీప్ సాగర్) చెరువులో గల్లంతు అయ్యారని పోలీసులు తెలిపారు.

# దారుణం అదనపు కట్నం ఇవ్వలేదని కోడలికి హెచ్ఐవీ అంటించారు!

**ఉత్తరప్రదేశ్ :** అదనపు కట్నం కోసం మహిళలపై జరుగుతున్న దాడుల గురించి చెప్పే పనిలేదు! ఇలాంటి ఘటనలు ఇటీవల కాస్త తగ్గుముఖం పట్టినట్లున్నాయని భావించిన ప్రతిసారీ ఒక్కో ఘోరం వెలుగు చూస్తుంటుందని చెబుతుంటారు. ఈ నేపథ్యంలో.. అదనపు కట్నం కోసం కోడలికి హెచ్ఐవీ కలుషిత ఇంజెక్షన్ ఇచ్చిన అత్తమామల ఘటన తాజాగా తెరపైకి వచ్చింది.అవును... ఎన్నిసార్లు అడిగినా అదనపు కట్నం ఇవ్వక పోవడంతో తమ కోడలికి హెచ్ఐవీ వైరస్ తో కలుషితమైన ఇంజెక్షన్ ఇచ్చారు అత్తమామలు. ఈ విషయం తెలుసుకున్న మహిళ తండ్రి స్థానిక కోర్టును ఆశ్రయించడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అత్యంత దరుణమైన ఈ ఘటన ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ లో జరిగింది.వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ కు చెందిన యువతికి 2023 ఫిబ్రవరి 15న ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ కు చెందిన అభిషేక్ తో వివాహమైంది. ఈ సందర్భంగా వరుడికి రూ.15 లక్షల నగదు కట్నంగా ఇచ్చారు. ఈ క్రమంలో వీరి సంసారం సాఫీగానే సాగినట్లు అనిపించింది. అత్తింటివారు అమ్మాయిని బాగానే



చూసుకున్నారు!ఈ క్రమంలో... కొంతకాలం తర్వాత స్కార్పియో కారు కొనడానికి పుట్టింటి నుంచి మరో పాతిక లక్షల రూపాయలు తీసుకురావాలని కోడలిని వేధించడం మొదలుపెట్టారు అత్తామామలు. దీంతో... తాము అంత మొత్తం ఇచ్చుకోలేమని యువతి తల్లితండ్రులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన అత్తామామ.. కోడలిని ఇంటి నుంచి గెంటేశారు.అనంతరం ఊరి పెద్దల సమక్షంలో వారికి నచ్చజెప్పి యువతిని తిరిగి కాపురనికి పంపించారు. ఆ పంచాయతీలో బాగానే తలాడించిన అత్తమామలు.. మళ్లీ మొదటకు వచ్చారు. అదనపు కట్నం కోసం ఆమెను మానసికంగా, శారీరకంగా వేధించారు. ఈ సమయంలో.. తమ కుమారుడికి మరో వివాహం చేయాలనే ఉద్దేశ్యంతో ఆమెను హత్య చేసేందుకు కుట్ర పన్నారు.ఇందులో భాగంగానే... కోడలికి హెచ్ఐవీ తో కలుషితమైన ఇంజెక్షన్ చేశారు. దీంతో... ఆమె ఆరోగ్యం క్షీణించడం మొదలయ్యింది. ఈ నేపథ్యంలో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్షలు చేయగా.. హెచ్ఐవీ సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో.. భర్త అభిషేక్ కు హెచ్ఐవీ నెగిటివ్ గా తేలిందని ఆమె తండ్రి వెల్లడించారు.దీంతో.. ఆమె అత్తమామలపై తాము పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయితే.. వారు నిందితులపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంతో బాధితురలు స్థానిక కోర్టును అశ్రయించిందని.. కోర్టు ఆదేశల మేరకు పోలీసులు వారిపై పలు సెక్షన్స్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు.

# అమెరికా టు అమృత్ సర్.. రెండో విమానం వచ్చేసింది..



**అమెరికా:**అమెరికాలో అక్రమంగా ఉంటున్న వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న డొనాల్డ్ ట్రంప్ సర్కార్.. భారత్ కు రెండో విమానాన్ని పంపించింది. గతంలో 104 మంది అక్రమ వలసదారులైన భారతీయులను అమృత్ సర్ కు తీసుకొచ్చి అప్పగించిన అమెరికా.. తాజాగా రెండో విడతలో 116 మంది భారతీయ అక్రమ వలసదారులను అమృత్ సర్ కు తీసుకొచ్చింది.అవును... అగ్రరాజ్యం అమెరికా నుంచి భారత అక్రమ వలసదారులతో కూడిన రెండో విమానం శనివారం రాత్రి 11:30 గంటల సమయంలో భారత్ చేరుకుంది. ఇందులో భాగంగా... పంజాబ్ రాష్ట్రంలోని అమృత్ సర్ లో ల్యాండ్ అయ్యింది. ఈ విమానంలో తొలుత 119 మందిని పంపుతున్నట్లు ప్రకటించినట్లు వార్తలొచ్చినా.. 116 మంది మాత్రమే వచ్చినట్లు చెబుతున్నారు.ఇక రెండో విడతగా భారత్ చేరుకున్న వారిలో అత్యధికంగా పంజాబ్ కు చెందినవారు 65 మంది ఉండగా.. హర్యానా రాష్ట్రానికి చెందినవారు 33 మంది, గుజరాత్ 8 మంది, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గోవాల నుంచి ఇద్దరేసి చొప్పున.. జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ ల నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారని అంటున్నారు.కాగా... 104 మంది భారతీయ అక్రమ వలసదారులను అమెరికా నుంచి సీ-17 విమానంలో భారత్ కు తొలివిడతలో పంపించిన సంగతి తెలిసిందే. వీరంతా ఈ నెల 5వ తేదీన అమృత్ సర్ కి చేరుకున్నారు. వారిలో 33 మంది గుజరాత్, 33 మంది హర్యానా, 30 మంది పంజాబ్ వాసులతో పాటు ముగ్గురు మహారాష్ట్ర, ముగ్గురు యూపీ, ఇద్దరు చండీగఢ్ వాసులు ఉన్నట్లు చెబుతున్నారు.ఎయిర్ పోర్ట్ లో దిగిన అనంతరం భారత్ అధికారులు ఈ అక్రమ వలసదరుల డాక్యుమెంట్స్ ని క్షుణ్ణంగా పరిశీలించి.. వారి వారి ప్రాంతాలకు పంపించారు. ఈ సమయంలో వీరిని భారత్ కు తరలించడానికి అమెరికా 1 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువే ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రెండో విమానాన్ని 116 మందితో పంపించింది.

# ప్రమాదాలు చెప్పిరావు..

**ప్రయాగ్‌రాజ్ :**ప్రమాదాలు చెప్పిరావు.. కానీ, కొన్ని ప్రమాదాలను ముందుగానే ఊహించే అవకాశం మెండుగా ఉంది. పైగా.. భారీ వ్యవస్థను చేతిలో ఉంచుకున్న కేంద్రానికి.. ప్రమాదాలను అం చనా వేసే అవకాశం లేదని అనుకోలేం. అయినప్పటికీ.. ఉదా శీనత, నిర్లక్ష్యం వంటివి సాధారణ ప్రజల ఉసురు తీసే పరిస్థి తిని కల్పిస్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు అంటే.. 45 రోజుల్లో దేశవ్యాప్తంగా రైలు ప్రమాదాలు జరిగి.. 130 మం దికిపైగా చనిపో యారు. చిత్రం ఏంటంటే.. ఇవేవీ రైల్ దారి మధ్యలో ట్రాక్‌పై జరిగిన ప్రమాదాలు కావు. నేరుగా స్టేషన్లలోనూ.. రైళ్లు ఆగిన సందర్భాల్లోనూ జరిగిన ప్రమాదాలే. ఇంకా చెప్పాలంటే.. ఉత్తరప్రదే శ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు వెళ్లే వారే ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం గమనార్హం. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ రైల్వే స్టేషన్‌లో తెగిపడిన విద్యుత్ వైర్ల కారణంగా ఐదుగురు కుంభమేళా భక్తులు ప్రాణాలు



కోల్పోయారు. అలహాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని నియంత్రించ డంలో విఫలమైన కార ణంగా.. 12 మంది ఈ ఏడాది మృతి చెందారు.ఇక, తాజాగా ఢిల్లీ ఘటనలో మరో 18 మంది, మహాకుం భమేళాలో జరిగిన తొక్కిసలాటలో 80 మందికి పైగా విగత జీవులయ్యారు. ఇవన్నీ.. నియంత్రి ంచ దగ్గవే.. అయినా.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. హిందూ ధార్మిక కార్యక్రమాలకు సంబంధించి చేస్తున్న విస్తృత ప్రచారానికి తగిన విధంగా భక్తులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. నిజానికి ఈ కార్యక్రమాలు రాష్ట్రాల పరిధిలో ఉన్నప్పటికీ.. కేంద్రం వేలు పెడుతోంది.విస్తృత ప్రచారం చేస్తోంది. సెలబ్రిటీలను రంగంలోకి దించి మరీ మరింత హైప్ తెస్తోంది. ఫలితంగా పోటెత్తుతున్న భక్తులకు భద్రత కల్పించడంలో అధికారులు .. ప్రభుత్వం కూడా విఫల మవుతున్నాయి. అయితే.. ఇలాంటివి జరుగుతున్నప్పుడు కేంద్రంలోని పెద్దలు.. దిగ్భ్రాంతి వ్యక్తం చేయడం.. పరిహారం ప్రకటించ డం వరకే.. పరిమితం అవుతున్నారు. మహా అయితే.. విచా రణకు కమిటీని వేస్తున్నట్టు ప్రకటించి చేతులు దులుపుకొంటున్నారు. ఇంతకుమించి.. చేస్తున్నది ఏమీ లేక పోవడంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# వీడేం భర్త సామి.. న్యూడ్ కాల్స్ చేయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడు

**తిరుపతి :** అనుబంధాల రూపురేఖలు మారిపోతున్నాయి. గడిచిన కొన్నేళ్లుగా చోటు చేసుకుంటున్న పరిణామాలు షాకింగ్ గా మారుతున్నాయి. భార్యను కొందరు భర్తలు చూసే తీరు.. అనుసరించే విధానాల్ని చూస్తే.. దేవుడా.. అనుకోకుండా ఉండలేం. అలాంటి కోవకు చెందిన మరో ఉదంతం తెర మీదకు వచ్చింది. తిరుపతికి చెందిన ఒక ఇల్లాలు తాజాగా పోలీసుల్ని ఆశ్రయించింది. తన భర్త చేసే తప్పుడు పనుల జాబితాను చెప్పటమే కాదు.. తనకు జరుగుతున్న అన్యాయం మీద ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.తిరుపతి జిల్లాకు చెందిన బాధితురాలు.. కరోనా వేళ దారుణంగా మారిన ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఒక ప్రైవేట్ యాప్ లో న్యూడ్ కాల్స్ మాట్లాడాలని చెప్పాడన్నారు. అలా చేస్తే డబ్బులు వస్తాయని నచ్చజెప్పి.. ఆ పని చేయించాడన్న ఆమె.. “నా చేత అలా మాట్లాడించి డబ్బులు సంపాదించాడు. రెండేళ్లలో రూ.18 లక్షలు వచ్చాయి. దీంతో ఇక నుంచి ఆ పని



చేయనని తేల్చి చెప్పా. దీంతో భౌతిక దాడులకు పాల్పడుతున్నాడు” అంటూ ఆమె వాపోయారు.కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తులు తన ఫోటోలు.. వీడియోలు సోషల్ మీడియాలో పెట్టారని.. దీంతో నింద తన మీద వేసిన భర్త.. కుటుంబ సభ్యులు తనను ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టారన్నారు. తనపై భర్త దాడికి పాల్పడినట్లుగా పేర్కొన్నారు. “నా పిల్లల్ని సైతం చూడనివ్వటం లేదు. ఇదే అంశంపై రామచంద్రాపురం పోలీసు స్టేషన్ లో కంప్లైంట్ చేశా. కానీ ఎలాంటి స్పందన లేదు. అదే స్టేషన్ లో విధులు నిర్వర్తించే ఒక పోలీసు కానిస్టేబుల్ ఒకరు అసభ్య మెసేజ్ లు పంపుతున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి. ఆ కానిస్టేబుల్ తీరు మీద విచారణ చేయాలి’ అంటూ తనకు ఎదురవుతున్న సమస్యల గురించి ఏకరువు పెట్టారు. వీడేం భర్త.. భార్య చేత ఇలా చేయటమా?వ్యాఖ్యానిస్తున్నారు.

# తేల్చేసిన కిషన్ రెడ్డి రేవంత్ వాట్ నెక్స్ట్

**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయంలో కీలక పరిణా మాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్య మంత్రి రేవంత్ తాజా గా ప్రధాని పైన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారానికి కారణమయ్యాయి. ఈ వ్యాఖ్యల పైన రేవ ంత్ స్పష్టత ఇచ్చారు. ఇదే సమయంలో బీజేపీ నేతలు సీఎం రేవంత్ ను టార్గెట్ చేసారు. రాహుల్ గాంధీ కులం గురించి ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాను నిలదీస్తు న్నారు. తాజాగా కిషన్ రెడ్డి బయ్యారం స్టీల్ ప్లాంట్ పైన స్పష్టత ఇచ్చారు. మరి.. ఇప్పుడు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు.ఆయనది ఏ కులం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసారు. రాహుల్ గాంధీ పైన ఆగ్రహం వ్యక్తం చేసిన కిషన్ రెడ్డి ఆయన కులం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శిం చారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని చెప్పుకొచ్చారు. కులగణనకు బీజేపీ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టత ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిప డ్డారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరు వేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంత్ మాట్లాడితే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ తో ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు.ప్రభుత్వం పై వ్యతిరేకతకాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని కిషన్ రెడ్డి చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని.. అందుకే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రె స్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పదేళ్లు పట్టింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని చెప్పుకొచ్చారు. నాడు ప్రతిపక్షమే ఉండకూడదని కేసీఆర్ భావించారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.




# ఆదివారం గిరాకీ లేక ఈగలు తోలుకున్న చికెన్ వ్యాపారులు!

**అమరావతి :** ఇంతకుముందు ఆదివారం వచ్చిందంటే చాలు. చికెన్ షాపులు కిటకిటలాడేవి. చికెన్ కొనుగోలుదారులతో బిజీ బిజీగా దుకాణాలు ఉండేవి. అటువంటిది ఇప్పుడు చికెన్ షాప్ లు వెలవెలబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు తెలంగాణ రాష్ట్రంలోనూ చికెన్ కొనుగోలు చేయాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. చికెన్ కు బదులుగా మటన్ కొనుగోలు చేయడానికి, చేపలు కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ భయం చికెన్ షాప్ లలో మాత్రమే కాదు, హోటల్స్ లో కూడా చికెన్ తినాలంటే భయపడుతున్నారు. దీంతో వివిధ హోటల్స్ లో చికెన్ వంటలను తగ్గించి మటన్, ఫిష్ ఎక్కువ మొత్తంలో వండుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోవడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వం కూడా అలర్ట్ అయింది. ఈ క్రమంలో చికెన్ తినే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.చికెన్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ ప్రజలు చికెన్ కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపించటం లేదు 250 నుంచి 220 రూపాయల వరకు అమ్మే చికెన్ కొన్ని ప్రాంతాలలో 160 నుండి 180 వరకు విక్రయిస్తున్న పరిస్థితి ఉంది. చికెన్ ధరలు బాగా తగ్గించి అమ్ముతున్నప్పటికీ కొనుగోలు చేస్తున్న నాధులు లేక దుకాణం దారులు ఈగలు తోలుకుంటున్నారు.చికెన్ వ్యాపారులకు భయంవైరస్ సోకిన కోళ్లను తినవద్దని వైరస్ సోకని కోడి మాంసాన్ని 70 నుంచి 100లీ ఉష్ణోగ్రతలో ఉడికించి తినాలని నిపుణులు చెబుతున్నారు. వైరస్ ప్రభావం లేని ప్రాంతాలలో కోడి మాంసం తినవచ్చని చెబుతున్నప్పటికీ కోడి మాంసాన్ని కొనుగోలు చేసిన వారు ఎవరూ లేరు. ఇదిలా ఉంటే బర్డ్ ఫ్లూ భయాలతో పాటు ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వ్యాపారులు భయపడుతున్నారు.ఈగలు తోలుకుంటున్న చికెన్ షాపుల వ్యాపారులుచాలా షాపులలో అధికారులు జరిపిన తనిఖీలలో కుళ్ళిపోయిన చికెన్ భారీగా బయటపడినట్లు సమాచారం. సుమారు 500 క్వింటాళ్ళ కు పైగా కుళ్ళిన చికెన్ ని చూసిన అధికారులు షాక్ కు గురయ్యారు. వ్యాపారులపై కేసు నమోదు చేసిన అధికారులు కుళ్ళిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరికలు జారీ చేశారు. మొత్తంగా ఓవైపు బర్డ్ ఫ్లూ భయం మరోవైపు అధికారుల తనిఖీలు చికెన్ వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నాయి. ఆదివారం పూట కూడా వ్యాపారం లేకుండా వెలవెలబోతున్నట్టు కనిపిస్తున్న చికెన్ షాపులు తాజా పరిస్థితికి అద్దం పడుతున్నాయి.



# హైదరాబాద్ - విజయవాడ హైవేపై ఆంక్షలు, దారి మళ్లింపు..

**హైదరాబాద్ :**హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి పై ఆంక్షలు అమలు అవుతున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ మార్గంలో ఈ రోజు (16వ తేదీ ) నుంచి 19వ తేదీ వరకు ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. దీంతో, 65వ జాతీయ రహదారి పైన వాహనాల దారి మళ్లింపు మార్గాల ను అధికారులను వెల్లడించారు. ఈ మార్పులకు సహకరించాలని కోరారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు సాగించాలని సూచించారు.19వ తేదీ వరకు ఆంక్షలుహైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి పైన ప్రయాణాల్లో ఈ నెల 19వ తేదీ వరకు ఆంక్ష లు కొనసాగనున్నాయి. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర ఈ నెల 16 నుంచి 19 వరకు జరగనున్న నేపథ్యంలో ఈ మళ్లింపు చోటు చేసుకోనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కట్‌పల్లి వద్ద మళ్లించి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ మీదుగా పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. కోదాడ వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే వాహనాలను కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా వాహనాల రాకపోకలను మళ్లించనున్నారు.అదే విధంగా హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే వాహనాలను టేకుమట్ల వద్ద నేషనల్ హైవే 365 బీబీ మీదుగా మళ్లిస్తారు. కోదాడ, మునగాల, గుంపుల మీదుగా సూర్యాపేటకు వచ్చే బస్సులు, ప్రజా రవాణా వాహనాలు ఎస్సారెస్పీ కెనాల్ మీదుగా బీబీగూడెం నుంచి చేరుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట నుంచి కోదాడ వైపు వెళ్లే వాహనాలను కుడకుడ, ఐలాపురం, ఖమ్మం జాతీయ రహదారిపై నుంచి రాఘవాపురం స్టేజీ, నామవరం మీదుగా గుంజలూరు స్టేజీ వరకు మొత్తంగా మళ్లించి కోదాడ వైపు పంపనున్నారు.కీలక సూచనలుఈ మార్పులతో పాటుగా మరి కొన్ని సూచనలు చేసారు. సూర్యాపేట మీదుగా వచ్చే భక్తుల కోసం హెచ్‌పీ పెట్రోల్ బంకు నుంచి రాంకోటితండాకు వెళ్లే మార్గంలో వాహనాల కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ వైపు నుంచి వచ్చే వాహనాలను పాత కలెక్టర్?ఆఫీస్?వెనుక ఏర్పాటు చేసిన స్థలంలో నిలపాల్సి ఉంటుందని అధికారులు వెల్లడించారు. కోదాడ వైపు నుంచి వచ్చే వాహనాలను ఖాసీంపేట గ్రామం మార్గంలో ఉంచాల్సి ఉంటుంది. మోతె, చివ్వెంల మీదుగా జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను చివ్వెంల మీదుగా మళ్లించి మున్యానాయక్‌తండా కేటాయించారు.



న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తిరుపతి,చెన్నై వెళ్లే వారి కోసం రైల్వే కీలక నిర్ణయం

**తిరుపతి :**తెలుగు రాష్ట్రాల్లో రైల్వే ప్రయాణీకుల కోసం అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ఏపీ, తెలంగాణ నుంచి వెళ్లే ప్రముఖ రైళ్లకు పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా అధికారులు మరో నిర్ణయం అమలుకు సిద్దమయ్యారు. వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోంది. దీంతో, కొత్త గా తెలుగు రాష్ట్రాల మీదుగా వందేభారత్ స్లీపర్ అందుబాటులోకి కానుంది. ఇదే సమయంలో ప్రధాన ఎక్స్ ప్రెస్ రైళ్లల్లోనూ ప్రయాణీకుల కోసం మరో నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి, చెన్నై తో పాటుగా ఇతర ప్రధాన రైళ్లల్లో ఈ నిర్ణయ అమలు కానుంది.సౌకర్యవంతంగా రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చిన లింక్ హాఫ్‌మన్ బుష్(ఎల్‌హెచ్‌బీ) ప్యాసింజర్ బోగీలకు ప్రయాణీకుల నుంచి ఆదరణ కనిపిస్తోంది. ఈ కోచ్ ల ద్వారా సౌకర్యంతో పాటుగా భద్రతా పరంగా నూ అనుకూలంగా ఉండటంతో



వీటిల్లో ప్రయాణానికి జనం ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. జర్మన్ సాంకేతికతతో తయారవుతున్న ఈ కోచ్‌లను ఇప్పటికే 50శాతం రైళ్లకు వినియోగిస్తున్నారు. 2030నాటికి అన్ని రైళ్లు ఎల్‌హెచ్‌బీ లేదా వందేభారత్ తరహా కోచ్‌లతోనే పరుగులు తీసేలా ప్రణాళికలు సిద్ధం చేసారు. ఈ కోచ్ ల్లో తక్కువ బరువు.. ఎక్కువ పొడవు, వెడల్పుతో తయారు చేస్తున్నారు.ఈ కోచ్ ల్లో ప్రత్యేకంగా భద్రతా పరంగానూ అధునాతన సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఈ కోచ్ ల్లో అమర్చిన యాంటీ టెలిస్కోపిక్ టెక్నాలజీ, అధునాతన ఎయిర్ డిస్క్ బ్రేక్ కారణంగా ప్రమాదా లు జరిగినప్పుడు, రైలు పట్టాలు తప్పినప్పుడు బోగీలు పల్టీ కొట్టకుండా ఉంటాయి. అలాగే, యాంటీ క్లైంబింగ్ సాంకేతికతతో లాక్ సెంటర్ బఫర్ కప్లర్‌ను కలిగి ఉండడం వలన ప్రమాదాలు జరిగినపుడు రైలు బోగీలు ఒకదానిపై మరొకటి ఎక్కకుండా ఉంటాయి. వీటిని గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించేందుకు అనువుగా రూపొందించారు. కుదుపులు లేని ప్రయాణం కోసం ఈ కోచ్‌లను వెస్టిబ్యూల్ డిజైన్‌తో తీర్చిదిద్దారు.ఈ రైళ్లల్లోనూ అందుబాటులోఇక, తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణించే పలు రెగ్యులర్, స్పెషల్ రైళ్లకు ఎల్‌హెచ్‌బీ కోచ్‌లను వినియోగిస్తున్నారు. హైదరాబాద్ నుంచి వెళ్లే గోదావరి, విశాఖ, ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్ లో పాటుగా న్యూఢిల్లీ వైపు వెళ్లే తెలంగాణ, దక్షిణ్.. ముంబై వైపు వెళ్లే హుస్సేన్ సాగర్.. తిరుపతి వైపు వెళ్లే నారాయణాద్రి, పద్మావతి, సింహపురి ఎక్స్‌ప్రెసలన్నీ ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతోనే నడుస్తున్నాయి. తిరుపతి వైపు వెళ్లే వెంకటాద్రి, చెన్నై, శబరి తో పాటుగా వెళ్లే నర్సాపూర్, మచిలీపట్నం ఎక్స్‌ప్రె స్ లను త్వరలోనే ఎల్‌హెచ్‌బీ కోచ్‌లతో నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. త్వరలోనే ఈ రైళ్లల్లోనూ ఈ కోచ్ లు రానున్నాయి.

# వంశీ బయటకు వచ్చేది అప్పుడేనా బిగుస్తున్న ఉచ్చు



**గన్నవరం:**వల్లభనేని వంశీ ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదా. తాజా పరిణామాలు ఈ అనుమానాలకు కారణం అవుతున్నాయి. ప్రస్తుతం రిమాండ్ లో ఉన్న వంశీని పెండింగ్ కేసుల్లోనూ విచారణ దిశగా పోలీసులు సమాయత్తం అవు తు న్నారు. పీటీ వారెంట్లు వేసి కస్టడీకి తీసు కునేందుకు సిద్ధమవుతు న్నారు. దీంతో, వంశీ చుట్టూ ఉచ్చు బిగుస్తున్నట్లు స్పష్టం అవుతోంది. మరి.. వంశీ ముందున్న ప్రత్యామ్నాయాలు ఏంటి. వైసీపీ ఏం చేయబోతోంది..పాత కేసులు బయటకుమాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పైన పెండింగ్ కేసులను పోలీసులు బయటకు తీస్తున్నారు. తాజా గా ఎస్సీ-ఎస్టీ కేసులో రిమాండ్ లో ఉన్న వంశీ పైన పెండింగ్ కేసుల్లోనూ విచారణ దిశగా కసరత్తు కొనసాగుతోంది. పలు కేసులు ఉన్నా.. వంశీ వాటి విచారణకు నామ మాత్రంగానే హాజరైనట్లు అధికా రులు చెబుతున్నారు. ఆ కేసుల్లో ఇప్పుడు విచారణ చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందు లో భాగంగా హనుమాన్ జంక్షన్ పోలీసు స్టేషన్‌లో గత ఏడాది నవంబరులో నమోదైన కేసులో వంశీ ఏ2గా ఉన్నారు. ప్రాథమిక సహకారం సంఘం మాజీ అధ్యక్షుడిగా పనిచేసిన శ్రీనివాసరావు తన సొంత స్థలంలో నడుపుకుంటున్న ఎరువుల దుకాణాన్ని పోరంబోకు స్థలంగా చూపించి వంశీ కూల్చివేయించారు.ఈ కేసులో వంశీని కస్టడీలోకి తీసుకొని విచారించేలా కసరత్తు జరుగుతోంది. గత ఏడాది ఎన్నికల సమయంలో తేలప్రోలులో ప్రస్తుత గన్నవరం ఎమ్మెల్యే, యార్లగడ్డ వెంకట్రా వుపై వంశీ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై ఉంగుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నోటీ సు అందుకున్నా ఇంత వరకు విచారణకు హాజరుకాలేదు. ఈ కేసు విషయంలో పీటీ వారెంటు వేయనున్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీకి ఈనెల 20 వరకు సుప్రీం కోర్టులో ఉపశమనం లభించింది.వరుస కేసుల్లోఆ తర్వాత సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్‌ను రద్దు చేస్తే ఇందులోనూ విచారణ కోసం సీఐడీ పోలీసులు కస్టడీకి తీసుకునేలా ప్రయత్నాలు చేస్తున్నార ని సమాచారం. రంగబాబు పై దాడి ఘటన కేసు హత్యాయత్నం కింద 307 సెక్షన్ చేర్చారు. దీని వెనుక వల్లభనేని వంశీ పాత్ర ఉన్నట్లు పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ కేసులోనూ వంశీ ని విచారించేలా పోలీసులు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. వరుస కేసులతో వంశీ ఇప్పట్లో బయటకు రావటం కష్టమనే అభిప్రాయం వినిపిస్తోంది.

# సచివాలయాల్లో ఆ సిబ్బంది సేవల్లో మార్పులు..

**అమరావతి :** ఏపీ ప్రభుత్వం సచివాలయాల క్రమబద్దీకరణకు నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఏర్పాటు అయిన ఈ సచివాలయాల నిర్వహణ పైన తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంది. వాలంటీర్లను కూటమి ప్రభుత్వం పక్కన పెట్టేసింది. సచివాలయ సిబ్బందితోనే పెన్షన్లు పంపిణీతో పాటుగా ఇతర విధులను కొనసాగిస్తోంది. ఇదే సమయంలో సచివాలయంలో పని చేసే కొన్ని విభాగాల ఉద్యోగుల విధులు.. వారి అవసరం పైన ప్రభుత్వం వివరాలు సేకరిస్తోంది. అందులో భాగంగా మహిళా పోలీసుల విషయంలో ప్రభుత్వం తాజాగా కసరత్తు మొదలు పెట్టింది.ప్రభుత్వం కసరత్తు వైసీపీ హయాంలో ఏర్పాటైన వార్డు - గ్రామ సచివాలయాల ఉద్యోగుల విధుల పైన కూటమి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సచివాలయాల క్రమబద్దీకరణ పైన మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఈ విషయంలో పూర్తిగా అధ్యయనం చేసిన తరువాతనే అమలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఉద్యోగ సంఘాల



నేతలు కోరుతున్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వ హయాంలో వారిని సచివాల యాల పరిధిలో శిశు సంక్షేమ విధుల కోసం తీసుకున్న ఉద్యోగుల విషయంలో తాజాగా ప్రభుత్వం ఫోకస్ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరికి యూనిఫాం ఇచ్చి పోలీ సు డ్యూటీ చేయమన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఎటాచ్ చేసారు.నాటి ప్రభుత్వ నిర్ణయం పైన పులువురు తమ నియా మకానికీ, చేస్తున్న విధులకూ పొంతన లేదని కోర్టులను ఆశ్రయించారు. ఇప్పుడు వారి సేవలను ఎలా వినియోగం పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ విషయమై తాజాగా హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ఇరు శాఖల అధికారులు చర్చించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి వారిని తీసుకురావాలని యోచించారు. ఒకవేళ మహిళా పోలీసులను మహిళా, శిశు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకురా వాలని నిర్ణయిస్తే వారికి ఎలాంటి విధులు కేటాయించాలనే దాని పైన చర్చ జరిగింది.ప్రతిపాదనలుజిదీనిపై మరోసారి కలిసి మాట్లాడుదామని, ఆ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో నిర్ణయం తీసుకుందామని ఇరువురు మంత్రులు డిసైడ్ అయ్యారు. మహిళా శిఖు సంక్షేమ శాఖ పరిధిలోకి తీసుకుంటే వారి సేవలను వినియోగించుకోవడంపై ఆ శాఖ ప్రాథమికంగా కసరత్తు చేసింది.

# ప్రాశ్చాత్య దేశాలు స్వయం ప్రకటిత మేధావులతోనే.. ఏసుకున్న జైశంకర్



**అమెరికా:** ఆచితూచి మాట్లాడటం.. నొప్పించిన వారిని సైతం వినమ్రతతో వ్యవహరించటం లాంటివి గతంలో భారతదేశ విదేశాంగ పాలసీగా ఉండేవి. గతంతో పోలిస్తే.. వర్తమానంలో మార్పు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. గతంలో ప్రాశ్చత్య దేశాలు మనపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే మౌనంగా భరించేటోళ్లం. ఏమైనా అంటే.. ఇంకేమైనా అవుతుందేమోనన్న భయం.. బెంగ.. బెరుకు ఉండేవి. కానీ.. పరిస్థితి ఇప్పుడు అలా లేదు. అందుకు తాజాగా జర్మనీలో జరిగిన భద్రతా సమావేశంలో పాల్గొనే కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తన అభిప్రాయాల్ని స్పష్టంగా చెప్పేశారు. ప్రాశ్చత్యదేశాలు కాస్త దిగాలన్న ఆయన.. వారి తీరుపై విమర్శలు చేసేందుకు అస్సలు తగ్గలేదు. ఆ మాటకు వస్తే.. ఓరేంజ్ లో ఏసుకున్నారనే చెప్పాలి. ప్రపంచ వేదికల మీద ఈ మాత్రం ధైర్యం ప్రదర్శించటం అభినందనీయమనే చెప్పాలి.ప్రజాస్వామ్యంపై ప్రాశ్చాత్య దేశాలు అనుసరిస్తున్న రెండు నాల్కుల ధోరణిపై తన అభిప్రాయాల్ని కుండబద్ధలు కొట్టారు జైశంకర్. ప్రాశ్చాత్య దేశాలకు చెందిన ప్రజాస్వామ్య విధానాలను మాత్రమే ఆ దేశాలు అనుసరిస్తున్నాయని.. అదే సమయంలో ప్రజాస్వామ్య విరుద్ధమైన భావాలను వర్ధమాన దేశాలపై ఎగదోస్తున్న వైనాన్ని తప్పు పట్టిన ఆయన.. "ప్రజాస్వామ్యంలో భారత్ అనుసరిస్తున్న విధానం ప్రపంచంలోని పలు దేశాలకు అనుసరించేందుకు వీలుగా ఉంది. వర్ధమాన దేశాల్లో విజయవంతమైన నమూనాలను ప్రాశ్చాత్యదేశాలు అనుసరించేందుకు వీలుగా కిందకు దిగి రావాలి. ఇప్పటికీ మాదే సరైన ప్రజాస్వామ్యమని ప్రాశ్చత్య దేశాలు భావిస్తున్నాయి. ఇతరులది తక్కువని భావిస్తున్నారు. ఈ తీరు తప్పు. చారిత్రకంగా చూస్తూ భారత సమాజం అందరినీ ఆమ్వానిస్తుంది. ఎన్ని సవాళ్లు ఎదురైనా ప్రజాస్వామ్య వ్యవస్థగా మనుగడ సాగిస్తోంది" అని వ్యాఖ్యానించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలోని మంచీచెడులపై విశ్లేషనకు కొందరు స్వయం ప్రకటిత మేధావులు వస్తున్నారని.. అసలు వారితోనే సమస్యగా జైశంకర్ మండిపడ్డారు. ఇలాంటోళ్లు ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయరని.. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎలాంటి ప్రయత్నం చేయరన్న ఆయన.. "ఇలాంటి వారు సలహాలు ఇస్తుంటారు. సమాజంలో అణచివేతకు గురైన వారికి న్యాయం చేయటం ప్రాశ్చత్యులు ఎలాంటి విధానాల్ని అనుసరించారు? ఇదే భారత్ కు వచ్చేసరికి విమర్శలు చేయటం ద్వంద్వ నీతికి నిదర్శనం. ప్రాశ్చాత్య ప్రజాస్వామ్య వ్యవస్థలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో ప్రజాస్వామ్య విజయాలను గుర్తించాలి. వాటిని తమ దేశ వ్యవస్థల్లో భాగం చేసుకోవాలి" అంటూ సూటిగా సుత్తి లేకుండా చెప్పేశారు.ఈ సందర్భంగా రష్యా నుంచి చమురు కొనుగోలును ప్రస్తావించారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య యుద్ధం నడుస్తున్న వేళ.. భారత్ తన చమురు అవసరాల్ని రష్యా నుంచి కొనుగోలు చేయటాన్ని పలు ప్రాశ్చాత్య దేశాలు తప్పు పట్టాయి. దీనికి సమాధానాన్ని ఈ వేదిక నుంచి ఇచ్చిన కేంద్ర మంత్రి జైశంకర్.. "రష్యాపై ఆంక్షలున్నా భారత్ అక్కడి నుంచి చమురు కొనుగోలు చేసింది. ఈ విధానంతో అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకుండా చూశాం. భారత్ లో ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎలాంటి ప్రమాదేశం లేదు. ఎలాంటి వివక్ష లేకుండా 80 కోట్ల మందికి రేషన్ అందుతోంది. భారత రాజకీయాలను ఆశావహ ద్రక్పథంతో చూస్తున్నాం. గత ఏడాది మా దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 70 కోట్ల మంది స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఇది భారత ప్రజాస్వామ్య విజయం" అంటూ భారతదేశం గురించి..

# ఢిల్లీలో దారుణం.. 18 మంది మృతి.. ప్రధాని దిగ్భ్రాంతి!

**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో దారుణం చోటు చేసుకుంది. కుంభమేళాకు వెళ్లే ప్రాయాణికులు పోటెత్తడంతో శనివారం రాత్రి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 18 మంది మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు! మృతుల్లో 11 మంది మహిళలు, నలుగురు చిన్నారులున్నారని అంటున్నారు! ఈ ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అవును... శనివారం రాత్రి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట జరిగింది. 14, 15 ఫ్లాంట్ ఫామ్ లపై ఈ దుర్ఘటన జరిగింది. ఈ నేపథ్యంలో... ఈ ఘటనపై రైల్వే శాఖ అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించింది. మరోపక్క తొక్కిసలాటలో మరణాలు చోటు చేసుకున్నట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధృవీకరించారు.
ఈ సందర్భంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్... తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేశామని.. అనూహ్య రద్దీ కారణంగా తొక్కిసలాట జరిగినట్లు వెల్లడించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం... రైల్వే అధికారులు ప్రయాగ్ రాజ్ కోసం ప్రతీ గంటకు సుమారు 1,500 జనరల్ టిక్కెట్లను జారీ



చేస్తున్నారు!ఈ నేపథ్యంలో ఈ ఘటనపై జాతీయ మీడియా నివేదిక ప్రకారం... శనివారం రాత్రి ప్రయాగ్ రాజ్ కు వెళ్లే రైలు ఎక్కడానికి వందలాదిమంది ప్రయాణికులు 14వ ఫ్లాట్ ఫామ్ వద్ద వేచి ఉండగా.. అదే సమయంలో న్యూఢిలీ టు దర్భంగాకు నడిచే స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్ లో ఎక్కడానికి పక్కనే ఉన్న 13వ ఫ్లాట్ ఫామ్ వద్ద కూడా పెద్ద సంఖ్యలో ప్రయాణికులు గుమిగూడారు!అయితే... ఈ స్వతంత్ర సేనాని ఎక్స్ ప్రెస్ ఆలస్యంగా అర్ధరాత్రి బయలుదేరేలా షెడ్యూల్ చేయబడిందట. దీంతో.. ఆ ప్రయాణికులంతా ఫ్లాట్ ఫామ్ పైనే ఉండిపోయారు. మరోపక్క అదనపు టిక్కెట్ల అమ్మకాల ఫలితంగా 14వ ఫ్లాట్ ఫామ్ లో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరగడం ప్రారంభమైంది. ఈ సమయంలో నిలబడటనికి కూడా ఖాళీ లేకుండా పోయిందని చెబుతున్నారు.సరిగ్గా ఈ సమయంలో... రాత్రి 10 గంటల ప్రాంతంలో రైల్వే అధికారులు ఫ్లాట్ ఫామ్ 16 నుంచి ప్రయాగ్ రాజ్ కు ప్రత్యేక రైలును ప్రకటించారు.. దీంతో ఫ్లాట్ ఫామ్ 14లో జనరల్ టిక్కెట్ కలిగి వేచి ఉన్న ప్రయా ణికులు ఫుట్ ఓవర్ బ్రిడ్జి దాటి 16వైపు పరుగెత్తారు.. ఈ సమయంలో ఓవర్ బ్రిడ్జిపై కూర్చున్న ప్రయాణికులను తొక్కా రని.. ఈ సమయంలో తొక్కిసలాట జరిగిందని అంటు న్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఉత్తర రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పీఆర్వో) హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్... ఈ ఘటన జరిగిన సమయంలో పాట్నాకు వెళ్తున్న మగధ ఎక్స్ ప్రెస్ ఫ్లాట్ ఫామ్ 14పై నిలబడి ఉండగా.. జమ్మూకు వెళ్తున్న ఉత్తర సం పర్క్ క్రాంతి ఫ్లాంట్ ఫామ్ 15పై ఉంది. 14 నుంచి 15వరకూ వస్తున్న ఒక ప్రయాణికుడు జారి మెట్లపై పడిపోయాడు.. ఈ సమయంలో తొక్కిసలాట జరిగింది అని తెలిపారు!

# బడ్జెట్ సెషన్ అదే చేస్తారా జగన్ ?



**అమరావతి:** బడ్జెట్ సెషన్ కి కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ఈ నెల 24 నుంచి ఏపీలో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తి స్థాయి బడ్జెట్ ని పెడుతున్న సందర్భం ఇది. 2025-2026 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి కూటమి ప్రభుత్వం ఎంత బడ్జెట్ పెడుతుంది అన్నది ఆసక్తికరంగా ఉంది.ఇదిలా ఉంటే ఈసారి బడ్జెట్ సెషన్ కి వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ వస్తారా అన్నది మరో చర్చగా ఉంది. జగన్ హాజరు కావాలని ఒక వైపు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరో వైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ క్రిష్ణం రాజు పిలుస్తున్నారు అదే టైం లో వైసీపీ ఎమ్మెల్యేలు కనుక స్పీకర్ అనుమతి తీసుకోకుండా సభకు అరవై రోజుల పాటు గైర్ హాజరు అయితే కచ్చితంగా వారి మీద అనర్హత వేటు పడుతుందని స్పష్టంగా చెబుతున్నారు.ఈ నేపథ్యంలో వైసీపీ ఏ విధంగా ఆలోచిస్తుంది అన్నది కూడా ఒక హాట్ టాపిక్ గానే ఉంది. ఇవన్నీ పక్కన పెడితే ఈ నెల 24న ఏపీ బడ్జెట్ సెషన్ గవర్నర్ స్పీచ్ తో మొదలవుతుంది. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆయన ప్రభుత్వం గత ఎనిమిది నెలలలో చేసిన కార్యక్రమాలను చెబుతారు.ఆ విధంగా సంప్రదాయం ప్రకారం గవర్నర్ చేసే ప్రసంగానికి అంతా హాజరు కావాల్సి ఉంటుంది. దాంతో మొదటి రోజు గవర్నర్ ప్రసంగం తరువాత సభ వాయిదా పడుతుంది. ఆ తరువాత బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం ఉంటుంది. అక్కడ ఎన్ని రోజులు సభను జరపాలని నిర్ణయం తీసుకుంటారు.అలా పూర్తి స్థాయి సమావేశాలు మొదలవుతాయి. ఇకపోతే గవర్నర్ ప్రసంగానికి వైసీపీ హాజరవుతుంది అని అంటున్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక మొదటి అసెంబ్లీ సెషన్ కి గవర్నర్ వచ్చి ప్రసంగం చేసారు. అపుడు కూడా వైసీపీ సభ్యులు సభకు హాజరయ్యారు. ఈసారి కూడా అదే విధానం జగన్ పాటించే వీలు ఉంది అని అంటున్నారుఆ తరువాత సభకు రాకపోయినా ఇబ్బంది ఉండదని అంటున్నారు. మళ్ళీ శీతాకాల సమావేశాల వరకూ అసెంబ్లీ సెషన్ కి రాకపోయినా అనర్హత వేటు అన్న ప్రసక్తి ఉండదని అంటున్నారు. వయా మీడియాగా ఉన్న ఈ మార్గాన్ని వైసీపీ ఎంచుకుంటుందని అంటున్నారు.అదే సమయంలో బడ్జెట్ సెషన్ కి తాను రాకుండా తన పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను పంపించే ఆలోచన కూడా జగన్ చేసే అవకాశాలు ఉన్నాయని మరో చర్చ సాగుతోంది. ఇక చూస్తే బడ్జెట్ సెషన్ కి కూడా వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కాకపోతే వైసీపీ ఎమ్మెల్యే మీద సీరియస్ యాక్షన్ దిశగా కూటమి ప్రభుత్వం ఆలోచించే చాన్స్ ఉంటుందని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# ఎర్ర బుక్కు ని తట్టుకోవడం కష్టమేనా ?

**అమరావతి :** రెడ్ బుక్ తెలుగులో ఎర్ర బుక్. ఇది మొదట్లో నారా లోకేష్ యువ గళం సందర్భంగా పరిచయం చేసిన మాట. అప్పట్లో ఎర్ర బుక్ ఏంటో అని అంతా అనుకున్నారు. కానీ ఇపుడు ఏపీలో ఎర్ర బుక్ గురించే అతి పెద్ద చర్చగా ఉంది. ఎర్ర బుక్ రాజ్యా ంగం అని వైసీపీ నిత్యం స్మరిస్తోంది. పొరుగు రాష్ట్రంలో దీనిని స్ఫూర్తిగా తీసుకుని అక్కడ నేతలు పింక్ బుక్ అని అం టున్నారు.ఏపీలోనే వైసీపీ నేతలు కూడా తామూ ఒక బుక్ రాస్తా మని చెబుతునారు. ప్రజలు కూడా కూటమి అరాచకాల మీద బుక్ రాయాలని కోరుతున్నారు. ఇలా ఇంతలా ఇన్నేసి బుక్స్ రాయించేలా చేసింది రెడ్ బుక్. ఇది ఇంతలా పాపులర్ అవు తుందని తాను కూడా అనుకోలేదని ఆ మధ్యన దావోస్ టూర్ లో మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు



కూడా.ఇదిలా ఉంటే రెడ్ బుక్ అన్నది ప్రజలకు చెప్పే అమలు చేస్తున్నామని లోకేష్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను 90 దాకా బహిరంగ సభలలో రెడ్ బుక్ ని చూపించి ప్రజల మధ్యనే ఈ విషయాలు చెప్పాను అన్నారు. తమను అప్పటి వైసీపీ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వారి చేసిన అరాచకాల మీద తాము అధికా రంలోకి వచ్చిన వెంటనే చట్ట ప్రకారం న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పామని అన్నారు.ఇపుడు వల్లభనేని వంశీ ఒక దళితుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో అరెస్ట్ అయ్యారని తొం దరలో అనేక వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే రెడ్ బుక్ లో రాసుకున్న అక్రమాలు చేసిన అధి కారులు నేతల విషయంలో చట్టపరమైన చర్యలు తప్పవని లోకేష్ స్పష్టమైన వైఖరితో ఉన్నారు.

# గడ్డి మందు తాగి మరో యువరత్నం మృతి

**శంకరపట్నం / ఫిబ్రవరి 16** గడ్డి మందు త్రాగి యువకుడు మృతి చెందిన ఘటన శంకరపట్నం మండలంలో చోటుచేసుకుంది. కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి తెలిపిన వివరాల ప్రకారం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పడిగ మధు వీరయ్య వయస్సు(33) కులం ఆరే గత సోమవారం సాయంత్రం ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స నిమిత్తం కరీంనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో తరలించామని తెలిపారు,చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మరణించినట్లు తన భార్య పడిగ గీత తన భర్త ఆన్లైన్లో బెట్టింగ్లు కడుతూ గేమ్ ఆడి అప్పులు చేశాడని అప్పులు తీర్చే క్రమంలో ఆత్మహత్యకు పాల్పడి కనపడకుండా పోయాడని తన భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు.

# అమరచింతలో ముగిసిన రాజవల్లి దర్గా ఉర్సు ఉత్సవాలు

## ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఖాదర్ గోరి....



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 16**
అమరచింత మండల కేంద్రంలో రాజవల్లి ఉత్సవాల్లో ఆల్ ఇండియా కృష్ణా మహేష్ బాబు ఫ్యాన్స్ జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాల్లో ప్రతి సంవత్సరం గత 20 సంవత్సరాల నుండి అన్నదాన కార్యక్రమం చేపట్టిందామని అందులో భాగంగానే ఎవరైనా నిరుపేద కుటుంబాలకు సంబంధించిన వికలాంగులు ఉన్నట్లయితే ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు ఉత్సవాల్లో 20 మందికి ఉర్సు కమిటీ ఏర్పాటు చేసిన 20 మంది సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తానని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రఫిక్ మహమూద్ అక్బర్ టాపిక్ తో పాటు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆత్మకూరు అమరచింతల్లో సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీకి ఘన సన్మానం

**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 15** ఆత్మకూర్ అమరచింత మండలాల్లో సిపిఎం పార్టీ కార్యదర్శి జాన్ వెస్లీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వామపక్ష



పార్టీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు పట్టణ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బాణాసంచార కాలుస్తూ పూలమాల సాగివాలతో ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులతోపాటు ప్రజాసంఘాలు ఉద్యమకారులు ఆయనను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కల్లుగీత డిపార్ట్మెంట్ చైర్మన్ టి పి సి సి అధికార ప్రతినిధి కేషన్ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ ఆయన చిన్నప్పటి నుంచి ప్రజా ఉద్యమాల్లో పాల్గొని గల్లి నుంచి దిల్లి దాకా ఆయన ఉద్యమించారని ఆయన ఉద్యమాలను గుర్తించి అధిష్టానం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు మహమూద్ విజయ్ రాములు జివిస్ గోపి అజయ్ మోష రాబర్ట్ రాజు కొత్తకోట నాగరాజు వామపక్ష పార్టీలో వివిధ శాఖల్లో పని చేస్తున్న నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# జిల్లా లో సోమవారం విద్యాసంస్థలకి లోకల్ హాలిడే

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి :** దురాజ్ పల్లి పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థలకు సోమవారం లోకల్ హాలీడే గా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.



# ప్రజాపాలన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్

**శంకరపట్నం/ఫిబ్రవరి 16** ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామాజిక ఆర్థిక రాజకీయ విద్య కులగణలో పాల్గొనని వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో ఈ నెల 16 నుండి 28 వరకు తమ వివరాలు తెలపవచ్చని పేర్కొన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 040 21111111 కి ఫోన్ చేసినా సర్వేయర్ ని ఇంటికి పంపించి సమాచారం సేకరిస్తామని పేర్కొన్నారు.

# ఇక కాంగ్రెస్ మరింత బలోపేతం

## మీనాక్షి నటరాజన్ నియామకంపై కవ్వంపల్లి హర్షం



**శంకరపట్నం/ ఫిబ్రవరి 16** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ నియామకంపై ఆ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.మీనాక్షి నటరాజన్ నియామకంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజాన్ని అందిస్తుందని ఆమె అనుభవం, నాయకత్వం ద్వారా రాష్ట్రంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులంతా పార్టీ కొత్త ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ కు పూర్తి సహకారం అందించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# గొల్లగట్టును రాష్ట్ర పండుగగా గుర్తించాలి

## మన సాంస్కృతిక చరిత్రను కాపాడుకోవాలి - ఇది గొల్ల గట్టు (పెద్దగట్టు) జాతర చరిత్ర








**సూర్యాపేట :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే యాదవుల(గొల్ల) చారిత్రక సాంస్కృతిక సంపదైన గొల్లగట్టు జాతర 16బి02బి2025 నుండి 20బి02బి2025 వరకు జరగనుంది.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారక్క జాతర తరువాత జరిగే అతిపెద్ద జాతర గొల్లగట్టు. ఇదేకాకుండ సమ్మక్క సారలక్కతో పాటు గొల్లగట్టు లింగన్న పురాణాలు సృష్టించిన దేవతలు కాకుండ భూమిపై పుట్టిపెరిగి ఆరాధ్యులుగ నిలిచిన చారిత్రక మానవ మాత్యులు.తెలంగాణలో దైవాలుగ కొలువబడుతున్న బీరప్ప,మల్లన్న, వీరన్న,గొల్లగట్టు లింగన్నలు పశుకాపరులుగ జీవించిన చారిత్రక వీరులు.ముఖ్యంగా గొల్లగట్టు లింగమంతులను యాదవులే కాక అన్ని శ్రామిక ఉత్పత్తి కులాలు తమ ఇంటి దైవంగ కొలుచుకుంటారు.అయితే ఇప్పటివరకు భారతదేశంలో ఆధిపత్య దోపిడి వర్గాల చరిత్రే చరిత్రగ లిఖించబడింది కానీ శ్రామిక ఉత్పత్తి కులాల జీవనాలు చరిత్రకు ఎక్కలేదు.భిన్నంగా ఇప్పుడు మనం శ్రామికుల జీవనం,ఉత్పత్తి సాధనలు,ఉత్పత్తి విధానాలు,వారి సంస్కృతిని వాటి పరిస్థితులను మన చరిత్రగ రాసుకోవలసిన అవసరం ఉన్నది. సూర్యాపేట జిల్లా కేంద్రానికి అతి సమీపంలో గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర మాఘమాసంలో అత్యంత వైభవంగ సాగుతుంది.ఈ జాతరకు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రల నుండి కూడ భక్తులు 'ఓ లింగ' అని లింగన్నను తలుచుకుంటు లక్షలాదిమందిగ తరలివస్తారు.ఇక్కడి స్థల చరిత్ర ప్రకారం లింగన్న మానవాతీత శక్తులు కలిగిన పశుకాపరిగా ఉంటూ ప్రకృతి వైపరీత్యాలనుండి కరమృగాల దాడుల నుండి పశువులని కాపాడే వాడని చెప్తుంటారు.స్థానిక పశుకాపరులు ఉండ్రుగొండ సమీపంలో ఉన్నటువంటి పెద్దగుట్టు మీద పశువులను మేపుతుండేవారు.ఆ సమయంలో పశువులపై దాడికి వచ్చిన కరమృగాలను ఎదుర్కుంటు వెళ్లిన లింగన్న మాయమై అక్కడే దైవంగా వెలిశాడని యాదవుల నమ్మకం.అలా మాయమైన లింగన్నను స్థానిక పశుకాపరులు 'ఓ లింగ' అని తలుచంకుంటు పెద్దగుట్ట ఎక్కి జాతరను ప్రారంభించారు.ఉండ్రుగొండ పెద్దగుట్టు ప్రాంతం పెద్ద కోటదుర్గం,దట్టమైన అడవులతో నిండి ఉండడంతో పాటు జాతర సమయంలో ఒక గర్భిణికి జరిగిన ప్రమాదం కారణంగ ప్రస్థుతం దురాజ్‌పల్లి సమీపంలో ఉన్న పాలశెర్లయ్య గుట్టమీదికి జాతర మారినట్టు చెప్పుకుంటారు.దురాజ్‌పల్లి గ్రామానికి సమీపంలో ఉన్న కేసారం గ్రామ యాదవులు అక్కడ హక్కుదారులుగ ఉండి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జాతరను జరిపిస్తుంటారు.జాతరకు రెండు వారాల ముందు దిష్టిపూజ కొరకై తొర్రూరు సమీపాన చీకటాయిపాలెం నుండి గ్రామ బైకాని వారు దేవర పెట్టెను అత్యంత వైభవంగా కేసార గ్రామానికి తరలిస్తారు.దిష్టిపూజ రోజున ఆ గ్రామ యాదవులైన మెంతబోయిన,మున్న మరియు గోర్ల వంశీయులతో పూజలందంకున్న దేవర పెట్టెను ఆటాపాటలతో సాంప్రదాయ బేరీలు,గజ్జెలు,దుస్తువులను ధరించి గుట్ట మీదకు చేరుకుంటారు.దిష్టిపూజ పూర్తి అయిన రెండవ ఆదివారం రోజున ప్రారంభం అయిన జాతర సాంప్రదాయకంగ ఐదు రోజులు కొనసాగుతుంది.జాతర ప్రారంభానికి ముందే సూర్యపేటలోని హక్కుదారులైన యాదవ వంశస్తులు మకరతోరణాన్ని గొల్లగట్టుకు చేరుస్తారు.అదేవిధంగా కాసింపేట యాదవులు పసిడి కుండను



జాతరకు ముందే చేర్చి లింగమంతుల స్వామి ఆలయంపై చివరి రోజు వరకు వుంచుతారు.ఈ ఐదు రోజుల పాటు జాతర యాదవుల సాంప్రదాయ వేషాధారన,బేరీలు,గజ్జెల లాగులు మందగంపల ప్రదర్శన,తడిబట్ట తానాలు,ఒకపొద్దు బోనాలు,కతార్ల ప్రదర్శన,చంద్ర పట్నం,గండ దీపం,గదా శూలం,జాగిలాల ఆటలతో అంగరంగ వైభవంగ జరుగుతుంది

**యలమంచలి గంగమ్మ,ఆగుమంచి**
లింగమంతుల జాతరలో లింగన్న,మాణిక్యమ్మ,చౌడమ్మలతో పాటుగ యలమంచలి గంగమ్మ యాదవ రాజ్యం చివరి పాలకురాలైన ఆగుమంచిలు పూజలందుకుంటారు.కాటమరాజు పూర్వికులైన వలురాజు,పెద్దిరాజు(కాటమరాజు తండ్రి),పోలురాజులు విశాఖపట్నం సమీపంలో ఉన్న యలమంచలి కేంద్రంగా రాజ్యాన్ని పరిపాలించారు.తరువాత కాలంలో అయితమరాజు (పోలురాజు కుమారుడు) ప్రస్తుత ఖమ్మం జిల్లా పాలేరు సమీపంలోని ఉర్లుకొండ కేంద్రంగ మరో రాజ్యాన్ని స్థాపించాడు.దీనిని తమ పూర్వికులు పరిపాలించిన యలమంచలి పేరుతో పిలుసుకున్నారు.ఈ ఉర్లుకొండ యలమంచలి గొల్లగట్టుకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.కాటమరాజు పట్టాభిషేకం కూడ ఉర్లుకొండ యలమంచిలోనె జరిగినట్టు కనకబండి మోహన్‌రావు పేర్కొన్నారు..అంతేకాదు అయితమరాజు,కరియావుల రాజులు ఓరుగల్లు బేతాలుడుతో యుద్ధం చేసినప్పుడు ఉర్లుకొండ యలమంచలి నుండే వెళ్ళినట్టు తన పరిశోధనలో తెలిపారు.ఇప్పటికీ దీని చుట్టుపక్కల యలమంచలి గంగమ్మ జాతరలు జరుగుతుండడం గమనార్హం.ఇందులో భాగంగానే గొల్లగట్టుపై చౌడమ్మ ఆలయంలో యలమంచలి గంగమ్మ పూజలందుకుంటుదని యాదవుల నమ్మకం.

యాదవ మహారాణి ఆగుమంచి పోలురాజు సిరిదేవిల కూతురు.అన్న కాటమరాజు పిలుపు మేరకు అయితమరాజు యర్రగడ్డపాడు యుద్ధానికి వెలుతున్న సమయంలో దొనకొండ రాజ్యాన్ని సోదరి ఆగుమంచి చేతిలో పెట్టినట్టు తెలుస్తున్నది.తల్లి సిరిదేవి,వదిన వీరగంగ(కాటమరాజు భార్య) సహాయంతో ఆగుమంచి దొనకొండ రాజ్యాన్నేలింది.ఆగుమంచి రాజ్యమేలినట్టుగ గంగదొనకొండలో ఉన్న ఆగుమంచి బావి,ఆగుమంచి పాదాలు,సతీసహగమన ఛాయా చిత్రాలు సజీవ సాక్ష్యాలు.యాదవ రాణి ఆగుమంచి అత్యంత ధైర్యసాహసురాలు, సౌందర్యవతి కూడ.యర్రగడ్డపాడు యుద్ధంలో అన్నలకు విజయం కలగాలని ఆగుమంచి శివపూజలు చేసింది.యాదవ కాంతల చేత యలమంచలిగంగ బోనాలు చేయించింది,గంగకు పాలు పోస్తుంటె అవి ఎర్రని రక్తంగ మారడం యర్రగడ్డపాడు యుద్ధంలో అన్నలకు ఆపద సూచికగా భావించింది.యుద్ధంలో యాదవ వీరులు, సైన్యాలు ఆగుమంచి భర్త పుత్తమరాజు(కొమరమ్మ కుమారుడు) వీర మరణం పోందారని తెలిసిన తరువాత తమకున్న సిరి,సంపదలను రాజ్యంలోని ప్రజలకు పంచిపెట్టింది.తమ వంశ కీర్తిని నలుమూలల చాటడానికి యాదవ ఆశ్రిత కులాలను సృష్టించి చివరకు ఆగుమంచి యాదవ రాణులతో పాటుగా సతీసహగమనం చేసుకునట్టు తెలుస్తన్నది.ఒకవైపు లింగన్న ఉత్పత్తి శక్తిగ మరోవైపు పశుకాపరులుగ మరియు రాజ్యపరిపాలకులుగ ఉన్న కాటమరాజు వంశస్తులైన యాదవ వీరులు ఒకేదగ్గర పూజలందుకోవడం ఈ గొల్లగట్టు జాతర ప్రత్యేకం.

ఇంతటి వైవిధ్యం కలిగిన జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగ గుర్తించాల్సిన అవసరం ఉన్నది.జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరవుతున్నప్పటికి ప్రభుత్వం వసతులపైన సరైన దృష్టి పెట్టకుండ తాత్కాలిక ఏర్పాట్లకు పరిపితమవుతుంది.రాష్ట్రంలో రెండవ పెద్ద జాతర అయిన గొల్లగట్టుకు ప్రభుత్వం కేవలం ఐదు కోట్లు కెటాయించడం యాదవులను విస్మరించడమే.వెంటనే ప్రభుత్వం జాతరకు అధిక నిధులు కెటాయించి,శాశ్వత వసతులను కల్పించాలి.

# ఐనాపూర్ గ్రామంలో పడకేసిన పారిశుద్ధ్యం

- మొరిలు నిండి రోడ్ల పై పారుతున్న మురుగు నీరు
- గ్రామంలో మురికి నీటి కుంపటిగా కాలనీలు
- వ్యాధులు ప్రబలుతాయని ప్రజల్లో ఆందోళన
- అస్తవ్యస్తంగా మారిన జీపీ వ్యవస్థ
- గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉన్నట్టా లేనట్టా

**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 16 పరిగి :** గ్రామ సర్పంచ్ ల పదవి కాలం ముగియడంతో పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది.వారి పదవీ కాలం ముగిసి ఏడాది కాలం పూర్తవుతున్నప్పటికీ గ్రామపంచాయతీలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిశుభ్రంగా ఉంచేందుకు పూర్తి బాధ్యతలను ప్రత్యేక అధికారులకు పంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పినప్పటికీ వారు మాత్రం సమయపాలన పాటించకుండా గ్రామంలో పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నారు.సూచ తప్పకుండా గ్రామపంచాయతీలను సందర్శించి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే బాధ్యత గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ఉన్నప్పటికీ వారు మాత్రం గ్రామానికి వెళ్ళేది లేదు ఆ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిశీలించిన దాఖలు లేవంటున్న గ్రామ ప్రజలు.ప్రత్యేక అధికారి తరహాలోనే గ్రామపంచాయతీ కార్యదర్శి పని తీరు సమయపాలన లేకుండా గ్రామపంచాయతీకి రావడం గ్రామంలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలు పట్టించుకోకపోవడం తనకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నట్టు సమాచారం గ్రామపంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రధానమైన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెప్తున్నప్పటికీ గ్రామస్థాయి అధికారులు మాత్రం ఎలాంటి చలనం లేకపోవడం గమనార్హంగా మారింది.

**- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ :** వికారాబాద్ జిల్లా దోమ మండలం అయినా పూర్ గ్రామంలో పారిశుధ్యం పడకేసింది.గ్రామంలో







పారిశుధ్యం అధ్వానంగా మారటంపై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా

మారింది. గత కొన్ని రోజులుగా డ్రైనేజీ క్లీన్ చేయకపోవడంతో మురుగు నీరు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయి రోడ్లపై పారుతూ దుర్వాసన వెదజల్లుతుందంటూ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారం మురిగి దుర్వాసన వెదజల్లడంతో ఇరువైపుల నివాసం ఉంటున్న ప్రజలు ఇంట్లో తినలేక ఉండలేకపోతున్నామంటూన్నారు.ఇట్టి సమస్యను పరిష్కరించాలని ప్రత్యేక అధికారికి గ్రామపంచాయతీ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినప్పటికీ ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు అంటూ గ్రామస్తులు తెలిపారు.

**- గ్రామంలో నీటి కొరతతో ప్రజల ఇబ్బందులు** గ్రామానికి సరైన సమయానికి మిషన్ భగీరథ నీరు రాక తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామ సర్పంచ్ హాయంలో గ్రామానికి పుష్కలంగా తాగు నీరు వచ్చినప్పటికీ గ్రామానికి ప్రత్యేక అధికారులను నియమించినప్పటినుండి నీటి కొరత ఎందుకు వస్తుందంటూ..అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్తులు,ఒకవేళ ఎప్పుడైనా మిషన్ భగీరథ నీరు వదలాలనుకుంటే సమయపాలన పాటించకుండా గ్రామస్తులు లేని సమయంలో నీరు వదలడంతో ఆ వచ్చిన కాస్త నీరు సైతం వృధాగా పోతున్నాయి అంటున్నారు. ఇదివరకు ఉదయం నీరు వదిలేవారు అప్పుడు ఎలాంటి సమస్య లేదు ప్రత్యేక అధికారులను నియమించినప్పటి నుండే సమయపాలన లేకుండా నీళ్లు వదులుతున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
ఇలాంటి ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఆ గ్రామానికి వెళ్లి అట్టి సమస్యలను పరిశీలించిన దాఖలు లేవంటున్న గ్రామస్తులు, ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు, అయినా పూర్ గ్రామ పంచాయతీ పై దృష్టి సారించి మోరీలలో పేరుకుపోయిన చెత్తను తొలగించి సరైన సమయానికి మిషన్ భగీరథ నీరు వదిలే విధంగా గ్రామంలో ఇతర ఏ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రూ.200 కోసం పోలీస్ తో పోరాడిన ఆర్మీ మ్యాన్



**ఢిల్లీ:** అభివృద్ధి చెందుతున్న భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల గురించి చాలా మంది చాలా చెబుతారనే సంగతి తెలిసిందే. అయితే... వీటితో పాటు ప్రభుత్వ అధికారుల దోపిడీ కూడా ఒక కారణమని స్వీయానుభవం ఉన్న వారు నొక్కి చెబుతుంటారు. ఈ క్రమంలో తాజాగా ఓ పోలీసుతో రూ.200 కోసం పోరాడిన ఆర్మీ మ్యాన్ కి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.అవును... నెట్టింట ఓ వీడియో వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసినవారు తమ ఆగ్రహాన్ని కామెంట్స్ సెక్షన్ లో చూపిస్తున్నారు. ఇలాంటి వాటిని తీవ్రంగా ఖండించాలని చెబుతున్నారు. అదనపు డబ్బులు వసూలు చేస్తున్న పోలీసుపై పోరాడిన ఆర్మీ మ్యాన్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. అసలు ఏమి జరిగిందనేది ఇప్పుడు చూద్దామ్...!తాజాగా వైరల్ అవుతోన్న వీడియో... ఒక పోలీసు, ఒక ఆర్మీ మ్యాన్, ఒక పౌరుడికి మధ్య జరుగుతున్న పోరాటానికి సంబంధించినది. ఈ ఘటనలో రైలులోని ఓ పోలీసు.. ప్రయాణికుడి నుంచి రూ.200 అడిగాడు. దీంతో... ఆర్మీ మ్యాన్ రియాక్ట్ అయ్యారు. ఆ డబ్బులు ఇచ్చినందుకు ఆ వ్యక్తిని తిట్టడంతో పాటు పోలీసును ప్రశ్నించాడు.ఈ సమయంలో... అదనపు డబ్బులు వసూల్ చేస్తున్న పోలీసుకు - ఆర్మీ మ్యాన్ కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. దీనిపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఈ సందర్భంగా... సదరు ఆర్మీ మ్యాన్ కు మద్దతుగా నిలబడుతున్నారు.ఈ సందర్భంగా స్పందించిన ఓ యూజర్... సదరు సైనికుడికి సెల్యూట్ అని చెబుతూ.. అలాంటి పోలీసులే ఈ సమాజానికి చీడ పురుగులు అని కామెంట్ చేయగా... ఈ తరహా వేదింపులకు ముగింపు ఎప్పుడో? అని మరొకరు స్పందించారు.

# రూ.50వేలకు కక్కుర్తి పడినోడికి రూ.100 కోట్ల ఆస్తులా?



**కరీంనగర్ :**ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.100 కోట్లు. ఇంత భారీగా సంపద ఉన్నోడు ఏం చేస్తాడు. భారీ ఆస్తితో పాటు.. మాంచి ఉద్యో గం ఉండటానికి మించిన లక్ ఇంకేం ఉం టుంది. కానీ.. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు.. వంద కోట్ల రూపాయిలకు ఆస్తి ఉన్నప్పటికీ.. కాసుల కక్కుర్తితో వ్యవహరించే ఒక అధికారి తీరు ఇప్పుడు సంచలనంగా మారింది. విద్యుత్ శాఖలో హాట్ టాపిక్ గా మారిన సదరు అధికారి భాగోతం ఇప్పుడు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు.రెండు రోజుల క్రితం గచ్చిబౌలిలో విద్యుత్ శాఖ ఏడీఈగా వ్యవహరిస్తున్న సతీశ్ రెడ్డి రూ.50వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి అడ్డంగా దొరికిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అతడి ఆస్తిపాస్తుల గురించి.. బ్యాంక్ అకౌంట్లు.. అందులో ఉన్న డబ్బుల గురించి ఏసీబీ అధికారులు విచారించటం మొదలు పెట్టారు. శుక్రవారం మొదలైన సోదాలు శనివారం వరకూ సాగాయి. ఈ సందర్భంగా కళ్లు చెదిరే వాస్తవాలు వెలుగు చూసినట్లుగా చెబుతున్నారు.సదరు అధికారికి దగ్గర దగ్గర రూ.100 కోట్లకు పైనే ఆస్తులు ఉన్నట్లుగా లెక్క తేల్చారు. ఆ ఆస్తులు హైదరాబాద్ మహానగరంలోనే కాదు.. రంగారెడ్డి.. కరీంనగర్ జిల్లాల్లోనూ ఉన్నట్లుగా గుర్తించారు. కరీంనగర్ జిల్లాలో 22 ఎకరాల వ్యవసాయ భూమి.. ఓపెన్ ప్లాట్లు.. విల్లా.. భవనాలు ఉన్నట్లుగా గుర్తించిన అధికారులు.. వీటి మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైనే అని తేల్చారు. ఏడీఈ ఇంట్లో ఈ భూముల పత్రాలు.. బంగారం.. నగదు స్వాధీనం చేసుకున్నారు.

సోదాల అనంతరం ఆయన్ను రిమాండ్ కు తరలించారు. ఈ నేపథ్యంలో కస్టడీకి తీసుకొని విచారిస్తే మరిన్ని వాస్తవాలు వెల్ల డవుతాయని భావిస్తున్నారు. ఏమైనా.. వంద కోట్ల రూపాయిలు ఆస్తులు ఉన్న తర్వాత కూడా డ బ్బు కోసం కక్కుర్తి పడే ఇతడి వ్యవహారం ఇప్పుడు షాకింగ్ గానే కాదు.. సంచలనంగా మారింది.

# మిత్రదేశంలోనూ జాతిపితకు అవమానమా?




**ఒడిశా :** సంచలనాల కోసం కొన్ని దేశాలకు చెందిన వాణిజ్య సంస్థలు.. కంపెనీలు వివాదాస్పదంగా వ్యవహరిస్తుంటాయి. అయితే.. భారత్ కు అత్యంత సన్నిహిత దేశంగా.. మంచి మిత్రుడిగా వ్యవహరించే రష్యాలోని ఒక బ్రువరీ కంపెనీ తీరు మంట పుట్టేలా ఉందని చెప్పాలి. తమ బీరు ఉత్పత్తులకు దేశ జాతిపిత మహాత్మాగాంధీ ఫోటోల్ని వాడుకోవటం వివాదాస్పదంగా మారింది. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలోనూ.. ఇంటర్నెట్ లోనూ వైరల్ అవుతున్నాయి. గాంధీని అవమానించిన తీరుపై పెద్ద ఎత్తున మండిపాటు వ్యక్తమవుతోంది.రష్యాకు చెందిన రివోర్ట్ సంస్థ మహాత్మా గాంధీ చిత్రంతో పాటు.. మహాత్మ జి అన్న పేరును ముద్రించి బీర్ క్యాన్ల అమ్మకాల్ని చేపడుతున్నారు. ఈ వ్యవహారం తాజాగా ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నందిని సత్పతి మనమడి కంట్లో పడటంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. ఈ తీరుపై ఆయన సీరియస్ అయ్యారు.ఈ అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్ తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడాలని.. సదరు కంపెనీ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రష్యా కంపెనీ చేసిన నిర్వాకాన్ని ఎక్స్ లో ఆయన పోస్టు చేశారు. అది కాస్తా వైరల్ గా మారింది. సదరు కంపెనీ తీరుపై పలువురు నెటిజన్లు మండిపడుతున్నారు.

మహాత్ముడికి అల్కహాల్ కు సంబంధం ఏమిటన్న ప్రశ్నలు వేస్తున్నారు. తక్షణమే ఈ చిత్రాల్ని తొలగించాలని.. కోట్లాది మంది భారతీయుల మనోభావాల్ని దెబ్బ తీసేలా వ్యవహరించిన కంపెనీ తీరును తప్పు పడుతున్నారు. గతంలోనూ ఒక ఇజ్రాయెలీ లిక్కర్ కంపెనీ సైతం గాంధీజీ ఫోటోల్ని వాడింది. ఈ తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగటంతో చెంపలేసుకున్న సదరు కంపెనీ.. చిత్రాల్ని తొలగించింది. తాజా ఉదంతంలో మాత్రం సదరు కంపెనీ మీద చర్యలకు భారత్ పట్టుబట్టాల్సిన అవసరం ఉందన్న వాదన వినిపిస్తోంది.

## మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యేక బస్సులు..




**వేములవాడ :**మహాశివరాత్రికి తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు సిద్ధం అవుతున్నాయి. వేము లవాడకు భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రతీ ఏటా మహాశి వరాత్రికి వచ్చే భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఈ సారి కూడా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచే భక్తులకు వేములవాడ నుంచి మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యే బస్సులు నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.మహాశివరాత్రికి వేములవాడకు భారీ సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. అందులో భాగంగా భక్తుల సౌకర్యార్థం ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరిగే మహాశివరాత్రి జాతరకు 780 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణ యం తీసుకున్నారు. ప్రత్యేక చార్జీలు వసూలు లేకుండానే హైదరాబాద్ వరంగల్ కరీంనగర్, కామారెడ్డి కోరుట్ల, మెట్ పల్లి జగిత్యాలతోపాటు పలు ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు లను నడిపిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.గత ఏడాది శివరాత్రి వేళ 680 ప్రత్యేక బస్సులు నడిపారు. కాగా, ఈ ఏడాది మరో వంద బస్సు సర్వీసును అదనంగా కేటాయించాలని నిర్ణయించారు. మహాశివరాత్రి మూడు రోజుల జాతర కోసం దాదాపు లక్ష మంది భక్తులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది. దీంతో, డిసైడ్ అయ్యారు.

# ప్రత్యర్థికి పదవి.. చక్రం తిప్పిన యనమల

**కాకినాడ :**టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు చాలా కాలం తర్వాత తన రాజకీయ చతురత ప్రదర్శించారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత తునిలో టీడీపీ జెండా ఎగరేసిన యనమల.. ఇప్పుడు మున్సిపాలిటీలోనూ పాగా వేసేలా పావులు కదుపు తున్నారు. ముఖ్యంగా తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి, తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాకు పదవి వచ్చిన రోజే ఆయనను రాజకీయంగా దెబ్బతీశారు. దీంతో తుని రాజకీయం ఆసక్తికరంగా మారింది.తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజాను రెండు రోజుల క్రితమే కాకినాడ వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ నియమించింది. వరుసగా మూడుసార్లు తుని నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన దాడిశెట్టి రాజా, గత ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. ఇక 2004 నుంచి 2019 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీకి ఎదురుదెబ్బలే తగిలాయి. గత ఎన్నికల్లో తుని నుంచి వైసీపీ అభ్యర్థిగా రాజా పోటీ చేయగా, ఆయనపై యనమల కుమార్తె దివ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా దాదాపు 20 ఏళ్ల తర్వాత తుని సీటు టీడీపీ వశమైంది.అయితే చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో యనమలకు షాక్ తగిలింది. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న ఆయన



పదవులపై ఆశ వదులుకోలేదు. 1995లో చంద్రబాబు తొలిసారి సీఎం అయిన నుంచి యనమల కీలక పదవులు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగా చంద్రబాబు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచేవారు యనమల. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఆయన పాత్ర ఏమీ లేకపోవడంతో పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరిగింది. దీనికితోడు గత ఏడాది డిసెంబరులో కాకినాడ సెజ్ భూములను రైతులకు తిరిగి ఇచ్చేయాలని లేఖ రాశారు. అదే సందర్భంగా ఆయన కొన్ని వివాదాస్పద విమర్శలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన గ్యాప్ వచ్చినట్లు అనుమానాలు వ్యాపించాయి.ఈ నేపథ్యంలో తాను పార్టీకి విధేయుడినని చెప్పుకున్న యనమల.. తన విధేయుత చాటుకునేందుకు తగిన సమయం కోసం వేచిచూశారని చెబుతున్నారు. అయితే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నికకు కొద్దిరోజుల క్రితం షెడ్యూల్ విడుదలైంది. అయితే మున్సిపాలిటీలో వైసీపీకి బలం ఉండటంతో ఆ ఎన్నిక యనమలకు సవాల్ గా మారింది. ఇక ఇదే సమయంలో ఆయన రాజకీయ ప్రత్యర్థి మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు వైసీ పీ ప్రమోషన్ ఇచ్చింది. దీంతో ఇటు సొంత పార్టీలో ప్రత్య ర్థు లకు.. చిరకాల రాజకీయ ప్రత్యర్థికి ఒకేసారి షాక్ ఇవ్వాలని భావించిన యనమల.. వైసీపీ కౌన్సిలర్లతో ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెం టనే ముగ్గురు కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నారు. ఇక తాజాగా ఒకేసారి పది మందికి టీడీపీలో చేర్చుకుని మున్సిపాలిటీలో ఆధి పత్యం సాధించారు. దీంతో త్వరలో జరిగే వైస్ చైర్మన్ ఎన్నికలో టీడీపీ విజయం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయంటు న్నారు. చాలా కాలం నుంచి స్థానిక రాజకీయాలపై పెద్దగా ఫోకస్ చేయని యనమల ఇప్పుడు పట్టుబిగించడంతో వైసీపీ నేతలు షాక్ తిన్నారు.

# రైల్వే మంత్రి రాజీనామా చేయాల్సిందేనా



**ప్రయాగ్‌రాజ్ :**గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వరస రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అవి కూడా పెద్ద ఎత్తున ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. దేశంలో దిగ్భ్రాంతి కలిగించే విధంగా రైల్వే వ్యవస్థ వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అంటున్నారుభారతీయ రైల్వే వ్యవస్థకు ప్రపంచంలోనే అతి పెద్ద వ్యవస్థగా ఉంది. అతి తక్కువ ధరకు సదూర ప్రాంతాలకు వేగంగా చేర్చడంలో రైల్వే వ్యవస్థను మించినది వేరేది లేదు. ఇదిలా ఉంటే భారతీయ రైల్వేలో నిర్లక్ష్యం ఉదాశీనత కొంత మేర ఉందని విమర్శలు ఉన్నాయి.వాటి ఫలితంగానే ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. తాజాగా చూస్తే న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో శనివారం రాతి జరిగిన తొక్కిసలాటలో ఏకంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుందని చెబుతున్నారు.మహా కుంభమేళ ఆఖరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్ళు వేసినా చాలడం లేదు. మరో వైపు సమాచార లోపం కూడా వ్యవస్థలో నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విపక్షాలు అంటున్నాయి. ఇక చూస్తే కనుక రద్దీని అంచనా వేశామని అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నత స్థాయి విచారణకు ఆదేశించినట్టు రైల్వే శాఖ తెలిపింది.వీటిని పక్కన పెడితే రైల్వే శాఖ నిర్వహణ తీరు గడచిన పదేళ్ల కాలంలో ఎలా ఉందో చెప్పడానికి అన్నట్లుగా దేశంలో అనేక ప్రమాదాలు జరిగాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే పాలనలో ఈ ప్రమాదాల సంఖ్య 638 నమోదైంది.రైల్వే ప్రమాదాలు అంతకు ముందుతో పోలిస్తే ఇవే తక్కువగా ఉన్నాయని అంటున్నా ఈ ప్రమాదాలు కూడా ఇంకా తగ్గించి ప్రజలకు సురక్షితమైన ప్రయాణం అందించలేరా అన్న చర్చ సాగుతోంది. అదే సమయంలో రైల్వే వ్యవస్థలో పేరుకుపోయిన ఉదాశీనతకు కూడా తగిన పరిష్కారం చూపాల్సి ఉందని అంటున్నారు.ఇక చూస్తే ఢిల్లీలో జరిగినది తొక్కిసలాట. దాని వెనక రైల్వే శాఖ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. సరైన సమాచారం అందించలేకపోవడం తో పాటు రద్దీని సైతం అంచనా వేయలేకపోవడం ప్రయాణీకులకు అవసరమైన రైళ్ళను అందుబాటులోకి తీసుకుని రాలేకపోవడం వంటివి ఉన్నాయి.వీటి మీద విపక్షాలు అయితే గట్టిగానే విమర్శలు చేస్తున్నాయి. రైల్వే మంత్రి రాజీనామా అని కూడా డిమాండ్ వస్తోంది. అయితే రైల్వే మంత్రి రాజీనామా అన్నది రాజీకీయ పరమైన డిమాండ్. దాని కంటే ముందు రైల్వే వ్యవస్థలోని లోపాలను సక్రమంగా చక్కదిద్దాల్సిన అవసరం ఉందని అంటున్నారు. గతంతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం భారతీయ రైల్వేల కోసం రైలు భద్రత కోసం రూ.1,78,012 కోట్ల దాకా గడచిన ఆర్థిక సంవత్సరంలో కేటాయించింది. అలాగే సగటు వార్షిక వ్యయం రూ. 17,801 కోట్లగా ఖర్చు చేస్తోంది.వీటితో పాటు రైల్వే వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం అయితే ఉందని తాజా ఉదంతం తెలియచేస్తోంది. ఏది ఏమైనా అమాయక ప్రజలు తొక్కిసలాటలో ప్రాణాలను కోల్పోవడం మాత్రం అత్యంత బాధాకరం. ఇది రైల్వే వ్యవస్థకు కూడా అవమానకరమే అని అంటున్నారు.

# ఫైర్ బ్రాండ్ కి జగన్ మార్క్ షాక్ !

**నెల్లూరు జిల్లా :** వైసీపీలో ఫైర్ బ్రాండ్ నేతలకు తక్కువేమీ లేదు. వారి సంఖ్య అలా ఎక్కువైపోవడం వల్లనే వైసీపీ 2024 ఎన్నికల్లో భారీ మూ ల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని అంటున్నారు. వీరిని మం త్రులుగా కూడా చేశారు. దాంతో వారు మీడియా ముందుకు వచ్చి చేసిన ప్రకటనలు పార్టీకి ప్రభుత్వానికి వీసమెత్తు లాభం తేలేకపోగా తీరని నష్టాన్ని కలిగించాయని ఆ తరువాత లెక్క తేలింది.ఇదిలా ఉంటే నెల్లూరు జిల్లా యువ నేత మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ వైసీపీ అధికారంలో ఉన్నపుడు ఒక రేంజిలో హవా చలాయించిన సంగతి తెలిసిందే. ఆయన మూ డేళ్ళ పాటు కీలకమైన జలవనరుల శాఖకు మంత్రిగా వ్యవ హరించారు. ఆ సమయంలో ఆయన నెల్లూరు జిల్లా రాజ కీయాల్లో కూడా చక్రం తిప్పడంతో బలమైన సామాజిక వర్గం నానా ఇబ్బందులు పడింది. వాటి మీద వైసీపీ అధినా యకత్వానికి ఎన్ని ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోకపోగా అనిల్ కే మద్దతుగా నిలిచింది. ఆఖరుకు వైసీపీకి అంగబలం అర్థబలం సమకూర్చి పెట్టిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి వారు పార్టీని వీడడం వెనక కూడా వర్గ పోరు ఉందని అం టున్నారు.ఇలా వైసీపీకి కంచుకోట అయిన నెల్లూరు జిల్లాలో పార్టీ దారుణ పరాజయం వెనక అనిల్ పాత్ర కూడా ఉందని పార్టీ నేతలు అధినాయకత్వం దృష్టికి తీసుకుని వచ్చారని అంటున్నారు. ఈ



నేపథ్యం నుంచి చూసినపుడు వైసీపీ ఓటమి తరువాత అనిల్ అయిపూ అజా లేకుండా పోయింది. ఆయన నెల్లూరులో ఉంటున్నారా లేక ఎక్కడ ఉంటున్నారో కూడా తెలియని పరిస్థితి అని అంటారు.ఆయన మౌనాన్ని ఆశ్రయిం చడంతో వైసీపీ కూడా తనదైన శైలిలో నిర్ణయాలను తీసుకుంది అని అంటున్నారు. ఈ క్రమంలో నెల్లూరు అర్బన్ జిల్లా అధ్యక్ష బాధ్యతలను టీచర్ ఎమ్మెల్సీగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డికి అధినా యకత్వం అప్పగించింది. దాంతో ఆయన ఇపుడు యాక్టిగా మారి పార్టీని ఒక గాడిన పెడుతున్నారు.మరో వైపు చూస్తే నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డితోనూ అనిల్ కుమార్ కి పడదని ప్రచారంలో ఉంది. ఇలా కీలక నేతలతో ఆయనకు ఉన్న విభేదాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ కూడా ఆయను కాస్తా సైడ్ పెట్టిందని అంటున్నారు. ఇవన్నీ పక్కన పెడితే అనిల్ కుమార్ యాదవ్ తన పట్టుని జిల్లాలో చూపించుకోవడానికి అన్నట్లుగా ఆనాడు వైసీపీ అధినాయకత్వం తో ఉన్న సాన్నిహిత్యాన్ని ఆసగారా చేసుకుని చేసిన కార్యక్రమాల వల్లనే పార్టీ ఈ రోజు ఈ దుస్థితికి వచ్చిందని పార్టీ వర్గాలు అంటున్నాయట.మొత్తానికి చూస్తే అనిల్ కుమార్ కూడా ఎందుకో పార్టీ తీరు పట్ల అసంతృప్తితో దూరం జరిగారా అన్న చర్చ కూడా ఉంది. ఏదైతేనేమి ఆయన సైలెంట్ అయ్యారు. వైసీపీ అధినాయకత్వం కూడా ఆయనను సైడ్ చేసింది అని అంటున్నారు.నెల్లూరు జిల్లా విషయంలో వైసీపీ ఫోకస్ పెట్టి అసలు వాస్తవాలు తెలుసు కోవడం మంచి పరిణామమే అని అంటున్నారు. వైసీపీకి పూర్వ వైభవం దక్కాలీ అంటే పార్టీకి భారంగా మారిన వారిని పక్కన పెట్టాల్సిందే అని అధినాయకత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు.ఈ క్రమంలో అనిల్ కుమార్ యాదవ్ తిరిగి పార్టీలో యాక్టివ్ అవుతారా ఒకవేళ ఆయన చురుకైన పాత్ర పోసించడానికి సిద్ధపడితే ఆయనకు ఏ రకమైన పదవులు ఇస్తారు అన్నది కూడా చర్చగా ఉంది. ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ అధినాయకత్వంలో అంటున్నారు.

# అమరావతి కోసం చంద్రబాబు నయాప్లాన్ అదిరిపోయిందిగా



**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన విలక్షణంగా ఉంటుంది. అందరూ నడిచే మార్గంలో నడుచుకోవడం ఆయన స్టైల్ కాదు. పని ఏదైనా తన రూట్ డిఫరెంట్ అంటుంటారు చంద్రబాబు. అది రాజకీయమైనా.. ఇంకొకటైనా.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలో తనను సీఈవో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పిలిపించుకోడానికి ఆయన ఎక్కువ ఇష్టపడ్డారు. ఇక ఇప్పుడు 4.0 పాలనలో చంద్రబాబు ఏఐ జపం చేస్తున్నారు. అదేవిధంగా రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నారు. ఆంధ్రుల కలల రాజధాని నగరం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే అమరావతికి ఓ బ్రాండ్ ఉండాలని సీఎం ఆకాంక్షిస్తున్నారు. దీంతో అమరావతి కోసం బ్రాండ్ అంబాసిడర్లను నియమించుకోవాలని చూస్తున్నారు.ఎక్కడైనా ప్రైవేటు సంస్థలు తమ ఉత్పత్తులను మార్కెట్ చేసుకోడానికి బ్రాండ్ అంబాసిడర్లను నియమించుకుంటాయి. మార్కెట్లో మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నవారిని బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకోవడం వల్ల తమ ఉత్పత్తులకు బ్రాండింగ్ వస్తుందని, అమ్మకాలు పెరుగుతాయనే మార్కెట్ వ్యూహాన్ని అనుసరిస్తుంటారు. కానీ, ఓ ప్రభుత్వం.. తన రాజధాని నగరానికి బ్రాండింగ్ చేసుకోవాలని ఆలోచన చేయడం ఇదే తొలిసారి.ఏడాది కాలపరిమితితో అమరావతి బ్రాండ్ అంబాసిడర్లను నియమించుకోవాలని చూస్తున్న ఏపీ ప్రభుత్వం.. వీరి ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు అమరావతికి తీసుకురావాలని చూస్తోంది. రాజధాని అమరావతిని నవ నగరాల కాన్సెప్ట్ తో నిర్మిస్తున్నారు. పూర్తిగా ఓ ప్లాన్ ప్రకారం నిర్మించనున్న రాజధానిలో అంతర్జాతీయ సంస్థలు ఏర్పాటైతే అభివృద్ధిలో జోరు చూపించవచ్చని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. దీంతో దేశీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్న ప్రముఖులను అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకోవాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రభుత్వం నియమించుకనే బ్రాండ్ అంబాసిడర్లు తమ పరపతి, గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా సదస్సులు, సమావేశాలు నిర్వహించడం, ప్రముఖ సంస్థలతో సంప్రదింపులు జరిపి చెబుతోంది.

# బిపోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెం మండలం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సుడిగాలి పర్యటన



**ఏలూరు జిల్లా:** బుట్టయిగూడెం మండలం-అంతర్వేది గూడెం గ్రామంలో నిన్న సాయంత్రం జరిగినటువంటి షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోడు ఉంటుందని భరోసా కల్పించారు. పూర్తిగా దగ్ధమైన ఇల్లు ఇంటి పరిసరాలను చూసి చలించిపోయి వెంటనే గవర్నమెంట్ తరఫునుంచి హౌసింగ్ వచ్చేలాగా చేయాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించి వెంటనే ముగ్గ వేసి ప్రారంభించాలని హౌసింగ్ ఏఈ గారికి సూచనలు చేశారు, మరియు కుటుంబానికి నిత్యఅవసరమైన కూరగాయలు, బియ్యం వాటితో పాటు పదివేల రూపాయలు నగదు కుటుంబానికి అందించారు. అనంతరం స్థానిక గ్రామస్తుల కోరిక మేరకు కొంత చర్చి నిర్మాణ నిధులు కోసం ఎమ్మెల్యే గారిని సంప్రదించగా సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు)- అంతర్వేది గూడెం లో గ్రామస్తులు కంప్లైంట్ మేరకు వాటిని పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆదివాసి గద్దిరాజుల జాతర చివరి రోజు కావడంతో ఆలయ కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు జాతరలో వచ్చిన మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజును కలిశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ప్రెసిడెంట్ బుచ్చిరాజు, డి ఎస్ ఎన్ నాయుడు, సత్యనారాయణ రాజు, టీచర్ఆదివాసీ సంఘ నాయకులు రాజు మాస్టర్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జెవిఆర్ కళాశాల లో వేమన శతక గళార్చనకు అందరికీ ఆహ్వానం



**సత్తుపల్లి ఫిబ్రవరి 16:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జెవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ది.17-02-2025, సోమవారం నాడు వేమన శతక పద్య గళార్చన కార్యక్రమం ఉంటుంది అని నిర్వాహకులు మధు సూదన్ రాజు, రామకృష్ణ మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకట నలో తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంద ర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకం లోని 100పద్యాలను అందరూ కలసి ఒకే సారి ఏక గళంతో చూడకుండా పఠించడం ఈ కార్యక్రమ ప్రత్యేకత అని అన్నారు. ది.17-02-2025, సోమవారం, ఉదయం 10 గం.లకు కార్యక్రమం ప్రారంభం అవుతుంది అని అన్నారు.కార్యక్రమ వేదిక జెవిఆర్ డిగ్రీ కళాశాల, సత్తుపల్లి అని సభాధ్యక్షులు గా డాక్టర్ ఎన్. గోపి. ప్రిన్సిపాల్, జేవిఆర్.డిగ్రీ కళాశాల, సత్తుపల్లి, ముఖ్య అతిథులు గా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఆషా స్వచ్ఛంద సంస్థ వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, ప్రత్యేక అతిథిగా యన్.రాజేశ్వరరావు. మండల విద్యాధికారి, సత్తుపల్లి పాల్గొంటారని కావున మీరు ఈ కార్యక్రమం నకు హాజ రు కావలసినదిగా ఆహ్వానిస్తున్నాము అని అన్నారు కార్యక్రమ నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు

# విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి...

**నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్త రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట విద్యాశాఖ,ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియుద ఆర్టీజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్**







**తిరుపతి, ఫిబ్రవరి 16 :**నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం ఆదివారం ఉదయం 10.54 గంటలకు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట విద్యాశాఖ , ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ వారికి ఘన స్వాగతం లభించింది. తిరుపతి, చంద్రగిరి, నగరి, వెంటగిరి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, పూతలపట్టు, సర్వేపల్లి, నియోజకవర్గాల శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, గాలి భానుప్రకాష్ నాయుడు, కురుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి, మురళీ మోహన్, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, చిత్తూరు పార్ల మెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, అడిషనల్ ఎస్పీ రవి మనోహర చారి, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నరసింహ యాదవ్, కాళహస్తి ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కె వి ఎన్ కుమార్,రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు, ప్రజాప్రతినిధులు, మంత్రి వర్యులకు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి వర్యులు రేణిగుంట విమానాశ్రయం నుండి నెల్లూరుకి రోడ్డు మార్గాన బయలు దేరి వెళ్లారు.

# బోనాలతో స్వాగతం పగిలికిన మహిళలు

**రవీంద్ర నగర్ లో ఎమ్మెల్సీ కవిత**



**కొండపాక మండల్:** ఆదివారం రోజు సిద్దిపేటలో ఒక వివాహానికి హాజరవ్వడానికి వెళుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండల పరిధిలోని రవీందర్ నగర్ స్టేజి వద్ద కొద్దిసేపు ఆగారు, కవితకు స్థానిక మహిళలు బోనాలు ఎత్తుకొని బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తిరిగి రాబోయేది తెలంగాణ ప్రభుత్వమే అన్నారు, మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కచ్చితంగా మనకు సేవలందిస్తాడు అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా కూడా ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ పోట్లాడుతూనే ఉంటుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు అనంతుల ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడెల మల్లేశం, నర్రా జయపాల్ రెడ్డి, పెద్దంకుల శ్రీనివాస్,గౌనె శ్రీనివాస్, దోమల ఎల్లం, మంద ఐలయ్య, కోడెల రవి, మూడోజు సందీప్ చారి, రాములు చెల్లాపురం కనకయ్య, సాయిలు, మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 18న జరిగే బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని జయప్రదం చేయండి




**పెద్దపల్లి జిల్లా :**

ఈనెల 18వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాదులోని మగ్దూం భవన్ లోని రాజబహదూర్ గౌర్ హాల్లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఆదివారం నాడు ఆయన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.ప్రస్తుతం తెలంగాణలో జరిగిన కులగణన ఆధారంగా రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం కాకుండా జనాభా నిష్పత్తి ప్రకారమే రిజర్వేషన్ ప్రక్రియ చేపట్టాలని, అలాగే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్లో ఉన్న అన్ని అంశాలను అమలు చేయాలని, కేవలం స్థానిక సంస్థల ఎన్నికలే కాకుండా ఆనాటి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని వాటన్నింటిని సాధించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో పోరాట కార్యక్రమాల రూపకల్పన కొరకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు ఆయన తెలిపారు. సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనాంనేని సాంబశివరావు ప్రత్యేక హాజరవుతు న్నారని, కావున సమావేశం ప్రాధాన్యతను గమనంలో ఉంచుకొని గౌరవ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా శంభు దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కుమార్ యాదవ్**



**కొండపాక మండల్..:** తెలంగాణ సాధించిన యోధుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజును పుర స్కరించుకొని దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయం లో ఈరోజు ఉదయంతొమ్మిది గంటలకు ప్రత్యేక పూజలు జరిపి అనంతరం కేక్ కట్ చేశాక మొక్కలు నాటడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మిగతా నాయకులు, అభిమానులు అందరూ తప్పకుండా పాల్గొనాలని కోరారు మండల శాఖ అధ్యక్షులు నూనెకుమార్ యాదవ్.

# ఆకస్మిక మరణం

## శోకసముద్రంలో కుటుంబసభ్యులు



**అక్బర్ పేట:** భూంపల్లి గ్రామంలో అకస్మాత్తుగా మరణించిన అతికం బాలమణి కుటుంబ సభ్యులను పరా మర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘు వర్ధన్ రెడ్డి నేషనల్ కాంగ్రెస్ వారియర్స్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గజ బింకర్ అశోక్ దుబ్బాక కిసాన్ సెల్ అధ్యక్షులు రాజి రెడ్డి ,మోతే రాజి రెడ్డి పూజారి నారాయణ పాల్గొన్నారు.


# మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడు రిసెప్షన్ కీ మంత్రి నారా లోకేష్



**తిరుపతి జిల్లా :** నీడు నెల్లూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ నందు ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ పెద్దలు శ్రీ బండారు దత్తాత్రేయ మరియు తిరుపతి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తో కలిసి పాల్గొనడం జరిగింది.

# డీసీఎం ను ఢీకొన్న కారు వ్యక్తి మృతి





**కొండపాక మండల్:** ఆగి ఉన్న డీసీఎం ను వెనక నుండి కారు ఢీకొనగా ఒక వ్యక్తి మృతి చెంది మిగతావారు తీవ్ర గాయాల పాలైన సంఘటన ఆదివారం ఉదయం రాజీవ్ రహదారి కొమురవెల్లి కమాన్ వద్ద జరిగింది.వివరాల్లోకి వెళితే హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన భీమయ్య వయసు38, సురేష్ వయస్సు 36, మమత వయస్సు 32, లక్ష్మయ్య వయస్సు 60, మమత వయస్సు 30 వీరంతా కలిసి కారులో సిర్పూర్ కాగజ్ నగర్ కు వెళు తుండగా కొమురవెల్లి కమాన్ వద్ద ఆగి ఉన్న డీసీఎం నెంబర్ టీఎస్ 08యూఎల్ 4119 నెంబర్ గల దానిని వెనుక నుండి ఢీ కొట్టి కారు నడుపుతున్న భీమయ్య అక్కడికక్కడే మృతి చెందాడని, తీవ్ర గాయాల పాలైన లక్ష్మయ్య మమత పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న కొండపాక 108 సిబ్బంది పైలట్ శ్రీనివాస్, మెడికల్ టెక్నీషియన్ మహేందర్, మరొక అంబులెన్స్ సిబ్బంది బాలరాజు, శ్రీనివాస్ లు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందిస్తూ సిద్దిపేట ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీ హరి



**చేర్యాల// :** స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇందిరా కుటుంబ సభ్యులను పరామర్శించడానికి చేర్యాలకు వచ్చారు చేర్యాల పట్టణ కేంద్రంలోని టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర అన్న కర్రోల భాస్కర్ ఇటీవల మరణించడంతో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేర్యాలలోని వారి స్వగృహానికి వచ్చి పరామర్శించారు ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చేర్యాల మండల అధ్యక్షులు కొమ్మురవి,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగం రెడ్డి,పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్,ముస్త్యాల యాదగిరి,ముస్త్యాల కిష్టయ్య, కాటం శ్రీను ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం మళ్లీ దరఖాస్తులకు అవకాశం

**బిఎంపీడీఓ చిన్న రెడ్డి**





**చేగుంట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా నిర్వహించిన గత సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన సర్వేలో తాళం వేసిన ఇండ్లు, ఆసక్తి లేకపోవడం మొదలైన కారణాల వలన సర్వేలో పాల్గొనని కుటుంబాల వారు మళ్లీ సర్వే కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రజలను ఎంపీడీఓ చిన్న రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. నేటి నుంచి ఈ నెల 28 తేదీ వరకు నమోదు చేసుకోవడం కొరకు ప్రభుత్వం మళ్ళీ అవకాశము కల్పించిందని, కావున సర్వే కాని కుటుంబాలు ఈ అవకాశం వినియోగించుకోనుటకు తేది 16.02.2025 నుండి 28.02.2025 వరకు ఉ. 10.00 గంటల నుండి సా. 5.00 గంటల వరకు ఎంపీడీఓ కార్యాలయములో ప్రజా పాలన సేవా కేంద్రంలో దరఖాస్తులు ఉంచబడినవి. ఈ దరఖాస్తులు తీసుకొని వివరాలు నమోదు చేసి ఇవ్వలని ఎంపీడీఓ చిన్న రెడ్డి ప్రజలను కోరారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 16 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బోనాల కొండాపూర్ గ్రామం ఉన్నా శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వార్షికోతావ ఉత్సవాల్లో పాల్గున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి,కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తోట రమేష్, అల్లి అంజిరెడ్డి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 16, :** మెదక్ జిల్లా చేగుంట.. చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తొడుపునూరి నాగరాజు ద్వితీయ కుమారుడు కుష్వంత్, తనుజ ల వివాహ వేడుకల్లో పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు, కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అనంతరం వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘసేవకుడు అయిత పరంజ్యోతి, చేగుంట సొసైటీ డైరెక్టర్ రఘురాములు, చలపతి,సుధాకర్, ఎల్లం,రామలింగం తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు

# 10 లక్షల రూపాయల నష్టపరిహారం



**సత్తుపల్లి// ఫిబ్రవరి 16 :**ఈ నెల 13వ తారీఖున మొక్కజొన్న వెన్నుతీత కూలి పనికి వెళ్తూ ప్రమాదవశాత్తు డాక్టర్ ఆటో ఢీకొని ఆ ప్రమాదంలో చనిపోయిన వ్యవసాయ కూలీ కే.యం బంజర కు చెందిన తుమ్మలపల్లి మురళి కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. పేదలకు వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని వలసలు నివారించడానికి తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల ఇతర గ్రామాలకు పోవాల్సి వస్తుందని బ్రతుకుతెరువు కోసం ఒక్కొక్క ఆటోలో 12 నుంచి 15 మందికి కూలి కోసం వెళ్తున్నారని ప్రమాదాలు సంభవించినప్పుడు ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన చేశారు. వ్యవసాయ కూలీలకు సమగ్రమైన సంక్షేమ చట్టాలు లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కనీస పరిహారాలు అందక కుటుంబాలు వీధిన పడుతున్నాయని ప్రభుత్వం జోక్యం చేసుకొని పేదలకు ఉచితంగా పది లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని, మురళి కుటుంబాన్ని ఆదుకోవాలని అదేవిధంగా మురళితోపాటు ఆ ప్రమాదంలో గాయపడిన వారికి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .కార్యక్రమంలో మహిళా సమాఖ్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి, మురళి కుటుంబ సభ్యులు విజయ కుమారి, నరసింహారావు, వెంకటేశ్వరరావు ,సత్యనారాయణ, సత్యవతి ,లక్ష్మి ,ప్రభావతి, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి శ్రీ మల్లన్న జాతర కు

# ఆహ్వాన పత్రం అందజేసిన యాదవ్ సంఘ సభ్యులు





**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 16 :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ మల్లి కార్జున (మల్లన్న )జాతర కు రావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు అలాగే దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేశారు ఈ కార్య క్రమంలో చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్. కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్, దొరగొల్ల పోచయ్య, మఠం శ్రీశైలం,దొరగొల్ల గంగమల్లు, మఠం మల్లయ్య, ఎర్రగొళ్ల యాదయ్య,దొరగొల్ల బిక్షపతి,చాకలి కుమార్, పాల్గొన్నారు.

# అన్ని గ్రామాల్లో సివిల్ రైట్ డే ని నిర్వహించాలి

**నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్**
**జిల్లాలో కానరాని పౌరహక్కులపరిరక్షణ సదస్సులు**
**నిర్వహణలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం**
**నిరుపేదలకు చట్టాలపై అవగాహన కరువు**
**ఉన్నతాధికారులు ఆదేశిస్తున్నా.. పట్టించుకోని పరిస్థితి**



**మేడ్చల్:** జిల్లాలో సివిల్ రైట్స్ డే నిర్వహణపై రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారు. ఫలితంగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను బడుగు, బలహీనవర్గాల ప్రజలు పొందలేపోతున్నారు. ఇదే సమయంలో ఇతర కులాలకు చెందిన వ్యక్తుల దాడులు, దూషణలతో దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ నెల చివరి రోజున(ఆదివారం కాకుండా) పౌరహక్కుల దినాన్ని నిర్వహించాల్సినరెవెన్యూ అధి కారులు నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారనే ఆరోప కొంత కాలంగా ఎక్కడ కూడా సదస్సులను నిర్వహించడం లేదని తెలుస్తుందని రవి రాజ్ రాథోడ్ అన్నారు వాస్తవంగా ప్రజలకు తమ హక్కులను తెలియజేసి వారిలో అత్మ నింపడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో జరుగుతున్న అన్యాయంపై అదికారులను ప్రశ్నించేందుకు సివిల్ రైట్స్ డేను నిర్వహిస్తుం టారు. ఈ మేరకు తహసీల్దార్లు స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వివరాలను జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అంద జేయాలి. జిల్లాలో ఆరు నెలలుగా సదస్సులు నిర్వహించక పోవడంతో నిమ్నజాతి వర్గాల ప్రజలు వివిధ పథకాలకు దూరమ వుతున్న పరిస్థితి కనిపిస్తుందని రవి రాజ్ రాథోడ్ అన్నారు.

# జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి

**(తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్**



**వరంగల్ () 16:** కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని (తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్ యూని యన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆది వారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని TSJU నాయకుల. ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులం దరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమ యంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి ఎక్రిడేటెడ్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చు లతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొ చ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టు లకు తక్షణమే రైల్వే శాఖ రాతిపాసులను నా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో TSJU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్య దర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కం దికొండ గంగరాజు, నీరటి శ్రీహరి,మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ లో 27వ జ్ఞానమాల కార్యక్రమం




**మేడ్చల్ జవహర్ నగర్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబే ద్కర్ మహనీయులకు ఆదివారం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 27వ జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఓబిసి చైర్మన్ పసుపులేటి వీర భాస్కరావు హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమి తి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి, భారత రాజ్యాంగంలోని 27వ ఆర్టికల్ ఏదైనా నిర్దిష్ట మతాన్ని ప్రోత్సహించడానికి పన్నులు చెల్లించే స్వేచ్ఛ ఏ వ్యక్తి అయినా ఎలాంటి పన్నులు చెల్లించమని బలవంతం చేయకూడదు. వాటి ద్వారా వచ్చే ఆదాయం ఏదైనా నిర్దిష్ట మతం మతపరమైన తెగల ప్రచారం లేదా నిర్వహణ కోసం ఖర్చుల చెల్లింపులో ప్రత్యేకంగా కేటాయించబడుతుంది అని ఆర్టికల్ 27తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, గాదె రమేష్, గడ్డం గిరి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గడ్డం శీను, జిల్లా కన్వీనర్ మొగిలి పాక వెంకటేష్, దున్నపోతుల నరసింహ, విజయ శంకర్, యాదగిరి, వి వెంకటేష్, వి రామారావు, తిరుపతి వరు కుప్పల వెంకటేష్, శ్రీనివాస్,తదితరులు పాల్గొని పార్టీలకు మతాలకు కులాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు.

## హెూం మంత్రి వంగలపూడి అనితకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి....



**ఏర్పేడు మండలం:**గుడిమల్లం పరశురామేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు వంగలపూడి అనితకు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో పాటు అందజేస్తున్న గుడిమల్లం ఆలయ మాజీ చైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు.. ఆలయ కమిటీ సభ్యులు అలాగే గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో కల్వకుంట్ల వంశీధరావు



**/హైదరాబాద్:** హైదరాబాద్ పట్టణం నార్సింగిలో ది అడ్రెస్ కన్వెన్షన్ హాల్లో మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ రామచందర్ రావు గారి కుమారుడు వెంకట్ సాయి - కీర్తన గార్ల వివాహ వేడుకకు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# భారత క్రికెటర్లకు హగ్ లొద్దు.. పాక్ ఆటగాళ్లకు ముందే మెసేజ్‌లు



భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఈ భూగోళంపై ఎక్కడ జరిగినా దానికి ఉండే క్రేజే వేరు.. ప్రస్తుతం వాతావరణం కొంత చల్లబడినా, రెండు, మూడు దశాబ్దాల కిందట రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే ఉద్రిక్తతలు వేరేగా ఉండేవి. అభిమానులు సైతం అంతే తీవ్రంగా స్పందించేవారు. అయితే, పాకిస్థాన్ ఉగ్రవాదానికి సాయం చేస్తున్నందుకు ఆ దేశ జట్టుతో ద్వైపాక్షిక సిరీస్ లను బీసీసీఐ రద్దు చేసింది. దాయాదులు ఇప్పుడు తలపడేది కేవలం ఐసీసీ టోర్నీల్లోనే. ఆ సమయంలో చాంపియన్స్ ట్రోఫీ రూపంలో వచ్చేంసిది.
ఈ నెల 19 నుంచి జరగనున్న చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో జరుగుతాయి. ఇక దాయాదులు ఒకే గ్రూప్ లో ఉన్నారు. 2023 వన్డే ప్రపంచ కప్ లీగ్ మ్యాచ్ తర్వాత భారత్-పాక్ తలపడడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ఇప్పటికే అభిమానుల్లో అంచనాలు పెరిగిపోయాయి. అటు మిగతా ప్రపంచం కూడా ఈ మ్యాచ్ కోసం ఎదురుచూస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ 19న మొదలుకానుంది. 20న భారత్ మరో పొరుగు దేశం బంగ్లాదేశ్ తో తలపడుతుంది.

ఇక భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ 23న జరగనుంది. ఇటీవలి కాలంలో రెండు ఐసీసీ టోర్నీల్లో పాక్ మీద భారత్ దే విజయం. అందుకని ఎలాగైనా టీమ్ ఇండియాను చిత్తు చేయాలని పాక్ అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. చాంపియన్స్ ట్రోఫీ రూపంలో పాకిస్థాన్ కు దశాబ్దం అనంతరం ఐసీసీ టోర్నీ నిర్వహించే అవకాశం దక్కింది. అంతకుముందు వన్డే ప్రపంచ కప్ కోసం భారత్ లో పర్యటించింది ఆ దేశ జట్టు. అయినా.. భారత్ మాత్రం పాకిస్థాన్ కు వెళ్లే ప్రసక్తే లేదంటోంది. దీంతో పాక్ అభిమానులు రగిలిపోతున్నారు. భారత ఆటగాళ్లకు ఎవరూ కౌగిలింతలు (హగ్) ఇవ్వొద్దని తమ క్రికెటర్లను హెచ్చరిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియోను పాకిస్థాన్ జర్నలిస్ట్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కొసమెరుపు: 2017లో చివరిసారిగా చాంపియన్స్ ట్రోఫీ జరిగింది. నాడు లీగ్ దశలో పాకిస్థాన్ ను భారత జట్టు ఇచ్చింది.

# పాకిస్తాన్ చేతిలో మనోళ్లు అంత ఘోరంగా ఓడిపోవుడేందీ?: పగ తీర్చుకునే ఛాన్సొచ్చింది మరి



ప్రతిష్ఠాత్మకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కు గడువు సమీపిస్తోంది. ఈ నెల 19వ తేదీన ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభం కానుంది. మార్చి 9వ తేదీ వరకు కొనసాగుతుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య దేశం పాకిస్తాన్‌ను తలపడనుంది న్యూజిలాండ్. మార్చి 9వ తేదీన ఫైనల్ మ్యాచ్ ఉంటుంది. భారత్ సహా ఎనిమిది దేశాలు- పాకిస్తాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్ జట్లు ఇందులో తలపడనున్నాయి. భారత్ ఆడబోయే మ్యాచ్‌లన్నీ కూడా తటస్థ వేదిక దుబాయ్‌లో జరుగనున్నాయి. మిగిలినవి- కరాచీ, లాహోర్, రావల్పిండిల్లో షెడ్యూల్ అయ్యాయి. గ్రూప్-ఏలో భారత్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, పాకిస్తాన్.. గ్రూప్ బీలో ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా తలపడనున్నాయి. ఇప్పటికే అన్ని దేశాల బోర్డులు కూడా తమ జట్లను ప్రకటించాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఆడబోయే భారత జట్టును బీసీసీఐ ఇదివరకే వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ ట్రోఫీలో భాగంగా భారత్- పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్‌పైనే అందరి దృష్టి నిలిచింది. ఇంకో వారం రోజులే. సరిగ్గా వచ్చే ఆదివారం ఈ రెండు జట్ల మధ్య ఈ హైఓల్టేజ్ గేమ్ ఆరంభమౌతుంది. దుబాయ్ దీనికి వేదిక. టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా గత ఏడాది జూన్ 9వ తేదీన ఈ రెండు జట్లూ తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో ఆరు పరుగుల తేడాతో విజయకేతనాన్ని ఎగురవేసింది టీమిండియా. ఆ తరువాత ఈ రెండు జట్లూ ఢీ కొట్టబోతోండటం ఇదే మొదటిసారి. ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం భారత్‌పై పాకిస్తాన్‌దే పైచేయి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2017 నాటి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో భారత్‌ను ఓడించిందా జట్టు. లండన్ కెన్నింగ్టన్ ఓవల్‌లో జూన్ 18వ తేదీన జరిగిన ఆ మ్యాచ్‌లో 180 పరుగుల తేడాతో పరాజయాన్ని చవి చూసింది టీమిండియా. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్.. నిర్ణీత 50 ఓవర్లల్లో నాలుగు వికెట్ల నష్టానికి 338 పరుగులు చేసింది. ఫకర్ జమాన్ సెంచరీతో చెలరేగాడు. 114 పరుగులు చేశాడు. ఓపెనర్ అజర్ అలీ- 59, బాబర్ ఆజమ్- 46, మహ్మద హఫీజ్- 57 పరుగులు చేయడంతో ఆ జట్టు 338 పరుగులు చేయగలిగింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 158 పరుగులకే ఆలౌట్ అయింది. లోయర్ ఆర్డర్‌లో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఒక్కడే టాప్ స్కోరర్. పాక్ బౌలింగ్‌ను ధీటుగా ఎదుర్కొని 76 పరుగులు చేశాడు. శిఖర్ ధవన్- 21, యువరాజ్ సింగ్- 22, రవీంద్ర జడేజా- 15 తప్ప మరెవరూ డబుల్ డిజిట్ స్కోర్ కూడా చేయలేకపోయారు. ఇప్పుడు ఈ రెండు జట్ల మధ్య ఖాయంగా కనిపిస్తోంది.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్‌కు గట్టి షాక్.. అసలైనోడే దూరం



ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం సన్నద్ధం అవుతోంది భారత జట్టు. మరో మూడ్రోజుల్లో మెగా టోర్నీ మొదలు కానుండటంతో టీమిండియా ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో మునిగిపోయారు. ఈ టోర్నమెంట్ కోసం ఇప్పటికే దుబాయ్‌కు చేరుకున్న రోహిత్ సేన.. నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చుతోంది. మరో ఐసీసీ కప్పును ఎగరేసుకుపోవాలని చూస్తోంది. రోహిత్-కోహ్లీకి మరో ట్రోఫీని బహుమతిగా ఇవ్వాలని ఆటగాళ్లంతా కసి మీద ఉన్నారు. ఈ తరుణంలో జట్టుకు ఊహించలేని షాక్ తగిలింది. అదేంటో ఇప్పుడు చూద్దాం.. ఇలా అయిందేంటి?యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు గాయమైంది. చీలమండ గాయంతో బాధపడుతున్న కుర్ర బ్యాటర్.. ఈ కారణంగా రంజీ ట్రోఫీ సెమీఫైనల్ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతడు చాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కూడా అనుమానంగా మారింది. ఆ టోర్నమెంట్‌కు ప్రకటించిన స్క్వాడ్‌లో జైస్వాల్ లేడు. కానీ ట్రావెలింగ్ రిజర్వ్‌లో ఒకడిగా ఉన్నాడు. ఎవరైనా ఆటగాళ్లు గాయపడితే అతడ్ని రీప్లేస్ చేయాలని బీసీసీఐ భావించింది. కానీ ఇప్పుడు అతడే ఇంజ్యురీ బారిన పడటంతో బోర్డు పెద్దలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని తెలుస్తోంది. రీప్లేస్‌మెంట్ ఎవరు?గాయపడిన జైస్వాల్‌ను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు తరలిస్తున్నారని సమాచారం. ముంబై జట్టు తరఫున ప్రాక్టీస్ చేస్తుండగా అతడి ఎడమ కాలి చీలమండకు గాయమైందట. పాత గాయమే తిరగబెట్టిందని తెలుస్తోంది. ఎన్‌సీఏలో అతడు కొన్నాళ్ల పాటు పునరావాసంలో ఉంటాడని, కోలుకున్నాక తిరిగి ప్రాక్టీస్ మొదలుపెడతాడని క్రికెట్ వర్గాల సమాచారం. జైస్వాల్ గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీ నాన్ ట్రావెలింగ్ అవకాశాలు ఉన్నాయి.

# క్రికెటర్లేమీ దేవుళ్లు కాదు.. అశ్విన్ సంచలన వ్యాఖ్యలు





న్యూఢిల్లీ: భారత క్రికెట్‌లో సూపర్ స్టార్‌డమ్ సంస్కృతిని టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తప్పుపట్టాడు. క్రికెటర్లు దేవుళ్లు కాదనీ, వాళ్లు సాధారణ జీవనం సాగించే విధానం అలవాటు చేసుకోవాలని సూచించాడు. ముఖ్యంగా భారత జట్టులో ఇలాంటి సంస్కృతి పెరిగిపోతున్నదని, దీనికి అడ్డుకట్ట వేయాలని ఒక హిందీ యూట్యూబ్ చానెల్‌కిచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ సూచించాడు. బ్యాటింగ్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కెరీర్‌లో ఇప్పటికే ఎంతో సాధించారని, వాళ్లు సెంచరీ చేస్తే దాన్ని ఆటలో భాగంగానే చూడాలన్నాడు.
ఆ కల్చర్ మనకొద్దు!'క్రికెటర్లు.. సూపర్‌స్టార్లు కాదు. వాళ్లను దేవుళ్లుగా చూడాల్సిన అవసరం లేదు. భారత క్రికెట్ జట్టులో సూపర్ స్టార్‌డమ్, సూపర్ సెలెబ్రిటీల సంస్కృతిని ప్రోత్సహించొద్దు. ఆటగాళ్లుగా మనం సాధారణ జీవనం సాగించేలా ఉండాలి' అని ఆ ఇంటర్వ్యూలో అశ్విన్ అన్నాడు. కాగా, జట్టులో సూపర్‌స్టార్ సంస్కృతి ఉండరాదని టీమిండియా చీఫ్ కోచ్ గౌతం గంభీర్ కూడా ఇటీవల కాస్త తీవ్రంగా హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## భారత్‌తో మ్యాచ్ ఓడినా.. అలా జరిగితేనే మేం హ్యాపీ.. పాకిస్తాన్ వైస్ కెప్టెన్ ఏం అన్నాడంటే



క్రికెట్ అభిమానులను ఉర్రూతలూ గించేందుకు మరో క్రికెట్ సమరం మొదలవుతోంది. పాకిస్తాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి మొదలు కాబోతోంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ న్యూజిలాండ్ జట్లు తలపడుతున్నాయి. అలాగే టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఇక క్రికెట్ ప్రేమికులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే ఇండియా -పాకిస్తాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న దుబాయ్‌లో జరగనుంది. భారత్, పాక్ రెండు దేశాల అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌కి సంబంధించిన టికెట్లు ఎప్పుడో హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు లేనందున కేవలం ఐసీసీ ఈవెంట్స్‌లోనే తలపడుతున్నాయి. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగ్గే భారత్-పాక్ మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ మొదలైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ గురించి పాక్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ సల్మాన్ భట్‌తో జరిగిన చిట్‌చాట్‌లో తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రప ంచం మొత్తం స్పెషల్‌గా చూస్తుంది. మైదానంలోకి దిగే ఆటగాళ్లపై ఒత్తిడి విపరీతంగా ఉం టుంది. కానీ, అంతిమంగా అదొక మ్యాచ్ మాత్రమే. ఒకవేళ మేం ఇండియాపై గెలిచి, ఛాం పియన్స్ ట్రోఫీ సాధించలేకపోతే, ఆ విజయంతో ఉపయోగం లేదు. ఒకవేళ మేం ఇండియాపై ఓడిపోయినా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిస్తే మాత్రం అది నా దృష్టిలో పెద్ద విషయం. మేం ఇండియాపై గెలవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కూడా గెలవాలని కోరుకుంటున్నామసల్మాన్ పేర్కొన్నాడు.

## నన్ను కావాలనే బ్లాక్ చేశారు.. ధావన్ సంచలన వ్యాఖ్యలు



టీమిండియాకు ఆడిన టఫెస్ట్ క్రికెటర్లలో వెటరన్ ఓపెనర్ శిఖర్ ధావన్ ఒకడు. ఏళ్ల పాటు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఈ ధనాధన్ బ్యాటర్.. పరుగులు వరద పారిస్తూ టీమ్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఎన్నో మ్యాచుల్లో ఒంటిచేత్తో మెన్ ఇన్ బ్లూకు గెలుపులు అందించాడు. ఎప్పుడూ ఫిట్‌గా ఉండే ధవన్.. బరిలోకి దిగితే బౌలర్ల బెండు తీసేవాడు. భారీ షాట్లతో విరుచుకుపడేవాడు. అందుకే అతడ్ని గబ్బర్ అని పిలుస్తుంటారు ఫ్యాన్స్. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించినా ఇంకా పలు టీ20 లీగ్స్ ఆడుతూ బిజీగా ఉన్నాడు ధావన్. అయితే అతడు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తనను వాళ్లు బ్లాక్ చేశారని అన్నాడు.నో చాన్స్!బయట చూసేందుకు బలశాలిగా కనిపించే ధావన్ లోలోపల మాత్రం తీవ్రంగా మనో వేదనకు గురవుతున్నాడు. దీనికి కారణం కొడుకు జొరావర్‌ను అతడికి దూరం చేయడమేనట. విడాకుల తర్వాత నుంచి ధావన్ కుమారుడు అతడి తల్లి అయేషా ముఖర్జీ దగ్గరే ఉంటున్నాడు. దీంతో అతడ్ని కలిసేందుకు ధవన్ ఎన్నిసార్లు ప్రయత్నించినా కలవనివ్వలేదట. కనీసం ఫోన్‌లో మాట్లాడదామన్నా అతడ్ని బ్లాక్ చేసేశారట. ఇదే విషయాన్ని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకుంటూ ఎమోషనల్ అయిపోయాడు ధావన్.ఎంతో మిస్ అవుతున్నా!'నా కుమారుడ్ని ఎంతో మిస్ అవుతున్నా. అతడ్ని కలవక 2 సంవత్సరాలు కావొస్తోంది. మేం ఇద్దరం మాట్లాడుకొని ఏడాదికి పైనే అవుతోంది. నన్ను అన్ని చోట్లా బ్లాక్ చేసేశారు. అయితే మేం ఆధ్యాత్మికంగా కనెక్ట్ అయి ఉన్నాం. అతడితో రోజూ మాట్లాడుతున్నట్లు, కౌగిలించుకున్నట్లు అనిపిస్తోంది. జొరావర్‌ను ఎంతో మిస్ అవుతున్నా. అతడికి దూరంగా ఉండటం చాలా కష్టంగా ఉంది. అతడికి ఇప్పుడు 11 ఏళ్లు. కానీ అతడితో నేను రెండున్నరేళ్లు మాత్రమే గడిపా' అని ధావన్ చెప్పుకొచ్చాడు. జొరావర్ ఎక్కడ ఉన్నా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే తన అభిమతమని పేర్కొన్నాడు. తన నంబర్‌ను బ్లాక్ చేసినా ఇంకా మెసేజ్‌లు పంపిస్తూనే ఉన్నానని స్పష్టం చేశాడు. ఏదో ఒక రోజు వాటిని అతడికి చూపిస్తానని వ్యాఖ్యానించాడు ధావన్.

## పిల్లల ఇన్‌స్టా అకౌంట్స్.. ఇకపై పేరెంట్స్ కంట్రోల్ చేయవచ్చు..

నడవడం మొదలుపెట్టీపెట్టగానే అరచేతిలో ఫోన్ ఉండాల్సిందే అంటున్నారు నేటి తరం పిల్లలు. స్కూల్‌కు వెళ్లే పిల్లల నుంచి ప్రతి ఒక్కరికీ ఇన్‌స్టా అకౌంట్ ఉండటం అనేది ప్రస్తుతం కాలంలో సర్వసాధారణ విషయం. ఇంట్లో ఉన్నంతసేపు ఫోన్ చేతిలో పట్టుకుని రీల్స్ స్క్రోల్ చేయడం లేదా క్రియేట్ చేయడం ఇప్పటి పిల్లల అలవాటు. పెద్దలు వారి పనిలో వారుంటే చడీ చప్పుడూ లేకుండా ఒకే చోట కూర్చుని గంటల తరబడి అలా సోషల్ మీడియా మేనియాలో కొట్టుకుపోతుంటారు. ఎలాంటి కంటెంట్ వీక్షిస్తున్నారు? ఎవరితో కమ్యునికేట్ అవుతున్నారు? అనేది అందరు తల్లిదండ్రులకి తెలుసుకోవడం సాధ్యంకాదు. ఇది దృష్టిలో ఉంచుకుని పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఇన్‌స్టాగ్రామ్ భారతదేశంలో టీన్ అకౌంట్‌లను ప్రారంభించింది. మరి, ఈ ఫీచర్ ఏంటి ? పేరెంట్స్ పిల్లల అకౌంట్స్ కంట్రోల్ చేసేందుకు ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?మెటా ప్రవేశపెట్టిన ఈ టీన్ అకౌంట్స్ ఫీచర్ 16 ఏళ్లలోపు టీనేజర్లకు భద్రతా సెట్టింగ్‌లను వర్తింపజేస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో వారి పిల్లల



కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పేరెంట్స్‌కు కొన్ని ప్రత్యేక టూల్స్ అందిస్తుంది. ఫాలో అవుతున్న ఖాతాల పోస్టులు మాత్రమే వీక్షించగలరు. ట్యాగ్ చేయగలరు. ఫాలో/ కనెక్ట్ అయిన ఖాతా లతోనే కాంటాక్స్ కాగలిగేలా మెసేట్ సెట్టింగ్స్ ఉంటాయి. తల్లిదండ్రులు యాక్సెప్ట్ చేశాకే ఏ కొత్త ఖాతానైనా ఫాలో చేయగలరు. సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉండటం వల్ల అసభ్యకరమైన, హానికరమైన కంటెంట్, కామెంట్స్ ఇలాంటి ఖాతాల్లో నిషేధం. ఒక రోజులో 60 నిమిషాల కంటే ఎక్కువసేపు వాడితే పేరెంట్స్‌కు అలర్ట్ మెసేజ్ వస్తుంది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ ఆటోమేటిగ్గా స్లీప్ మోడ్ ఆన్ అవుతుంది. ఆ సమయంలో నోటిఫికేషన్లు మ్యూట్ అయిపోతాయి. తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లల ఖాతాలు కంట్రోల్లోకి తెచ్చుకోవాలంటే తప్పనిసరిగా వారికీ ఇన్‌స్టాలో ఖాతా ఉండితీరాలి. తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలంటే వ్యక్తిగత ఖాతా ప్రొఫైల్ ఓపెన్ చేసి అందులో ఉన్న ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత మీ పిల్లల ఖాతాను ఎంచుకోగానే వారి అకౌంట్‌కు రిక్వెస్ట్ వెళుతుంది. వారు యాక్సెప్ట్ చేశాకే ఖాతా పేరెంట్స్ కంట్రోల్లోకి వస్తుంది. వారు ఇతరులకు ఏం మెసేజ్ చేశారనేది చదవలేరు. కానీ, వారం రోజుల ముందు వరకూ మీ పిల్లలు ఎవరెవరితో ఛాట్ చేశారనే సంగతి తెలుస్తుంది. టైమ్ లిమిట్, స్లీప్ మోడ్ సెట్టింగ్స్‌లో మార్పులు చేసుకునే సదుపాయం ఉంది. తల్లిదండ్రులు ఓకే చెయ్యకుపండా పిల్లలు తమ ఖాతాను ప్రైవేటు అకౌంట్‌గా మార్చుకోలేరు. ఒకవేళ పై క్లిక్ చేసినా ఆల్రెడీ ఆప్షన్ ఎనేబుల్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. డిజేబుల్ చేయాలని ట్రై చేస్తే పేరెంట్స్ అకౌంట్ సెలెక్ట్ చేసుకోవాలని చూపిస్తుంది. ఆప్షన్ పైనా క్లిక్ చేసి తర్వాత ఎంచుకోవాలి. అప్పుడు పేరెంట్స్‌కు మీ రిక్వెస్ట్ వెళుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మస్తాన్ సాయి కేసులో కొత్త ట్విస్ట్.. గవర్నర్‌కు లేఖ

మస్తాన్ సాయి వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటికే టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారిన లావణ్య, రాజ్ తరుణ్‌ల కేసులో మస్తాన్ సాయి నిందితుడిగా ఉన్నారు. అయితే తాజాగా ఈ కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. మస్తాన్ సాయి కేసు వ్యవహారం ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు చేరింది. లావణ్య తరుపు న్యాయవాది నాగూర్‌బాబు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు లేఖ రాశారు. మస్తాన్ సాయి కుటుంబాన్ని గుంటూరు మస్తాన్ దర్గా ధర్మకర్తలుగా తొలగించాలని లేఖలో పేర్కొన్నారు.

మస్తాన్ దర్గా ధర్మకర్త కుమారుడైన మస్తాన్ సాయి నేరాలతో దర్గా పవిత్ర, భద్రతకు, భంగం వాటిల్లుతుందని గవర్నర్ అబ్దుల్ నజీర్ కు రాసిన లేఖలో న్యాయవాది వెల్లడించారు. మస్తాన్ సాయిపై ఇప్పటికే ఐదు క్రిమినల్





కేసులు నమోదయ్యాయని స్పష్టం చేశారు. దర్గా బాధ్యతలను ప్రభుత్వం లేదా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించాలని కోరారు. ఇక మరోవైపు మస్తాన్ సాయి కేసులో నార్కోటిక్స్ పోలీసులు దూకుడు పెంచారు. మస్తాన్ సాయి హార్డ్ డిస్క్‌లో డ్రగ్స్ వాడకం వీడియోలు భారీగా లభించాయి. దీంతో డ్రగ్స్ తీసుకున్న వారి వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరిస్తున్నారు. గతంలోనూ మస్తాన్ సాయి, లావణ్యపై డ్రగ్స్ కేసులు ఉన్నాయి. ఇప్పటికే గుంటూరు, నెల్లూరు జిల్లాలో నార్కోటిక్ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మస్తాన్ సాయి స్నేహితుడు రాహుల్‌ను అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ పార్టీలో ఉన్న ఎనిమిది మంది అమ్మాయిలు, పది మంది అబ్బాయిల వివరాలను నార్కోటిక్ పోలీసులు సేకరించే పనిలో పడ్డారు.

# త్రిష డబ్బు కోసం ఆ పని చేసిందా..? బయటపెట్టిన ప్రముఖ సింగర్



హీరోయిన్ త్రిష్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 20 ఏళ్లుగా హీరోయిన్‌గా నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో త్రిష నటించింది. ముఖ్యంగా తెలుగులో టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. మహేష్ బాబు, ప్రభాస్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ వంటి టాప్ హీరోల సరసన నటించి తన పాపులారిటీని మరింత పెంచుకుంది. యంగ్ హీరోయిన్స్ ఎంట్రీ ఇవ్వడంతో త్రిష హవా తగ్గిపోయింది.అయితే త్రిష ఇటీవలే మళ్లీ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. పొన్నియర్ సెల్వం రెండు పార్ట్‌ల్లో అలరించిన త్రిష, తమిళ స్టార్ హీరో విజయ్ , లోకేష్ కనకరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన లియో సినిమాలో హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం చిరంజీవి సరసన 'విశ్వంభర' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఇదిలా ఉంటే త్రిష ట్విట్టర్ హ్యాక్ అయింది. ఈ విషయాన్ని త్రిషనే స్వయంగా బయటపెట్టారు.త్రిష ట్విట్టర్ పేజీలో క్రిప్టోకరెన్సీకి సంబంధించిన కొన్ని ప్రకటనలు ప్రత్యక్షం అయ్యాయి. దీని తర్వాత, కొన్ని ప్రమోషనల్ పోస్టులు విడుదలైన తర్వాత, నటి త్రిష తన ట్విట్టర్ ఖాతా హ్యాక్ చేయబడిందని ప్రకటించింది. దీనిని పునరుద్ధరించే పనులు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. అయితే ట్విట్టర్ హ్యాక్‌పై అమెరికన్ గాయని కాన్యే వెస్ట్ షాకింగ్ కామెంట్స్ చేశారు.కాన్యే వెస్ట్ మాట్లాడుతూ..సెలబ్రిటీలు సోషల్ మీడియాలో సంబంధం లేని ఉత్పత్తులను ప్రమోట్ చేసి, ఆపై వారి ఖాతాలు హ్యాక్ అయ్యాయని చెబుతుంటారని, అలా చేసినందుకు వారికి భారీ డబ్బులు వస్తాయని ఆయన చెప్పుకొచ్చారు.

# నేచురల్ స్టార్ ఫ్యాన్స్ కి నరాలు కట్.. ఆ డైరెక్టర్ తో నాని నెక్స్ట్ మూవీ



నేచురల్ స్టార్ నాని తెలుగు చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఎలాంటి సినీ బ్యాక్ గ్రౌండ్ లేకుండానే తన సహజ నటనతో అందరి మన్ననలు పొందాడు నాని. తనదైన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ స్టార్ హీరో రేంజ్ కు ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్ గా సినీ ప్రయాణం ప్రారంభించినప్పటికీ.. అష్టాచమ్మా సినిమాతో తెలుగు తెరకు హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆయన నటించిన రైడ్, అలా మొదలైంది, పిల్ల జమీందార్ జనాన్ని బాగా ఆకట్టుకున్నాయి. ఈగతో స్టార్ డమ్ తెచ్చుకున్న నాని.. భలే భలే మగాడివోయ్, మజ్ను, భీమిలి కబడ్డీ జట్టు, జెర్సీ సినిమాలతో ప్రేక్షకుల గుండెల్లో ముద్ర వేసుకోగలిగాడు. గడిచిన రెండేళ్లలో 'దసరా' 'హాయ్ నాన్న' 'సరిపోదా శనివారం' వంటి హ్యాట్రిక్ విజయాలతో మంచి జోష్ లో ఉన్నారు నాని.ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ 3 థర్డ్ కేస్ మూవీలో నాని నటిస్తున్నారు. ఆ తర్వాత 'ది ప్యారడైజ్' సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే సుజీత్ డైరెక్షన్ లో కూడా నాని నటించనున్నాడు. అయితే టాలీవుడ్ లో మినిమమ్ గ్యారంటీ హీరో అనే పేరు తెచ్చుకున్న నేచురల్ స్టార్ నానితో.. సినిమాలు చేయడానికి దర్శక నిర్మాతలు ఎప్పుడూ రెడీగానే ఉంటారు. ఇప్పటికే పలు క్రేజీ ప్రాజెక్ట్ లో నటిస్తున్న నాని.. ఇప్పుడు కొత్తగా మరో దర్శకుడిని లైన్ లో పెట్టినట్లుగా టాక్ వినిపిస్తోంది.నాని శేఖర్ కమ్ములతో ఓ మూవీ కోసం చేతులు కలపబోతున్నారనే మాట వినిపిస్తోంది. ఫీల్ గుడ్ సినిమాలతో సెన్సిబుల్ డైరెక్టర్ గా తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్నారు శేఖర్ కమ్ముల. ప్రస్తుతం కింగ్ అక్కినేని నాగార్జున, కోలీవుడ్ స్టార్ ధనుష్ లతో 'కుబేర' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ క్రమంలోనే వీరి కాంబినేషన్ లో సినిమ ఫిక్స్ అయినట్టు చెబుతున్నారు. దీంతో శేఖర్ కమ్ముల మార్క్ డైరెక్షన్, నాని నేచురల్ యాక్టింగ్ కలిస్తే సినిమా సూపర్ హిట్ అని అభిమానులు భావిస్తున్నారు. నాని హిట్ 3 మే 1న రిలీజ్ కానుండగా.. కుబేర చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ రెండూ కంప్లీట్ అయ్యాక వీరి సినిమా ఉండవచ్చని అనుకుంటున్నారు.మరోవైపు బాపు రాధా గోపాలం చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేశారు నాని. నితిన్ అల్లరి బుల్లోడుకు కె.రాఘవేంద్రరావు దగ్గర, మంచు విష్ణు హీరోగా రూపొందిన అస్త్రం, ఢీ చిత్రాలకు దర్శకత్వ విభాగంలో పనిచేశారు. తరువాత రేడియో జాకీగా కూడా పని చేశారు. స్టార్ హీరోగా సాగుతున్న నాని నిర్మాత గానూ కొన్ని చిత్రాలు రూపొందించారు. డి ఫర్ దోపిడి చిత్రానికి సహ నిర్మాతగా మారిన నాని.. ఆ తర్వాత అ!, హిట్ 1, హిట్ 2 సినిమాలను నిర్మించారు.

# ఆ హీరోకి లిప్ లాక్ ఇచ్చేసిన శ్రీలీల..?



తెలుగు ఇండస్ట్రీని హీరోయిన్ శ్రీలీల ఓ ఊపు ఊపింది. మరే హీరోయిన్‌కు సాధ్యం కానీ విధంగా వరుస సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు ఇండస్ట్రీలో శ్రీలీలపేరు మొన్నటి వరకు మార్మోగిపోయింది. వరుస సినిమాలతో శ్రీలీల హల్ చల్ చేసింది. యంగ్ హీరోలతో పాటు, సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి హీరోతో సైతం యాక్ట్ చేసింది ఈ అమ్మడు. అయితే గత కొంతకాలంగా శ్రీలీల హవా తగ్గిందనే చెప్పాలి. ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడంతో శ్రీలలకు ఆఫర్లు తగ్గాయి.అయితే తెలుగులో అవకాశాలు తగ్గినప్పటికి, తమిళ, హిందీ భాషల్లో అమ్మడుకు వరుస అవకాశాలు దక్కుతున్నాయి. రీసెంట్‌గా తమిళ స్టార్ అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. మాస్ రాజా రవితేజతో మాస్ జాతర సినిమా చేస్తుంది ఈ అమ్మడు. ఆ సినిమా తో పాటు పవర్ స్టార్ తో ఉస్తాద్ భగత్ సింగ్ కూడా సెట్స్ మీద ఉంది. ఈ మధ్యనే శివ కార్తికేయన్ సినిమాలో ఛాన్స్ అందుకుని కోలీవుడ్‌లోకి అడుగు పెడుతోంది.ఇక ఈ ఏడాదే బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల రెడీ అయిపోయింది. స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం ఖాన్ ప్రస్తుతం 'దిలర్' మూవీ చేస్తున్నాడు. ఇందులో శ్రీలీలని హీరోయిన్‌గా తీసుకున్నారనే టాక్ వినిపిస్తోంది.దీంతో పాటు నాగ చైతన్య కొత్త సినిమాలో కూడా హీరోయిన్‌గా శ్రీలీలనే ఎంపిక చేశారని తెలుస్తోంది. ఈ రెండు సినిమాలు హిట్ అయితే శ్రీలీల పంట పండినట్లే. తాజాగా శ్రీలీల మరో బాలీవుడ్ సినిమా చేస్తోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా చేస్తోన్న కొత్త సినిమాలో శ్రీలీల హీరోయిన్‌గా చేస్తోంది.దీనికి సంబంధించిన టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు.ఈ వీడియోలో శ్రీలీల, కార్తీక్ ఆర్యన్ రొమాన్స్‌తో రెచ్చిపోయారు

# ఆ హీరో కారణంగా నా జీవితం సర్వ నాశనం..తెలుగు హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు రావడమే పెద్ద టాస్క్. తర్వాత వచ్చిన అవకాశాలను నిలబెట్టుకోవడం పెద్ద టాస్క్. అన్ని ఉన్నా అల్లుడి నోట్ల శని ఉన్నట్టు.. సినిమా పూర్తి అయిన తర్వాత వాళ్ల చేసిన సీన్లు ఉంటాయో లేదో తెలియని పరిస్థితి. ప్రస్తుతం సినిమా ఆర్టిస్టుల పరిస్థితి ఇలానే ఉంది. టాలెంట్ ఉంటే సరిపోదు దానికి అదృష్టం కూడా కలిసి రావాలి.అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ ఉన్నా చాలామంది నటీనటులకు సరైన అవకాశాలు రావడం లేదు.తాజాగా ఓ హీరోయిన్ ఓ హీరోతో నటించడం వల్ల తన కెరీర్ మొత్తం నాశనం అయిందని వాపోయింది. ఆ హీరోయిన్ మరెవ్వరో కాదు..మనోచిత్ర. ఈ భామ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.మనోచిత్ర 2010లో నందిగి అనే స్క్రీన్ పేరుతో నటనలోకి అడుగుపెట్టింది. ఆమె తన అందం, ప్రతిభతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుకుంది.శ్రీకాంత్ హీరోగా నటించిన మల్లిగాడు మ్యారేజ్ బ్యూరో సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతో పాటు, తమిళ,కన్నడ,మలయాళం భాషల్లో సినిమాలు చేసింది.అయితే తాజాగా ఈ భామ తమిళ స్టార్ హీరో అజిత్ సినిమా వల్ల తన కెరీర్ నాశనం అయిందని చెప్పుకొచ్చింది.అజిత్ హీరోగా నటించిన వీరం సినిమా తన కెరీర్‌ను నాశనం చేసిందని ఆరోపించారు. దర్శకుడు శివ తనను మోసం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అజిత్ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇస్తానని చెప్పి దర్శకుడు మోసం చేశాడని ఆమె తెలిపారు. వీరం సినిమాలో తమన్నా క్యారెక్టర్ చనిపోతుందని, ఆ తర్వాత సినిమాలో నువ్వే హీరోయిన్ అని చెప్పారని, కానీ అక్కడ అలాంటిది జరగ్గపోవడంతో చాలా నిరాశ చెందానని మనోచిత్ర చెప్పుకొచ్చారు.దర్శకుడు సిరుతై శివ దగ్గర ఈ విషయం చెప్పి ఏడ్చానని, ఏడుస్తున్నప్పుడు కూడా చాలా అందంగా ఉన్నారని చెప్పి తనని ఓదార్చారని, అజిత్ కోసం ఆ సినిమాలో నటించానని, ఆ సినిమా తన సినీ జీవితాన్ని నాశనం చేసిందని ఆమె ఆరోపించారు.సినిమా విడుదలైన తర్వాత తనకు అవకాశాలు రాలేదని మనోచిత్ర తెలిపారు.

# రవితేజ హీరోయిన్‌తో పీకల్లోతు ప్రేమలో హీరో.. ఏకంగా ఆమె కోసం ముంబైకి..?



టాలీవుడ్ యంగ్ హీరోల్లో రామ్ పోతినేని కూడా ఒకరు. 2002లో తమిళ సినిమా 'కురుంబ'లో బాల నటుడిగా తెరంగేట్రం చేశారు. ఆ తరువాత 2006రామ్ పోతినేని ఇప్పటివరకు 20 కి పైగా సినిమాలలో నటించారు.దేవదాసు, జగడం, రెడీ, కందిరీగ, పండగ చేస్కో, నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ, హలో గురు ప్రేమ కోసమే, ఇస్మార్ట్ శంకర్ వంటి సూపర్ హిట్లు రామ్ ఖాతాలో ఉన్నాయి.రామ్ పోతినేని అనేక అవార్డులు కూడా గెలుచుకున్నారు. ఆయనకు 2007 లో ఉత్తమ నటుడిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు లభించింది.అయితే రామ్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్ కావడంతో రేసులో వెనకపడ్డాడు.రామ్ ప్రస్తుతం తన కొత్త సినిమాలో బిజీగా ఉన్నాడు.ఇదిలా మోస్ట్ ఎలిజిబుల్ లిస్ట్‌లో రామ్ కూడా ఒకడు.రామ్ పెళ్లి గురించి గతంలో అనేక వార్తలు వైరల్ అయ్యాయి. కానీ అవన్నీ కూడా ప్రచారం వరకే పరిమితం అయ్యాయి. కానీ ఇప్పుడు రామ్ గురించి ఓ ఇంట్రస్టింగ్ వార్త వైరల్ అవుతోంది. రామ్ ఓ యంగ్ హీరోయిన్‌తో ప్రేమలో పడ్డాడానే టాక్ ఇండస్ట్రీలో వినిపిస్తోంది.ఆ హీరోయిన్ మరెవరో కాదు..భాగ్యశ్రీ బోర్సే. రవితేజ హీరోగా నటించిన "మిస్టర్ బచ్చన్"సినిమాతో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా వల్ల ఎవరైనా లాభపడ్డారంటే అది ఒక్క హీరోయిన్ మాత్రమే. ఈ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే, తన తొలి సినిమాతోనే అదరగొట్టింది.సినిమా ఫలితం ఎలా ఉన్నా భాగ్యశ్రీ బోర్సే అందాలకు తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు.

# నటి, నిర్మాత కృష్ణవేణి మృతి.. సీఎం చంద్రబాబు, బాలయ్య, లోకేష్ సంతాపం

సీనియర్ నటి, నిర్మాత కృష్ణవేణి తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆమె వయస్సు 102 ఏళ్ల కాగా.. ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో చనిపోయినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఎన్టీఆర్‌ను మన దేశం సినిమాతో తెరకు పరిచయం చేశారు నిర్మాత కృష్ణవేణి. ఎన్టీఆర్ తో పాటు ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి.లీల వంటి ఎంతోమంది ప్రముఖులను మనదేశం చిత్రంతో ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఆ సినిమాకు ఓ వైపు నిర్మాతగా వ్యవహరిస్తూనే ఎన్టీఆర్‌కు జంటగా అందులో నటించారు. బాలనటిగా, నటిగా, నిర్మాతగా ఎన్నో మరుపురాని చిత్రాలను



పరిశ్రమకు అందించారు. ఆమె మరణం పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో 1924 డిసెంబర్ 24న కృష్ణవేణి జన్మించారు. డ్రామా ఆర్టిస్ట్‌గా కెరీర్‌ను ఆరంభించిన కృష్ణవేణి..

# విశ్వక్ సేన్‌కు మరో షాక్..ఓటీటీలోకి లైలా..?



యంగ్ హీరో విశ్వక్ సేన్ తాజాగా నటించిన చిత్రం లైలా.రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో కనిపించారు. ఈ సినిమాపై విశ్వక్ సేన్ చా లానే ఆశలు పెట్టుకున్నారు. దానికి తగ్గట్టుగానే సినిమా ప్రమోషన్స్ చేయడంతో లైలాపై పాజిటివ్ బజ్ ఏర్పడింది. అయితే నటుడు పృథ్వీ చేసిన కామెంట్స్‌తో వైసీపీ క్యాడర్ ఈ సినిమాను బాయ్‌కాట్ చేయాలంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. దీంతో చిత్ర యూనిట్‌తో పాటు, నటుడు పృథ్వీ సైతం వైసీపీకి క్షమాపణలు చెప్పడం జరిగింది.అయితే అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది.రాజకీయ వివాదాల నడుమ లైలా సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది.అయితే సినిమా నెగిటివ్ టాక్ సొంతం చేసుకుంది. సినిమాలో కథ లేదని ప్రేక్షకులు పెదవి విరుస్తున్నారు. కథ, కథనం రెండూ బాలేదని సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.పాతతరం కథ , అర్థంలేని హాస్యం, ఆకర్షణ లేని సినిమాగా లైలా నిరాశపరిచిందని సినిమాపై ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు.ఇదే సమయంలో లైలా సినిమాకు కలెక్షన్లు సైతం పేలవంగానే ఉన్నాయి.అడ్వాన్స్ బుకింగ్స్ కూడా సినిమాకు అనుకున్నంతస్థాయిలో జరగలేదు.సినిమాకు ఒకరోజు ముందు అంటే గురువారం వరకు కేవలం 8 వేల టికెట్లు మాత్రమే అమ్ముడుపోయినట్టు లెక్కలు చెబుతున్నాయి. ఇదే విధంగా ఈ సినిమా రెండు రోజులకు కలిపి కోటిన్నర వరకు వసూలు చేసినట్టు తెలుస్తోంది.ఓవరాల్‌గా డీసెంట్ మార్కెట్ ఉన్న విశ్వక్ సేన్‌కి ఇది పెద్ద ఎదురుదెబ్బ అని చెప్పాలి. దాస్ క ధమ్కి, గామి,రాబట్టాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861